తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50

సుపరిపాలనలో తొలి అడుగు 4.1

# సుపరిపాలనకు ఏడాది
## నేడే తల్లికి వందనం ప్రారంభం


- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

### పేదల సేవలో...

- రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ
- 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు
- పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

### యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు

- రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ
- మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు



### రైతుకోసం

- పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి
- 90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్
- జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

### సామాజిక సంక్షేమం

- బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం
- 30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం


# సుపరిపాలనలో తొలి అడుగు
4.1

## ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

- రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం
- జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు
- మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం
- బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్
- విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్
- కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్
- కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్
- విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ

### సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, TCS Tata Consultancy Services, ArcelorMittal, NVIDIA, LG, Reliance Industries Limited, XLRI, भारत इलेक्ट्रॉनिक्स Bharat Electronics, Daikin, HCL, एनटीपीसी NTPC, Tata Power, Suzlon Powering a Greener Tomorrow, LuLu



"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."



పూరీ జగన్నాథస్వామి ఆలయంలో బుధవారం 'స్నానపూర్ణిమ' వేడుకల దృశ్యం

# నేటినుంచి 'తల్లికి వందనం'

>> బాబు చర్చించారు.సమావేశంలో ఆయన తల్లివందనం కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని విద్యామంత్రి నారా లోకేష్ తీసుకున్నారు.ఏయే కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుంది తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు.అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలని, ఐకానిక్‌గా బిల్డింగ్ నిర్మాణం జరగాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి నిర్మించిన బిల్డింగ్ ఐకానిక్‌గా ఎలా నిలిచిందో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కూడా ప్రత్యేకంగా నిలవాలని అన్నారు. మిషన్ అజెండాను, కార్యాచరణను అధికారులు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ మిషన్‌కు ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తే, ఐబిఎం సారథ్యం వహిస్తుందని పేర్కొన్నారు. 2025-27 మొదటి దశగా, 2027-30 రెండో దశగా పూర్తి చేస్తారని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో రూ.4 వేల కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ మిషన్‌కు డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 12వ తేదికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఈ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. అదేరోజు కూటమి ఎంపిలు, ఎమ్మెల్యేలతో అమరావతిలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించినట్లు చెప్పారు. ఈ కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నామని, ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల ప్రాజెక్టును హ్యామ్ (హైబ్రిడ్‌యాన్యుటీ) విధానంలో చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. నెలాఖరులోపు ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. టెండర్లకు సంబంధించి రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పరిశీలన తదితర అంశాలు ఈలోగా ముగియాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు 81,900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.దీనిలో 50 శాతం మొత్తాన్ని (రూ.40,900 కోట్ల మొత్తాన్ని) ఇఎపి రుణంగా పొందాలని నిర్ణయించినట్లు ఈ సమావేశంలో సిఎం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటుగా 20శాతం మొత్తం (రూ.16,380 కోట్లు) సమకూరుస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. మరో20శాతం మొత్తాన్ని హ్యామ్ విధానంలో సేకరిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఈక్విటీగా 10శాతం (రూ. 8,190 కోట్లు) ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులు డిపిఆర్ ఆమోదం అన్నీ అనుకున్న సమయానికి జరగాలని, భూసేకరణకూ సిద్ధంగా ఉండాలని సిఎం సూచించారు. జలహారతి కార్పొరేషన్ కింద ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు వీలుగా స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె,విజయానంద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



యోగాలో కృష్ణానదిలో వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంలో సంబంధిత ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న ఎంపీ శివనాథ్,ఐఎఎస్ అధికారులు అజెయ్‌జైన్,ముకేష్‌కుమార్‌మీనా, లక్ష్మీశ

# గ్రూప్-1 అభ్యరులకు ఇంటర్వ్యూలు

>> రయ్యే రోజునే ఎపిపిఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. స్పోర్ట్స్ క్యాటగిరీలో 42 మంది అభ్యర్థులకు ఈ నెల 17న ఎపిపిఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్లను పరిశీలిస్తామని కార్యదర్శి తెలిపారు. గత నెల 3 నుంచి 9వ తేదీ వరకు ప్రధాన పరీక్షలు జరిగాయి. ఏరోజుకారోజు పరీక్ష సమయం ముగిసిన వెంటనే జవాబుపత్రాలను విజయవాడలోని ఎపిపిఎస్సీ ప్రధాన కార్యాలయానికి చేర్చారు. పరీక్షలు ఓ పక్క జరుగుతుండగానే మరో పక్క జవాబుపత్రాల మూల్యాంకనం కార్యాలయంలోనే ప్రారంభమైంది. ఈ సారి ఈ ప్రక్రియన నెల రోజుల్లోనే ముగించారు. ప్రతి జవాబుపత్రాన్నీ ఇద్దరు చొప్పున మూల్యాంకనం చేస్తారు. పకడ్బందీగా సీసీ కెమేరాల నీడలో మూల్యాంకనం జరిగిందని ఎపిపిఎస్సీ వర్గాలు తెలిపాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురం పట్టణాల్లోని 13 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ప్రిలిమ్స్ నుంచి 4,497 మంది అర్హత సాధించారు. పరీక్షలు రాసిన వారి సంఖ్య తగ్గింది. ఎపిపిఎస్సీ ద్వారా జరిగే నియామకాల్లో గ్రూప్-1 పోస్టులే పెద్దవి.81 పోస్టుల భర్తీకి గ్రూప్-1 నోటిఫికేషన్(2023) ఇచ్చారు. ఈ పోస్టుల్లో డిప్యూటీ కలెక్టర్లు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్,డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,డిప్యూటీ సూపరింటెండెంట్ జైళ్ళు,డివిజనల్/డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్లు,రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్లు,బీసీ,సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,డిప్యూటీ రిజిస్ట్రార్( కో-ఆపరేటివ్ సొసైటీ),మున్సిపల్ కమీషనర్ గ్రేడ్-1,అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్,అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ వంటివి ఉన్నాయి.

# 2 వేల మందితో 'కృష్ణా యోగా'

>> నుంచి చిరు జల్లుల సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఎడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులతో పాటు నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై 2000 మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఎడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రవాచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు.

**కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు:**

న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు.అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, విఎంసి, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

**ఐక్యతకు, సమష్టి కృషికి ప్రతీక**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు.

# ఉపరితల ద్రోణి ప్రభావంతో 2 రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న 2 రోజులపాటు రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు హోర్డింగ్‌లు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు వంటి వాటి దగ్గర నిలబడ వద్దని సూచించారు. ప్రకాశం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉదని తెలిపారు.

విజయనగరం, పార్వతీపురం మన్యం, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో బుధవారం 40 నుంచి 41 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సున్నపురాయి లీజుల రద్దు

>> అయితే భారతి సిమెంట్ అనుమతులు పొందలేదు. రఘురామ్ సిమెంట్స్ నుంచి భారతి సిమెంట్ కార్పొరేషన్‌గా మారిన విషయాన్ని తెలియజేయనందున లీవీ విత్‌డ్రా చేసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం 2016లో తాఖీదు ఇచ్చింది. దీనిపై భారతి సిమెంట్ హైకోర్టును ఆశ్రయించగా స్టేటస్‌కో వచ్చింది. తర్వాత 2021లో కేంద్రం మరో సవరణ తెచ్చింది. ఖనిజాన్వేషణ లీజు పొంది, తర్వాత మైనింగ్ లీజుకు దరఖాస్తు చేసుకున్నవాళ్లు అన్ని అనుమతులు తెచ్చుకోవాలని, లేకపోతే లీజు రద్దవుతుందని పేర్కొంది. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్(తిదిది)కు వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలంలో 2,463 ఎకరాల్లో సున్నపురాయి లీజుకు 2010లో అప్పటి ప్రభుత్వం లీవీ జారీచేసింది. ఆ సంస్థ 2017నాటికి కూడా అన్ని అనుమతులు పొందలేకపోయింది. లీజు రద్దు కానుండటంతో, హైకోర్టును ఆశ్రయించింది. తర్వాత 2022లో తిదిది సిమెంట్స్‌ను అదానీ సిమెంట్స్ చేజిక్కించుకుంది. అప్పటి నుంచి అదానీ కంపెనీ లీజు పొందేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. దరఖాస్తుదారు వాదన విని నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు 2023లో ఆదేశాలిచ్చింది. అనంతరం ఏసీసీకి 2,463 ఎకరాల్లో లీజు కేటాయిస్తూ గత ప్రభుత్వం 2023, నవంబరు 15న ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఆదేశాలనే భారతి సిమెంట్ తనకు అనుకూలంగా మలుచుకుందని అభియోగం.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం భారతీ సిమెంట్ సున్నపు రాయి లీజు రద్దుకు ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేసిందంటున్నారు.

# 15,16 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు

### - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ఒంగోలు, జూన్ 11, ప్రభాతవార్తప్రతినిధి :** రైతులకు నష్టంవాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టంచేశారు. త్రోవ గుంట పొగాకు కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బుధవారం పరిశీలించారు. రైతులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ ఇబ్బందులు వ్యాపారులు కూడా రైతులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈనెల 15 16 తేదీల నుంచి మార్కెట్ ద్వారా పొగాకు కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టంచేశారు. హై గ్రేడ్ పొగకుతో పాటు లోగ్రేడ్ పొగాకును కూడా రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆరు కాలం పండించిన రైతుకు ఎటువంటి నష్టం జరగకూడదని వ్యాపారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. మార్కపేట అధికారులను హై, మీడియం గ్రేడ్‌తో పాటు లో గేడ్ పొగాకును కూడా రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రెండేళ్లుగా పొగాకు కొనుగోలుతో వ్యాపారులు, కంపెనీ ప్రతినిధులు మంచి లాభాలు పొందారని గుర్తు చేశారు. అధిక ఉత్పత్తితో ప్రస్తుతం ఉన్న తక్కువ డిమాండ్ దృష్ట్యా రైతుల నుంచి పూర్తి స్థాయిలో పొగాకు కొనుగోళ్లకు బయ్యర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొగాకు రైతులకు నష్టం వస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఉత్పత్తి ఎక్కువ అవడం వల్ల వచ్చిన మార్కెటింగ్ ఇబ్బందులను అధిగమించి, వ్యాపారులు కూడా పొగాకు రైతులకు సహకరిచాలని కోరారు.

# భారత్ ముందంజ

>> గుండాల గోపీనాథరెడ్డి, రాటకొండ విశ్వ నాథ్, భాస్కర్, వరప్రసాద్, బిజెపి నేత నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు,

**పోలీస్‌గ్రౌండ్‌లో మొక్కలునాటిన కేంద్రమంత్రి:**

ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ఏక్ ఫేడ్ మాకే నామ్ అనే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మొక్కలునాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. తిరుపతి పర్యటనలో తాను తిరుపతి పోలీసు గ్రౌండ్‌కు చేరుకుని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలసి మొక్కలు నాటడం మరచిపోలేనిదన్నారు. విద్యార్థులు,యువత అందరూ కలసికట్టుగా మొక్కలునాటి పచ్చదనం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి నగర పరిరక్షణ, భద్రత,ప్రశాంతతకు, నేరస్థుల కట్టడికి అధునాతన డ్రోన్ నిఘా వ్యవస్థ గురించి ఎస్పీ కేంద్రమంత్రికి వివరించారు.

# మధ్యంతర బెయిలు

>> వివిధ కేసుల్లో ఆయన రిమాండ్ ఖైదుగా ఉన్నారు. అయితే వివిధ అనారోగ్య కారణాలతో ఆయన ఇబ్బంది పడుతున్నారు.తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయన నిన్న విజయవాడ ప్రభు త్వాస్పత్రికి తరలించారు.ప్రత్యేక వార్డులో చికిత్స అందించారు.వైద్యుల సూచనను అనుసరించి, ఆయనకు ఆస్పత్రిలో ఇన్‌పెషెంట్ చికిత్స అవసర మని పిఎస్‌ఆర్ తరపు న్యాయవాదులు విజయ వాడ కోర్టుకు వివరించారు. దాంతో పిఎస్‌ఆర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 12-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి మ.2.25
మూల రా.9.55
వర్జ్యం ఉ.8.04-9.46
దు.ఉ.9.58-10.50, మ.3.13-సా.4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలనుండి కొంతవరకు బయటపడతారు.

**వృషభం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రయాణాలు.

**మిథునం:** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు శ్రమా నంతరం దక్కుతాయి, వృత్తి- వ్యాపారా లలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**కన్య :** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురైై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**తుల :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువులు అధికమవుతారు.

**వృశ్చికం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**ధనుస్సు:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మీనం :** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గిట్టుబాటు ధరకోసం పోరాటం

>> డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని, వ్యవసాయం దండగ అనేది పరిపాలన సాగిస్తున్నారని వైయస్ జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. పొగాకు, వరి, మిర్చి, పత్తి, కోకో వంటి ఎన్నో రకాలైన పంటలకు మద్దతు ధర లభించక రైతులు విలవిలల్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇవాళ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితులో ఈ ప్రభుత్వం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో (పర్చూరు, కొండపి) ఇటీవల ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా యాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6వేలు కాకుండా మరో రూ.20వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు.

**మా హయాం రైతులకు స్వర్ణ యుగం:**


మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతి రైతుకు అదనంగా రూ.10వేలు ఇచ్చే వాళ్లం. పారదర్శకంగా ఉచిత భీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుండా ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదు ఎకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది మా హయాంలో రైతులకు సువర్ణ యుగమన్నారు.

# రూ. 80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు

>> భాగంగా కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.3,800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందన్నారు.

# జర్నలిస్టు కృష్ణంరాజు అరెస్ట్

## అమరావతి రాజధాని మహిళలపై అభ్యంతర వ్యాఖ్యల కేసు



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిమహిళలపై తీవ్ర అభ్యం తరకర వ్యాఖ్యలుచేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతన్ని భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా పట్టుకున్నారు. కృష్ణంరాజు వెంట ఉన్న మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమరావతి దేవతల రాజధానికాదు వేశ్యల రాజధాని అంటూ కృష్ణంరాజు మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలుచేసిన కేసులో ఏ1నిందితుడిగాఉన్న అతడిని ముందస్తు సమాచారాన్ని అనుసరించి గుంటూరుజిల్లా తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ని తుళ్లూరు పోలీసులు మంగళగిరి తీసుకు వస్తున్నారు. మరోవైపు ఇదే వ్యవహారంలో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించారు.ఓ న్యూస్ ఛానల్‌లో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజుపాల్గొన్నారు.జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి వేశ్యలరాజధాని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తం ప్రజల్లో తీవ్రనిరసనవ్యక్తమైంది. ఆక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణం రాజుతోపాటు సాక్షియాజమాన్యం క్షమాపణలుచెప్పాలని ప్రజలు ఆందోళనలు చేపట్టారు.

# 'యోగాంధ్ర' కోసం 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్11 ,ప్రభాతవార్తప్రతినిధి:** యోగాంధ్ర కోసం ఇప్పటికే 2 కోట్లకు పైగా యోగాభిలాషుల రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు ఎపి వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ నెల21 విశాఖలో ప్రపంచ యోగా దివస్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ఉత్సవాలు హాజరవుతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో 10 రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన ప్రజా స్పందనపై లభించందంటూ 'ఎక్స్', ఎఫ్‌బి సామాజిక మాధ్యమాల వేదిక హర్షం మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యక్తం చేసారు.రాష్ట్ర ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన టార్గెట్లను దాటి ముందుకు సాగుతోంది. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాంల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మేరకు నెల రోజుల పాటు సాగే యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలు కల్పించారు. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి జూన్ 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు, యోగాసక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్ మరియు వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ, స్థలాల ఎంపికలో కూడా నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను దాటి ప్రగతి నమోదైంది.

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్ని చేపట్టేందుకు ఇప్పటికే 1,36,175 ప్రాంతాల రిజిస్ట్రేషన్ జరిగింది. రాష్ట్రంలో యోగా పట్ల వెల్లడవుతున్న భారీ ప్రజా స్పందనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు. దేశంలో యోగా వ్యాప్తిని ఉద్యమంలా చేపట్టి ప్రజలందరూ యోగాభ్యాసం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం సాకారమవడానికి, రాష్ట్రంలో ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి యోగాంధ్ర పట్ల ప్రజా స్పందన అద్దం పడుతోందని మంత్రి తెలిపారు. జూన్ 10 రాత్రి వరకు జరిగిన యోగాంధ్ర కార్యక్రమ ప్రగతి వివరాల్ని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి శ్రీ ఎం.టి.కృష్ణబాబు మంత్రి శ్రీ నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి నివేదించారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా చేపట్టిన యోగా కార్యక్రమాలు ఇప్పటి వరకు 16 జిల్లాల్లో జరిగాయి. గుర్తించబడిన 100 పర్యాటక కేంద్రాల్లో ఇప్పటివరకు 62 చోట్ల యోగా కార్యక్రమాల్ని నిర్వహించారు.

# 9500 కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు

## ఎయిర్‌పోర్టును తలదన్నేలా తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైల్వేకు సంబంధించి 9500 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో రైల్వే రేఖలు మారిపోయాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో రైల్వే పరంగా అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లే హజ్రత్ నిజాముద్దీన్ ఎపి సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు రాజంపేటలో స్టాపింగ్ ఏర్పాటు చేయడంతో బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి రైలు ప్రారంభించారు.

అనంతమైన ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎయిర్ పోర్టును తలదన్నే రీతిలో 500 కోట్ల పైబడి వ్యయంతో జరుగుతుందన్నారు. గతంలో ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమైన రైల్వే అభివృద్ధి, కొత్త లైన్లు ,కొత్త రైళ్లు నేడు దక్షిణ భారతదేశంలో కూడా ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందంటే అందుకు కారణం ప్రధాని మోడీ దార్శనికత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ ప్రధాన కారనమన్నారు . విజన్ ఉన్న నేతలు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు .విజన్ ఉన్న వారికే ఓటు వేసి మరింత అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గుంటూరు డిఆర్‌ఎమ్ సుధేష్ణ సింగ్, టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, రాజంపేట రైల్వే స్టేషన్ ఎస్ఎస్ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50

భర్తను నేనే హత్య చేయించా: సోనమ్ 5లో

దిగ్విజయ్ సోదరునిపై కాంగ్రెస్ బహిష్కరణ వేటు

## కూటమి పాలనకు యేడాది పూర్తి

### నేడు భారీ బహిరంగ సభ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో రేపు సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఎపి సచివాలయం వెనక సభ ఏర్పాట్లు చేస్తు న్నారు అధికారులు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు హాజరుకానున్నారు.

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవు తున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.


బుధవారం విజయవాడలో కృష్ణానది పడవలపై యోగాసనాలు చేస్తున్న అభ్యాసకులు

## 2 వేల మందితో 'కృష్ణా యోగా'

### ప్రపంచ రికార్డు సృష్టించిన విజయవాడ
### వివిధ రకాల పడవలపై రెండువేలమంది యోగాసనాలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని బెరం పార్క్ వద్ద కృష్ణా నదిలో నిర్వహించిన యోగా కార్యక్రమం వరల్డ్ రికార్డ్ సృష్టించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా కృష్ణా నదిలో 2000 మంది వివిధ రకాల పడవలపై యోగాసనాలు వేసి వరల్డ్ రికార్డు నెలకొల్పారు. యోగాను ప్రతి ఇంటికి పరిచయం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నీ ప్రముఖమైన ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వామ్యంచేయాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని తూచాతప్పకుండా అధికార యంత్రాంగం పాటిస్తోంది. యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్స్ పేరిట కార్యక్రమం జరిగింది. బుధవారం తొలి జాము >>2

# నేటినుంచి 'తల్లికి వందనం'

### కూటమి పాలన యేడాది పూర్తి సందర్భంగా తల్లులకు సిఎం చంద్రబాబు మరో కానుక
### 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు
### ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ'
### నేడు రాష్ట్రమంతా స్వర్ణాంధ్ర వేడుకలు


బుధవారం తల్లికి వందనం నివేదిక అంశాలను సిఎం చంద్రబాబుకు వివరిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో ప్రజలకుఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాక్షసపాలనకు వ్యతిరేకంగా ప్రజల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు మంచిని కోరుకుని తమకు అధికారం ఇచ్చారన్నారు. ఎపి మహిళలు పూర్తిగా కూటమి పక్కన నిలిచారన్నారు. సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సిఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు ఈ నెల 12న తల్లులకు కానుకగా తల్లికి వందనం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు గురువారం ఖాతాల్లో జమ చేయనున్నదన్నారు. ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు. 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపుతల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తారు. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆవిద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. విధి విధానాలను ఖరారు చేస్తూ నేడు జీ.వో విడుదల చేస్తారు.

సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం2 పథకాలు ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరి పాలన స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయిలో వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సాయంత్రం మంగళగిరిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఏడాది ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల వాగ్దానాలు ఇతర అంశాలపై సిఎం చంద్ర >>2

# అభివృద్ధిలో భారత్ ముందంజ

### • కేంద్ర ప్రభుత్వ పథకాలతో కోట్లాదిమంది పేదలకు లబ్ధి • రాష్ట్రానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం • నారీశక్తికి మరింత ప్రోత్సాహం: కేంద్రమంత్రి బండి సంజయ్


బుధవారం తిరుపతిలో మోడీ పాలనపై ఫోటోఎగ్జిబిషన్ వీక్షిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**తిరుపతి, జూన్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ సత్తాఏంటో గత 11 సంవత్సరాలలో దేశప్రజలు గమనించారని, అభివృద్ధి, సంక్షేమం, దేశభక్తి మోడీ పాలనలో కనిపిస్తున్నాయని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ తెలిపారు. మోడీ పాలనపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రపంచంలోనే అభివృద్ధిచెందిన దేశాలలో భారత్ ప్రస్తుతం 4వ స్థానంలో ఉందని, త్వరలో అగ్రస్థానంలో నిలబడతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ పథకాలతో కోట్లాదిమంది నిరుపేదలు లబ్ధిపొందుతున్నారని, గరీబ్ కళ్యాణ్, అన్న యోజన, పిఎం ఆవాస్‌యోజన, జన్‌ధన్‌అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్, స్వనిధి, ముద్రయోజన, స్టార్టప్ ఇండియా వంటి పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. కేంద్రంహోంశాఖ సహాయమంత్రి హోదాలో తొలి సారిగా బుధవారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బండి సంజయ్ మధ్యాహ్నం ఓ సమావేశపు హాల్‌లో తిరుపతిజిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలసి సుదీర్ఘంగా మోడీ పాలనపై చర్చించారు. ఇక్కడ గత 11సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి, పలు ప్రాజెక్టులు నిర్మాణం, రాష్ట్రానికి వచ్చిన నిధులు, కొత్త ప్రాజెక్టులుపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను బండి ఆసక్తికరంగా తిలకించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, రాష్ట్రానికి అవసరమైన నిధులను కేటాయిస్తున్నామన్నారు. మోడీ పాలనలో దేశం స్వర్ణయుగంవైపు పరుగులు తీస్తోందన్నారు. పేదలకు సంక్షేమపాలన 11సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు.

నారీశక్తికి మరింత ప్రోత్సాహం కల్పిస్తామని, పేదబడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నారన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కోట్లాదిమంది పేదల కుటుంబాల్లో ,ప్రజల జీవితాల్లో వెలుగులునింపిన ఘనత నరేంద్రమోదీకి దక్కుతుందన్నారు. వికసిత్ భారత్‌తో అగ్రరాజ్యాలకు ధీటుగా పోటీపడుతూ భారతదేశంలో బిజెపి సుపరిపాలన అందిస్తున్నదని బండి ఉద్ఘాటించారు. అంతకుముంతు తిరుపతికి వచ్చిన ఆయనకు బిజెపి రాష్ట్రకార్యదర్శులు, టిటిడి బోర్డు మెంబర్ జి.భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్, తిరుపతిజిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ >>2

# రూ. 80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు

### సస్యశ్యామలం కానున్న 'సీమ'
### హంద్రీ నీవాకు నిధులివ్వని గత ప్రభుత్వం: మంత్రి నిమ్మల

**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త :** రాయలసీమను రత్నాలసీమగా మార్చడానికి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి, జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పోలవరం బనకచర్లను 80వేల కోట్ల రూపాయలతో నిర్మించబోతున్నట్లు ఆయన విశదీకరించారు. ఈ బృహత్తర కార్యక్రమం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని, రతనాలసీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని, జరుగుతున్న అభివృద్ధిని వైఎస్సార్సీ ఓర్వలేక పోతుందన్నారు. జరుగుతున్న అభివృద్ధికి వక్ర భాష్యాలు చెబుతోంది అన్నారు. మొసలి కన్నీరు కారుస్తూ అభివృద్ధి పనులకు అడ్డు తగులుతోందన్నారు. వైఎస్సార్సీ ఖాళీ చిల్లు కుండఇస్తే ఆ సవాళ్లను అధిగమించి చంద్రబాబు అభివృద్ధి


బుధవారం తడకనపల్లెలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

సంక్షేమాన్ని సమర్థంగా ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. కర్నూలు జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. అందులో >>2

## 23 నుంచి గ్రూప్-1 అభ్యరులకు ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-1 (నోటిఫికేషన్ నంబర్ 12/2023) ప్రధాన జవాబుపత్రాల మూల్యాంకన ఫలితాలు వెలువడ్డాయి. ప్రకటించిన జాబితాలో ఉన్న అభ్యర్థులకు ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు ఇంటర్వ్యూలు జరుపుతామని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి పి.రాజ బాబు వెల్లడించారు. 1:2 నిష్పత్తిలో సుమారు 182 మందికి రెండు బోర్డుల ద్వారా ఇంటర్వ్యూలు జరుగనున్నాయి. మరో బోర్డు ఏర్పాటుకు కూడ అవకాశంఉంది. విజయవాడ లోని ఎపిపిఎస్సీ కార్యాలయంలోనే మౌఖిక పరీక్షలు జరుగనున్నాయి. ఇంటర్వ్యూల నిర్వహణ తేదీల షెడ్యూలును విడిగావిడుదల చేయనుంది. ఇంటర్వ్యూలకు హాజ >>2

## పిఎస్ఆర్‌కు మధ్యంతర బెయిలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్త ప్రతినిధి:** వివిధ కేసుల్లో విజయవాడ జైలు రిమాండ్ ఖైదీగాఉన్న ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులకు ఊరట లభించింది. విజయవాడ కోర్టు ఈనెల 26 వరకు వైద్యం కోసం మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందిజ ప్రస్తుతం విజయవాడ జిజిహెచ్‌లో చికిత్స పిఎస్ఆర్ పొందుతున్నారు. >>2


బుధవారం పొదిలిలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం వైఎస్ జగన్

## పొగాకు గిట్టుబాటు ధరకోసం పోరాటం

### గత నాలుగేళ్లు పొగాకు రైతులకు స్వర్ణయుగం: మాజీ సిఎం జగన్

**ఒంగోలు, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పొగాకు రైతులకు గిట్టుబాటు గిట్టుబాటు ధర కల్పించే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పొగాకు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వారు పొదిలిలోని పొగాకు వేలం కేంద్రానికి బుధవారం విచ్చేశారు. దీనికి ముందుగా పొగాకు రైతులు తోటి, వేలం కేంద్రం అధికారులతోటి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. మద్దతు ధర ఎందుకు రావడం లేదని విషయాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన రైతు సమస్యల గురించి మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దరిశి ఎమ్మెల్యే >>2

## పొదిలిలో వైసిపి రాళ్లదాడి ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్

### అలాంటి అరాచకాలను సహించబోమని హెచ్చరిక

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్త ప్రతినిధి :** రైతులకు పరామర్శపేరుతో ప్రకాశంజిల్లా పొదిలిలో వైఎస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్... లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో పర్యటనకు వెళ్లి ఈఅరాచకాలు ఏంటి? మహిళలపై, పోలీసులపై రాళ్లు వేస్తారా? దాడులకు పాల్పడిన వాళ్లపై ఆధారాలు సేకరించి.. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాట ధర విషయంలో పరామర్శ పేరుతో జగన్ చేసిన రాజకీయ యాత్రలో వైఎస్సార్సీ శ్రేణులు దాడులకు దిగడంపై సిఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతుల పరామర్శకు వెళితే జిల్లా వ్యాప్తంగా జనసమీకరణ ఎందుకు? వెళ్లింది రైతుల కోసమా... దాడుల కోసమా? నా ప్రభుత్వంలో ఇలాంటి అరాచకాలకు తావులేదు. ప్రజా సమస్యల పేరుతో జనంలోకి వెళ్లి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే... దాన్ని అలసత్వంగా భావిస్తున్నారా? దుర్వినియోగం చేస్తారా? జగన్ పర్యటనలు చూస్తుంటే... తన ఉద్దేశం రైతుల సమస్యలు కాదు... అలజడి సృష్టించి ఉనికి చాటుకునే ప్రయత్నమే అని అర్థం అవుతుంది. రాజకీయ అజెండాతో చేసే ఇలాంటి పోకడలను అంగీకరించేది లేదు' అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్య ఉంటే నిరసనలు తెలపడానికి, పరామర్శకు వెళ్లడానికి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఎక్కడా అనుమతులు నిరాకరించడం లేదు.

అయితే ప్రతి పర్యటనలో వాళ్లు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంది అని సిఎం అన్నారు. శాంతి భద్రతల సమస్య సృష్టించి, రాళ్ల దాడి చేసి... పోలీసులతో పాటు, పలువురు గాయపడడానికి కారణం అయిన వారిపై చట్టపరమైన చర్యలకు ఆదేశించారు. వాళ్లు ఎక్కడికివెళ్లాలి అంటే అక్కడికివెళ్లేందుకు అనుమతి ఇస్తున్నాం. అలాఅని రాజకీయ ముసుగులో నేరాలుచేస్తాను అంటే మాత్రం సహించేది లేదు. ఇలాంటి విషయాల్లో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని సిఎం ఆదేశించారు. ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి కనీసం క్షమాపణచెప్పరా? 'జగన్ సొంత ఛానల్‌లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా నీచమైన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు భగ్గుమన్నారు. ఆ వికృత వ్యాఖ్యలను, ప్రచారాన్ని అన్ని వర్గాలు ఖండించాయి. అయితే జగన్ మాత్రం ఇప్పటికీ వాటికి క్షమాపణ చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలాంటివాళ్లు నాయకులుగా చలామణి అవుతానంటే ఎలా? ప్రజలు ఎలా అంగీక రిస్తారు? ఆడబిడ్డలు ఆవేదనతో నిరసన చేస్తే వారిపై దాడులు చేస్తారా?' అని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారతీ సిమెంట్స్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతి సిమెంట్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దుకు ప్రభుత్వపరంగా రంగం సిద్ధమవుతున్నట్లు కీలక సమాచారం ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశలో కార్యచరణ చేపట్టింది.. వేలం విధానంలో లీజులు పొందాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పాత దరఖాస్తులతో గత ఏడాది ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందుగా మొత్తం 744 ఎకరాల్లో రెండు సున్నపురాతి గనులను అప్పటి ప్రభుత్వం భారతి సిమెంట్‌కు కేటాయించింది. వీటిపై కేంద్ర గనులశాఖ వివరణ కోరడంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. న్యాయ విభాగం కూడా లీజుల రద్దుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో గనులశాఖపై నేడు సిఎం చంద్రబాబు నిర్వహించే సమీక్ష సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

కడప జిల్లాలోని కమలాపురం, ఎర్రగుంట్ల మండలాల్లో సున్నపురాయి గనులను రఘురామ్ సిమెంట్స్ సేకరించింది. తర్వాత వైఎస్ హయాంలో 2009లో రఘురామ్ సిమెంట్‌ను భారతి సిమెంట్ కార్పొరేషన్ కొనుగోలు చేసింది. రఘురామ్ పేరిట 744 ఎకరాల్లో ఉన్న రెండు సున్నపు రాయి లీజులు తమకు కేటాయించాలని దరఖాస్తు చేసుకుంది. ఆ సంస్థకు అప్పట్లో ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ మంజూరు చేసింది. ఎల్ఓఐ ఇచ్చాక అన్ని అనుమతులు తెచ్చుకుంటేనే లీజు మంజూరు చేస్తారు. అయితే ఆ కంపెనీ అనుమతులు పొందలేకపోయింది. 2015లో కేంద్రం ప్రధాన ఖనిజాల విషయంలో కీలక సవరణలు చేసింది. 2015 జనవరి నాటికి లిఓఐలు పొందిన లీజులకు రెండేళ్లలో అన్ని అనుమతులు తెచ్చుకోవాలని, లేకపోతే అవి రద్దవుతాయని స్పష్టం చేసింది. >>2

## మాజీ సిఎం జగన్‌కు మహిళల నిరసన సెగ 6లో

వార్త

స్నేహం నిదానంగా వికసించేది, నెమ్మదిగా వర్ధిల్లేది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల, త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది.

-సిసిరో

# పంచాయతీలను పాడు పెట్టొద్దు!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తున్నారు. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు. అందుకే ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది వాస్తవం. ఇందుకు వారువీరు అనేదానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యంచేశారు, చేస్తున్నారని చెప్పక తప్పదు. చివరకు నిబంధనల మేరకు ఐదేళ్లకోసారి జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఏదో ఒక కారణాలతో వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు. ఇంచార్జీలతో స్థానిక సంస్థలను నడిపేందుకే మొగ్గుచూపిస్తున్నారు. మరొకపక్క గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కకు పెట్టారు. వారి ప్రమేయం లేకుండా వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. విద్యాకమిటీలు, ఆస్పత్రి కమిటీలు, నీటి సంఘాలు, వనరక్షణ సమతులు ఒక్కటేమిటి గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రతినిధులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే గత ప్రభుత్వం వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చింది. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత కూడా లేకుండా పోయింది. నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని, సమాజానికి ఏదోచేయాలని తపనతో ఎందరో యువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను నెరవేర్చుకునేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో కొందరు అధికారుల మాయాజాలంలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థంకావడానికి వారికి చాలా కాలం పట్టింది. అయితే తమ గ్రామ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని గ్రామాల్లో పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి,మరొక పక్క సమాజంలో తలవంచుకోలేక డజన్ మందికిపైగా సర్పంచులు తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఇప్పుడు తెలంగాణలో వారంతా మాజీలైపోయారు. గత యేడాది జనవరి 31తేదీతో వారి పదవీకాలం పూర్తయిపోయింది. గత యేడాది ఫిబ్రవరి నుంచి వారు మాజీ సర్పంచులే. ప్రత్యేక అధికారులను నియమించారు. ఆగమేఘాల మీద వారివద్ద నుంచి రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. అయితే బిల్లులు వస్తాయో రావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయోచెప్పేవారు లేరు. ఇప్పటికీ వారి పరిస్థితి అగమ్యగోచరంగానే ఉంది. మరొకపక్క ఎన్నికలు నిర్వహించనిదే కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆర్థికసహాయం అందుకునే అవకాశం లేకుండాపోయింది. గ్రామాల్లో పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవ మర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు సుదీర్ఘచరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాల్లో గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకుఆనాటి రాజరికపువ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. గాంధీమహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానికసంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు, పంచాయతీ వ్యవస్థలో చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడం లేదు. రాను రాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచును సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చేసుకున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా,ఎందరు నేతలు మారినా,అధికార వికేంద్రీకరణ మాత్రం ఆదినుంచి అధికారంలో ఉన్నపెద్దలు జాగ్రత్త పడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికిమరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు కేకలుపెడుతున్న నాయకులకు, స్థానికసంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వ కపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు తెలం గాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులతో కాలం గడపడం ఏమాత్రం సమంజసం కాదు.

డబ్బు సంపాదనలో విజయం సాధించినంత మాత్రాన జీవితంలో నిజమైన విజయం సాధించినట్లు కాదు.



అరిస్టాటిల్

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విల్లియం జేమ్స్

## ప్రజావాక్కు



### తల్లిదండ్రులను గౌరవించండి

తమ జీవితాంతం పిల్లల కోసం బతికిన తల్లిదండ్రులను చివరకు వృద్ధాశ్రమంలో,రోడ్లపైనా వదిలేస్తున్నారు కొందరు. తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డలఉన్నతికి కారణమైన తండ్రి, రోడుపై, వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా, అనాథలా కాలం గడపాల్సివస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పుచేయరు. పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగా ఉంటే సమాజం సంతోషకరంగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### పోలీసుల నిఘా అవసరం

నేడు సామాజికమాధ్యమాల్లో వస్తున్నకొన్నికొన్ని పోస్టుల్ని చూస్తూంటే మనం మన భారతదేశంలోనే ఉన్నామా? అనే సందేహం కలుగుతోంది. ముఖ్యంగా, పెహల్గాంలో హిందూ పర్యాటకులపై పాక్ ఐ.ఎస్.ఐ., ఎల్.ఇ. టి.లు కలిసి చేసిన దారుణమారణహోమాన్ని సమర్థించేలా, తదుపరి భారతప్రభుత్వం పాకిస్థాన్ పై తీసుకుంటున్న చర్యల్నీ, సైన్యం సాగిస్తున్న ఉగ్రవాదుల నిర్మూలననీ విమర్శించేలా కొందరు పెడుతున్న పోస్టులు చూస్తూంటే పై సందేహం కలుగుతోంది. మనదేశంలో మతం ముసుగులో తిష్టవేసుకుపోయిన పాక్అనుకూల శక్తుల ఉన్మాదానికి వాళ్ల సాగిస్తున్న దేశద్రోహ కార్యకలాపాల కూ ఇవి నిలువెత్తు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. సానుభూతి పరులైన కొందరి వ్యాఖ్యల్ని ఉదాహరిస్తూవంటి పోస్టుల్ని చూస్తూంటే దేశంలో సామాజిక మాధ్యమాలపై పోలీస్ నిఘా అనేది ఉందా? లేదా?

- వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

### అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. కక్షలు గత ప్రభుత్వం నాటిన చెట్లు,మొక్కలపై కూడా చూపిస్తున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదం లేకుండా ఆలోచించాలి.

- పి. మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

### ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది. అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండడం వలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. సెకండరీ టీచర్లు డైట్ కాలేజీ లెక్చరర్‌గా, ఉన్నతపాఠశాల హెడ్మాస్టర్లుగా ప్రమోషన్‌లో తమకు కొంత శాతం ఇవ్వాలని అప్పీల్‌చేశారు. డ్రిల్‌మాస్టర్లు కూడా ఏకంగా డిగ్రీకాలేజీల పీడీలుగా ప్రమోషన్లు ఇమ్మని అడుగుతున్నారు. ఎవరికి తోచిన అప్పీల్ వారు చేస్తున్నారు. ప్రమోషన్లు 70శాతం డైరెక్టర్ రిక్రూట్మెంట్ 30శాతం అనేది ఎప్పటినుండో ఉన్న నిబంధన. ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే డైరెక్టర్ రిక్రూట్మెంట్ చేయాలి.

-వి. భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

### వాగ్దానాలు చేయడం మానుకోవాలి

ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 1995 లో పదవీ విరమణ చేసిన వారికి 2014 నుండి కదలని వెయ్యి రూపాయల పెన్షన్ను మే నెల నుండి కేంద్ర ప్రభుత్వం పెంచేసిందని తప్పుడు వార్తలు గూగుల్ న్యూస్ నుండి ప్రతీరోజు ప్రధాని మోడి, ఫైనాన్స్ మినిష్టరు నిర్మలా సీతారామన్ గారి ఫోటోలతో వస్తున్నాయి. పెన్షను కూడా 3000, 7000, 7500, 8000, 9000 వరకు పెంచారని రకరకాల అవాస్తవ సమాచారాన్ని ప్రసారం చేస్తున్నది. ఇదంతా వట్టి బూటికమని ఈ పెన్షన్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదిస్తున్న నేషనల్ ఏజిటీషన్ కమిటి నాయకులు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇటువంటి అబద్ధపు వార్తలను కేంద్రం నిషేధించలేకపోవడం ఏమిటో అర్థం కాదు.

-ఆర్. కృష్ణమూర్తి, హైదరాబాద్

### ఎన్ఐసిని అనుసంధించాలి

సెంట్రల్ గోవ్స్ హెల్త్ సిస్టమ్ లబ్ధిదారుల అన్ని ప్రయోజనాల కోసం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌పై అమలు చేయబడుతోంది. చాలా రోజుల నుండి వ్యవస్థ ఎన్ఐసితో అనుసంధానించబడింది. రోగులకు చికిత్స చేసేటప్పుడు కొన్ని రోజులలో ఈ సమస్య ఉన్నప్పటికీ, ఇదిఎక్కువ కాలం అడ్డంకిని సృష్టించలేదు. ఇటీవల కొత్త సాఫ్ట్‌వేర్ బదులుగా ఎన్ఐసిని అనుసంధానించినట్లు కనిపిస్తుంది. లబ్ధిదారులు టోకెన్లను పొందలేకపోతున్నారు. దాని ఫాలోఅప్ పని ఆగిపోయింది.

-బొల్లోజు మేఘనధమ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


# మద్దతు ధర పెంపుతో రైతు రాజు అయ్యేనా?

**కౌలు రైతులకు కేరళ రాష్ట్రం తరహాలో గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయడం, క్షేత్రస్థాయిలో పంటలు పండించే రైతులకు రైతు భరోసాను అందజేయడం, సమగ్రమైన విత్తన చట్టాన్ని రూపొందించి నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకు అందించడం, ప్రైవేటు యాజమాన్యాలు అమ్మేటువంటి కల్తీ విత్తనాలను పకడ్బందీగా నిరోధించడం, సరసమైన ధరలకు సరిపడా ఎరువులను అందించడం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం రైతులకు రుణసౌకర్యం కల్పించి, సకాలంలో పండించిన పంటలను కొనుగోలు చేయడం లాంటి సౌకర్యాలు కల్పించినప్పుడే రైతుల సంక్షేమం గురించి పట్టించుకున్నట్లు అవుతుంది. కానీ సమస్యలను తీర్చకుండా నూతనంగా కొత్తవి కల్పిస్తూ, రైతును రాజు చేస్తామనడం, రైతే దేశానికి వెన్నుముక అనిమాటలు చెప్పడం, ఆరుగాలం శ్రమించి మట్టి నుండి బువ్వను తీసే అమాయకపు రైతులను మోసం చేయడమే అవుతుంది. పంటలను పండించిన ఏఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడగలిగినప్పుడే రైతులను రాజులుగా చేసినట్లు అవుతుంది. ఆ రోజు కోసం వేచిచూద్దాం.**



తండా సదానందం

తొలకరితొంగి చూసింది. రైతన్నలు ఏరువాక సాగేసమయం ముంచుకొచ్చింది. కానీ రబీ సాగులో పండిన ధాన్యాన్ని కల్లాలలో పోసుకొని, కొనుగోలు కోసం,కాంట ఎప్పుడుపెడతారని కనులు కాయలు కాసేలా ఎదురు చూస్తూ, అకాల వర్షాలకు ధాన్యం కొట్టుకుపోతుంటే తడిసి ముద్దవుతూ రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పుల పాలై పండించిన పంటను వరుణుడు వరద రూపంలో తీసుకెళుతుంటే అష్టకష్టాలు పడుతూ కాపాడలేక తల్లడిల్లుతున్న రైతాంగం, ఆఫీసర్ల కాళ్ల పట్టుకొని బ్రతిమాలుతున్న దైన్యస్థితిలో రైతులు ఉండటం బాధాకరం. ఎద్దేడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం మనుగడ సాగించలేవంటారు పెద్దలు. రబీలో పండిన ధాన్యం కల్లాల నుండి ఖాళీకాకముందే ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం, తొలకరి జల్లులు కురవడంతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాల్సిన రైతులు ఆందోళనతో అయోమయంలో ఉన్నారు. యాసంగి పంట కల్లాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయకుండా తాత్సరం చేయడం, ఏప్రిల్ నెలలో కురిసిన వర్షాలుముందస్తుగా ప్రవేశించిన వర్షాలు కూడా తోడవడంతో ధాన్యాన్ని అమ్మడానికి పెట్టిన రైతులకు కన్నీరే మిగిలింది. వరుసగా కురుస్తున్న వర్షాలతో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకోవడం ఇబ్బందిగా మారింది. తడిసిన ధాన్యం రంగు మారుతుంది, మొలకెత్తుతుంది. తడిసిన ధాన్యాన్ని కొంటున్నను తరుగు బాగా తీయడంతో తీవ్రనష్టం వాటిల్లుతుందని, అప్పు చేసి పంటను పండిస్తే పెట్టిన పెట్టుబడుల్లో పావు వంతు కూడా మిగలడం లేదు అంటూ రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. ఈసీజన్లో ఒక్కో రైతుకు ఎకరానికి 20వేల నుండి 25 వేల వరకు నష్టం వాటిల్లుతుందని దుఃఖిస్తున్నారు. ఇదిలా ఉండగా మూలిగే నక్కపై తాటి పండుపడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి మద్దతు ధరలను ప్రకటించింది. ఈ మద్దతు ధరలు వాస్తవ గణాంకాలను కప్పిపుచ్చి తప్పుదారి పట్టించేలా వ్యవసాయ రంగానికి, రైతాంగానికి ద్రోహం చేసేలా ఉన్నాయని నిపుణులు, రైతు సంఘాల వారు అభిప్రాయపడుతున్నారు. 14 పంటలలో9 పంటలకు కనీస మద్దతుధర అతి తక్కువగా నిర్ణయించారు. కేంద్ర మంత్రివర్గం ఆయా పంటల కనీస మద్దతు ధర కోసం 2.7 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. జొన్నలకి క్వింటాలుకు రూ. 328. సజ్జలు క్వింటాలకు 150, రాగులు క్వింటాలకు రూ.596. మొక్కజొన్న క్వింటాల్కు రూ.175, కందిపప్పు క్వింటాల్కు రూ.450, పెసర్లకురూ. 86 రూపాయలు,మినుములు క్వింటాల్కు 400 ,వేరుశనగ క్వింటాలకు 480,పొద్దుతిరుగుడు క్వింటాల్కు 441,కుసుమలు క్వింటాలకు 579, పత్తి క్వింటాల్‌కు 589 పెంచినట్లు చెప్పారు. ప్రతిఏటా ప్రకటించే కనీస మద్దతు ధరలు శాస్త్రీయంగా లెక్కకట్టకుండా భిక్షం వేసినట్లు ఎంతో కొంత పెంచడం రైతుల పట్ల వ్యవసాయ రంగం పట్లపాలకుల అశ్రద్ధ స్పష్టంగా కనబడుతుంది. అత్యధికంగా పండించే వరి పంటకు అతితక్కువగా కేవలం 69రూపాయలు మాత్రమే పెంచడం హాస్యాస్పదం. వాస్తవానికి వరి పంట క్వింటాలుకు 3,135 రూపాయలుగా నిర్ణయించాల్సి ఉండగా, 2369 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. దీంతో



క్వింటాల్ ధాన్యానికి 766రూపాయలు నష్టపోవాల్సిందే. ఈ కనీస మద్దతు ధరలను 2004-06 మధ్యకాలంలో ఎమ్మెస్ స్వామినాథన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన జాతీయ రైతుల కమిషన్ సిఫారసుల మేరకు సమగ్ర ఉత్పత్తి ఖర్చు ప్లస్ 50 శాతం(2+50శాతం) అదనంగా కలిపి నిర్ణయించాల్సి ఉంది. కానీ ఇంతవరకు ఏప్రభుత్వం కూడా ఈ సిఫారసుల ప్రకారం నిర్ణయించిన దాఖలాలు లేవు. వ్యవసాయ ఖర్చులు,ధరల కమిషన్( సిఏ సిపి) సిఫారసులను కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీస మద్దతు ధరను రైతులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించకుండా, అప్పుల పాలయ్యే విధంగా అతి తక్కువగా నిర్ణయించిన పాలక పెద్దలు రైతును రాజును చేస్తామనడం సత్య దూరమే. గత ఎన్నికలలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే కదా! రైతును రాజుని చేస్తామన్న ప్రభుత్వం అసలు రైతులకే ఏసరు పెట్టేలా మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకురావడంతో, దేశవ్యాప్తంగా రైతన్నలు ఏడాదిపైగా ఉద్యమాలు చేపట్టి,700 మందికి పైగా రైతుల బలిదానంతో,వాటిని వెనక్కి తీసుకొని రైతులతో చర్చలు జరిపిన ప్రభుత్వంకనీస మద్దతు ధర చట్టం రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంతవరకు అతిగతి కూడా లేదు. కనీసం మద్దతు ధరకు చట్టం చేయకపోగా సరిగ్గా లెక్కించకపోవడంతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రతి ఏటావేలాది మంది రైతులు పిట్టల్లా రాలిపోతుంటే వాటిని నిరోధించడానికి కనీస చర్యలు చేపట్టకపోవడం పాలకవర్గాల నిర్లక్ష్యపు ధోరణియే కారణం. ఖరీఫ్ సీజన్ కోసం వాతావరణ శాఖ అందించినసమాచారం మేరకు ప్రభుత్వాలు వ్యవసాయ ప్రణాళిక తయారు చేసు కుని దాని ప్రకారం రైతులను సన్నద్ధం చేయవలసి ఉంది. ఖరీఫ్ సాగుకు అనుకూలమైన పంటలను తెలియపరచి, వాటికి సంబంధించిన నాణ్యమైన మేలు రకం విత్తనాలు, సరిపడ ఎరువులు సమకూర్చుకొని సరసమైన ధరలకు రైతు లకు అందించాల్సిన తరుణం. పాలక పెద్దలు నాణ్యమైన మేలురకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎరువులు కూడా సక్రమంగా అందుతాయని ప్రచారం చేయడం జరు గుతుంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా కొనసా గుతుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరంకూడా విత్తనాల ఎరువుల పంపిణీ సక్రమంగా సకాలంలో అందే పరిస్థితులు లేవని రైతన్నలు అభిప్రాయపడుతున్నారు. పాల కులు మారినా, వ్యవసాయ రంగ సమస్యలు, రైతులకు అందాల్సిన సహాయ సహకారాల లో ఎటువంటి మార్పులు కనుచూపు మేరలో కనబడటం లేదు. రైతులఆత్మహత్యలు, ఆక్రందనలకు అడ్డు,అదుపు లేనే లేవు. ప్రతిరోజు ఏదో ఒక చోట రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు. వాటిని నిరోధించడానికి ఇచ్చిన హామీల మేరకు సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించడం, రైతు బీమా పంట బీమాలను సక్రమంగా నిర్వహించడం, గ్రామాల వారీగా కౌలు రైతులను కేరళ రాష్ట్రం తరహాలో గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వపథకాలను వారికి వర్తింపజేయడం, క్షేత్రస్థాయిలో పంటలు పండించే రైతులకు రైతు భరోసాను అందజేయడం, సమగ్రమైన విత్తన చట్టాన్ని రూపొందించి నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకు అందించడం, ప్రైవేటు యాజమాన్యాలు అమ్మేటువంటి కల్తీ విత్తనాలను పకడ్బందీగా నిరోధించడం, సరసమైన ధరలకు సరిపడా ఎరువులను అందించడం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం రైతులకు రుణసౌకర్యం కల్పించి, సకాలంలోపండించిన పంటలను కొనుగోలు చేయడంలాంటి సౌకర్యాలు కల్పించినప్పుడే రైతుల సంక్షేమం గురించి పట్టించుకున్నట్లు అవుతుంది. కానీ సమస్యలను తీర్చకుండా నూతనంగా కొత్తవి కల్పిస్తూ, రైతును రాజు చేస్తామనడం, రైతే దేశానికి వెన్నుముక అనిమాటలు చెప్పడం అరుగాలం శ్రమించిమట్టినుండి బువ్వను తీసే అమాయకపు రైతులను మోసం చేయడమే అవుతుంది. పంటలను పండించిన ఏఒక్క రైతుకూడా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడగలిగినప్పుడే రైతులను రాజులుగా చేసినట్టు అవుతుంది. ఆరోజు కోసం వేచిచూద్దాం. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం


రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగిఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు,వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు, సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తులవల్ల వరదలు 30 శాతం, తుపానులు 21శాతం, కరవు 19శాతం,మహమ్మారి వ్యాధులు 15 శాతం,భూకంపాలు, సునామీలు 8శాతం, భూతాపాలు 4 శాతం,హిమపాతాలు 11శాతం,అగ్ని పర్వతాలు 1శాతం, కీటక దాడులు 1శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైన పాత్ర ఇవిపోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్ర పాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు,చిత్తడినేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పైకోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెను మార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా,నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు,ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431రకాల విపత్తులు సంభవించాయి. వీటిద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటివరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ,దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధినష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తులవల్ల నష్టపోతున్నవారిసంఖ్య 211 మిలియన్లు. విపత్తులవల్ల భారత్‌లో ఏటా10బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం (8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు,వరదల్లో మృతిచెందే వారికిప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లోప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరం ఉంది. నష్టంఅంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ●

# రాజకీయ దురంధరుడు జలగం

గోపిశెట్టి వెంకటేశ్వరరావు


రాజకీయ రంగంలో గెలుపోటములు సమానంగా స్వీకరించిన జలగం వెంగళ రావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా భాసిల్లింది. సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టి వ్యాపార రంగంలో అడుగుపెట్టినా.. ఆపై జీవితమంతా రాజకీయ రణరంగంలోనే మనుగడ సాగించిన రణధీరుడు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమానంతో కార్యకర్తల కష్టంతో, నాయకుల కృషితో, స్వీయ పాలనా వైదుష్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిలో చేపట్టిన చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, నీటి ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాలనాతత్పరునిగా పేరొందారు. జలగం వెంగళరావు 27 వ వర్ధంతి సందర్భంగా వారి కృషి ,పట్టుదల, సేవా దృక్పథం నేటి తరానికి అందివ్వడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం. శ్రీకాకుళం జిల్లా రాజం దగ్గర సోపేరులో 1922 మే 4వ తేదీన మాతామహుల ఇంట జలగం వెంగళరావు జన్మించారు. తండ్రి కృష్ణా జిల్లాలో జమీందారి ఉద్యోగం చేస్తుండేవారు. వెంగళరావుకు ఇద్దరు సోదరులు రామారావు కొండలరావులు. కాగా దామెర ప్రకాశమ్మ, కోటగిరి సత్యవతమ్మ, చెలికాని తాయారమ్మలు సోదరీమణులు. తండ్రి ఉద్యోగం చేస్తున్న కేసర పల్లిలో బాల్యం గడవడంతోపాటు (ప్రైమరీ విద్యను పూర్తి చేసి) ఆ తదుపరి గన్నవరం తాలూకా హైస్కూల్ నందు ఎస్ఎస్ఎల్సి వరకు చదివి ఉత్తీర్ణుల య్యారు. ఈ కాలంలోనే భావి జీవితానికి మంచి పునాదులు పడ్డాయి. బ్రిటీష్ వారితో తలపడి దేశానికి స్వాతంత్యం సాధించుకోవడం అంత తేలికైన పనికాదు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి నేతల పోరాటంలో దండుగా కదిలారు. తమ పై లాఠీలు నాట్యం చేస్తున్నా అదర లేదు. బెదర లేదు.'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే నినాదం వెంగళరావును బాగా ఉద్యమంవైపు ఆకర్షించింది. ఆ సమయంలోనే కృష్ణా జిల్లా మాధవరానికి చెందిన వెలుగులేటి మాధవరావు కుమార్తె మంగాయమ్మతో పాణి గ్రహణం. ఈ వివాహ బంధమే



నేడు జలగం వెంగళరావు 27వ వర్ధంతి

వెంగళరావు జీవితాన్ని మలుపు తిప్పింది. మాధవరావుకు నాటి నైజాం రాష్ట్రంలోనే వరంగల్ జిల్లా మదిర తాలూకా చౌడవరం గ్రామంలో భూములు కలప వ్యాపారం ఉండేవి. ఈ విధంగా మామతో కలిసి నైజాం ప్రాంతానికి వచ్చి బయ్యన్నగూడెం గ్రామంలో భూములు కొనుగోలు చేసుకుని స్థిరపడి వ్యవ సాయం, వ్యాపారం చూస్తుండే వాడు. నాడు నైజాం ప్రభుత్వం అధికారులు,భూస్వాములు, పటేలులు, పట్వారీలు పెత్తనం కొనసాగుతూ ఉండేది. 22 ఏళ్ల వయసులో స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లో పని చేశారు. జన సమీకరణలో ముందుండే వారు. గ్రామాలలో దౌర్జన్యాలు, పెట్టి చాకిరికి వ్యతిరేకంగా పనిచేస్తూ నాయకుడిగా రాణిస్తున్న తరుణంలో నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని రద్దు చేసింది. 1930లో తెలంగాణా నాయ కులంతా ఆంధ్ర మహాసభ ద్వారా నిజాంకు వ్యతిరేకంగా పనిచేసేవారు. స్వాతంత్రోద్యమ కాలంలో ఉద్యమకారులపై నిరం కుశ చర్యలు మెండుగా ఉండేవి. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నిజాం మరికొన్ని సంస్థలు విముక్తికి కాలేదు. దివంగతులు బొమ్మకంటి సత్య నారాయణ,హయగ్రీవాచారి, మాడపాటి హనుమంత రావులు విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న సమయంలోనే జలగం వెంగళరావు తిరువూరు కేంద్రంగా చింతలపూడి వరకు కాంగ్రెస్ పార్టీని నిజాంకు వ్యతిరేకంగా నడిపించారు. 1948లో చింతలపూడి వద్ద కొంతమంది కార్యకర్తలతో జలగం దళంపై రజాకారు మూకలతో కలిసి పోరాడుతూ ఆంధ్రాప్రాంతంలోకి రాగానే ఆంధ్రా పోలీసులు అరెస్టు చేసారు .అనతి కాలంలోనే ఆంధ్రా, తెలంగాణా ,రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి తాగు, సాగు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందడుగు వేసారు. బిబి నగర్, నడికుడి రైల్వే మార్గానికి రాయనపాడు వద్ద రైల్వే వ్యాగన్ల మరమ్మత్తుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదే. రాష్ట్రంలో వృధాగా నీటిని వినియోగంలోకి తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులను పెంచే లక్ష్యంగా నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలను ప్రపంచ బ్యాంకు సహాయంతో పూర్తి చేసారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వరంగల్ అదిలాబాద్, నిజాంబాద్ జిల్లాలకు నీరందించే ఏర్పాటు చేసారు. నెల్లూరు జిల్లాలో పెన్నా నదిపై సోమశిల ప్రాజెక్టు ద్వారా నెల్లూరు జిల్లా ప్రజల అవసరాలు తీర్చారు. రాయలసీమకు తాగునీరు అందించడానికి కృష్ణా జలాలను మళ్లించారు. ఈ విధమైన మధ్య తరహా ప్రాజక్టులకు అంకురార్పణ గావించారు. కేంద్ర పరిశ్రమల మంత్రిగా 1986 అక్టోబరు 22న రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో చేరి సిమ్మెంటు, కాగితాల పరిశ్రమల, ఫార్మా సంస్థలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. జై ఆంధ్రా తెలంగాణా ఉద్యమాలతోపాటు నక్సలైటు ఉద్యమాలను అణచివేసిన ఖ్యాతి ఆయనకే దక్కింది. కేంద్రంలో జనతా పార్టీ అధికారంలోకి రాగానే వేడిన విమదలాలు కమీషను జలగం వెంగళరావును నిర్దోషిగా తేల్చగా పార్లమెంటులోనే ప్రకటించారు. ఖమ్మం జిల్లా నుండి రాజకీయాలు నడిపిన జలగం వెంగళరావు కుటుంబం ఆరు దశాబ్దాల పాటు కేంద్రంలో, రాష్ట్రంలో రాజకీయ రంగంలో గణుతికెక్కారు. 1984-89 ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు అందరూ ఏకమై జలగం వెంగళరావుకు వ్యతిరేకంగా పనిచేసారు. అయినా బహిరంగ సభల్లో జలగం మాట్లాడుతూ 'నాగార్జున సాగర్ నీళ్లలో నా నీడ కనపడద్ది, తినే పళ్ళెంలో వెంగళరావు బొమ్మ కనపడద్ది' అని ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు జలగం. జలగం వెంగళరావు నేటి తరం నాయకులకు ఆదర్శవంతుడు. 1999 జూన్ 12న హైదరాబాద్‌లో తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. •

# భర్తని నేనే హత్య చేయించా





## రఘువంశీ హత్యకేసు కీలకమలుపు

## నేరాన్ని అంగీకరించిన సోనమ్

### ప్రియునితో కలిసి కుట్రపన్నినట్లు వెల్లడి

**షిల్లాంగ్,జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇండోర్ వ్యాపారవేత్త రాజా రఘువంశీ హత్యకేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లిన భర్తను అతి కిరాతకంగా హత్య చేయించిన కేసులో భార్య సోనమ్ రఘువంశీ తన ప్రమేయాన్ని అంగీకరించిందని మేఘాలయ పోలీసులు బుధవారం వెల్లడించారు. రోజుల తరబడి సాగిన విచారణ అనంతరం ఈ హత్య వెనుక ఉన్న షాకింగ్ కుట్రను సోనమ్ బయటపెట్టినట్లు అధికారులు తెలిపారు. జూన్ 2న ఓ లోయలో రాజా రఘువంశీ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభించింది. ఇండోర్‌కు చెందిన వ్యాపారవేత్త రాజా రఘువంశీ, సోనమ్‌ల వివాహం మే 11న జరిగింది. పెళ్లయిన కొద్ది రోజులకే మే 23న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం సోనమ్ తన ప్రియుడు రాజ్ కుష్వాహా, మరో ముగ్గురు వ్యక్తులు ఆకాశ్ రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన్, ఆనంద్ కుర్మిలతో కలిసి ఈ హత్యకు పక్కా ప్లాన్ వేసింది. రాజ్ కుష్వాహానే ఈ హత్యకు ప్రధాన కుట్రదారుడని పోలీసులు భావిస్తున్నారు. రాజాను వివాహం చేసుకోవడానికి ముందే సోనమ్‌కు రాజ్ కుష్వాహాతో సంబంధం ఉందని, కుటుంబ సభ్యుల ఒత్తిడి కారణంగానే ఆమె రాజాను పెళ్లి చేసుకుందని విచారణలో తేలింది. మే 23న దంపతులిద్దరూ నాంగ్రియాట్‌లోని తమ హోటల్ నుంచి ఉదయాన్నే చెక్అవుట్‌చేసి, చిరపుంజిలో ట్రెక్కింగ్‌కు బయలుదేరారు. అయితే, రాజాకు తెలియకుండానే సోనమ్ సహచరులు కూడా సమీపంలోని ఓ హోమ్‌స్టే నుంచి అదే సమయంలో చెక్అవుట్ చేసి వారిని అనుసరించారు.

దాదాపు తొమ్మిది గంటల పాటు ఈ హత్యకు సంబంధించిన తతంగం నడిచిందని, చివరకు రాజా మృత దేహాన్ని ఓ లోతైనలోయలోకి విసిరేశారని పోలీ సులు తెలిపారు. ఘటనా స్థలంనుంచి కత్తి, రెయిన్‌కోట్, రక్తపు మరకలతో కూడిన దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాల సహాయంతో పోలీసులు ఈ కుట్రను ఛేదించగలిగారు. నిందితులందరూ సోనమ్ ఈ నేరానికి సూత్రధారి అని అంగీకరించినట్లు రాజా సోదరుడు వెల్లడించారు.

భారత్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాల్లో ఒకటైన మేఘాలయలో హనీమూన్ ముసుగులో జరిగిన ఈ దారుణ హత్య వెనుక రహస్య సంబంధం, నమ్మక ద్రోహం వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. పోలీసులు కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## అది ఇష్టంలేని పెళ్లి

### ఒత్తిడితో చేసుకున్నా..పరిస్థితి తీవ్రంగా ఉంటుందన్న సోనమ్

**ఇండోర్, జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒక ఘటనలో, హనీమూన్‌కు వెళ్లిన భర్తను అతని భార్యే ప్రియుడితోకలిసి దారుణంగా హత్య చేయించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. తనకు ఇష్టంలేని వ్యక్తితో వివాహం జరిపిస్తే తీవ్ర పరిణామాలుంటాయని ముందే తన కుటుంబాన్ని హెచ్చరించిన సోనమ్, పెళ్లయిన కొన్నిరోజులకే భర్త రాజా రఘువంశీని మేఘాలయలో హతమార్చినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో సోనమ్‌తో పాటు ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా, మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇండోర్‌కు చెందిన 24 ఏళ్ల సోనమ్, 29 ఏళ్ల రాజా రఘువంశీకి మే 11న వివాహం జరిగింది. అయితే, సోనమ్ అంతకుముందే తమ కుటుంబ వ్యాపార సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్ కుష్వాహాతో ప్రేమలో ఉందని రాజా అన్న విపిన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు. సోనమ్ తన తల్లికి రాజ్‌తో ఉన్న సంబంధం గురించి ముందే చెప్పిందని, రాజాను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని కూడా తెలిపిందని విపిన్ అన్నారు. అయితే, సోనమ్ తల్లి వారి సంబంధాన్ని వ్యతిరేకించి, తమ కులానికి చెందిన వ్యక్తినే వివాహం చేసుకోవాలని నచ్చజెప్పిందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఒత్తిడికి తలొగ్గి రాజాను పెళ్లిచేసుకోవడానికి సోనమ్ అంగీకరించినప్పటికీ, తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించింది. ఆ వ్యక్తిని నేనేం చేస్తానో మీరే చూస్తారు. మీరందరూ పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది అని ఆమె అన్నట్లు విపిన్ చెప్పారు.



### దిగ్విజయ్ సింగ్ సోదరుడు

## లక్ష్మణ్ సింగ్‌పై బహిష్కరణ వేటు

### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో చర్య తీసుకొన్న కాంగ్రెస్ అధిష్ఠానం

**న్యూఢిల్లీ, జూన్ 11:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్‌పై కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలు తీసుకుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో లక్ష్మణ్ సింగ్‌ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. లక్ష్మణ్ సింగ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నేత. ఆయన ఐదు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, మూడు సార్లు శాసన సభ్యుడిగా సేవలందించారు. అయితే,గత కొంత కాలంగా ఆయన పార్టీ నాయకత్వంపై తరచూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు ఇటీవలే షోకాజ్ నోటీసు కూడా జారీ చేశారు. ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాలన్న నిర్ణయాన్ని ఎఐసిసి క్రమశిక్షణా సంఘం తీసుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ 24న పహల్గామ్ బాధితులకు నివాళులు అర్పించే కార్యక్రమంలో లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలకు పరిపక్వత లేదు. వారి అపరిపక్వ వైఖరి వల్లే దేశం పర్యవసానాలను ఎదుర్కో వాల్సి వస్తోంది. రాబర్ట్ వాద్రా స్వయంగా రాహుల్ గాంధీ బావమరిది. ఒక వర్గాన్ని రోడ్లపై ప్రార్థనలు చేసుకోనివ్వకపోవడం వల్లే ఈ దాడి జరిగిందని అంటున్నారు. ఇలాంటి పిల్ల చేష్టలను ఎంతకాలం భరించాలి. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. ఆయన మాట్లాడే ముందు ఆలోచించుకోవాలి. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఉగ్రవాదులతో కుమ్మక్కయ్యారని లక్ష్మణ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం కార్యదర్శి తారిక్ అన్వర్ తీవ్రంగా స్పందించారు. లక్ష్మణ్ సింగ్‌కు నోటీసులు జారీ చేస్తూ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పార్టీ సీనియర్ నాయకత్వంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి ఆయన అన్ని హద్దులు దాటారని అందులో స్పష్టంచేసారు.

## అమెరికా అధ్యక్షుడు సహా మంత్రులను కూడా మట్టుబెడతాం!

### అల్‌ఖైదా అరేబియన్ పెనిన్సులా చీఫ్ అల్ అవ్లాకీ విడియో హెచ్చరికలు



**సనా(యెమెన్) ,జూన్ 11:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమారుస్తామంటూ అల్ ఖైదా అనుబంధ సంస్థ అరేబియన్ పెనిన్సులా హెచ్చరించింది.

ట్రంప్ తో పాటు ఎలాన్ మస్క్, అమెరికా మంత్రులనూ వదిలిపెట్టబోమని చెప్పింది. ఈ మేరకు అరేబియన్ పెనిన్సులా చీఫ్ సాద్ బిన్ అతేఫ్ అల్ అవ్లాకీ ఓ వీడియో విడుదల చేశాడు.

గాజాలో ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ట్రంప్ సహా అతడి మంత్రులను, వైట్ హౌస్ సిబ్బందిని అంతమొందిస్తామని చెప్పాడు. ఈ ప్రతీకారం ప్రపంచంలోని ముస్లింలందరిదీనని అన్నాడు. ఏ దేశానికి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా సరే మహమ్మద్‌ను ప్రవక్తగా నమ్మే వారందరికీ ప్రతీకారం తీర్చుకోవాలంటూ పిలుపునిచ్చాడు.

ఈ సందర్భంగా ఒక్క అమెరికాలోనే 4.5 మిలియన్ల మంది ముస్లింలు ఉన్నారని సాద్ బిన్ గుర్తుచేశాడు. అల్‌ఖైదాలో అరేబియా పెనిన్సులా విభాగమే ప్రస్తుతం అత్యంత చురుగ్గా పనిచేస్తోంది. యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ ఉగ్రసంస్థ గతంలో ప్రమాదకర దాడులు నిర్వహించింది. బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకర గ్రూపుగా అవతరించింది.

2024 మార్చిలో అరేబియన్ పెనిన్సులా అధిపతిగా సాద్ బిన్ బాధ్యతలు చేపట్టాడు. సాద్ బిన్ తలపై అమెరికా ఇప్పటికే 6 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. గాజాలో పాలస్తీనా వాసులకు నిలువనీడ లేకుండా చేసినందుకు అమెరికా అధ్యక్షుడు, ఇతర మంత్రులపై భారీ స్థాయిలో ప్రతీకారం తీర్చుకోవాలని సాద్ బిన్ పిలుపునిచ్చాడు. అమెరికాలోని లక్ష్యాలపై దాడులు చేసేందుకు ఎలాంటి హద్దులు లేవని చెప్పాడు.

# ప్రధానిమోడీని కలవాలంటే ఆర్టీపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి

## సర్క్యులర్ జారీచేసిన పిఎంఒ అధికారులు

### రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు

### 7121 మందికి నిర్ధారణ, 74 మంది మృతి



**న్యూఢిల్లీ, జూన్ 11:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయించుకోవాలని ప్రధానమంత్రి కార్యాలయం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి. దీంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 7,121కి చేరింది. ఇప్పటివరకు దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 74కు పెరిగింది. ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆరోగ్య శాఖ సూచించింది.

ముఖ్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమయ్యే కేంద్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ముఖ్యమైన వ్యక్తులు తప్పనిసరిగా ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయించుకోవాలని పిఎంఒ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా పిఎంఒ అధికారులు చేస్తున్నారని సమాచారం.

దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం 7,121 యాక్టివ్ కేసుల్లో కేరళలో అత్యధికంగా 2,223 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో గుజరాత్ 1,223, ఢిల్లీ 757, పశ్చిమ బెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459 రాష్ట్రాలు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 72 యాక్టివ్ కేసులు ఉండగా, తెలంగాణలో 11 కేసులు నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 229, తమిళనాడులో 204, రాజస్థాన్‌లో 138, హర్యానాలో 125, మధ్యప్రదేశ్‌లో 65, ఛత్తీస్‌గఢ్‌లో 48, బీహార్‌లో 47, ఒడిశాలో 41, సిక్కిం, పంజాబ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 33 చొప్పున కేసులు ఉన్నాయి. పుదుచ్చేరి, ఝార్ఖండ్‌లలో చెరో 10, జమ్ము కశ్మీర్‌లో 9, అసోం, గోవాలలో 6 చొప్పున, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో 3 చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో 2, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

### ఔను.. నిజమే.. నా వ్యాఖ్యలు

## హద్దులు దాటాయి!

### ట్రంప్‌పై తన వ్యాఖ్యలకు మస్క్ పశ్చాత్తాపం

**వాషింగ్టన్, జూన్ 11 :** ప్రముఖ బిలియనీర్, వ్యాపారవేత్త ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తాను చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్టుల పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య ఆన్‌లైన్‌లో తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగిన కొద్ది రోజులకే మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గత వారం ట్రంప్‌పై తాను చేసిన వ్యాఖ్యలు హద్దు మీరాయని మస్క్ అంగీకరించారు. గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన కొన్ని పోస్టుల పట్ల విచారిస్తున్నాను. అవి హద్దు మీరాయి" అని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. రోజుల తరబడి సాగిన బహిరంగ వాగ్వాదం తర్వాత ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంగా మస్క్ ప్రకటన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వివాదం ఓ ప్రధాన ప్రభుత్వ వ్యయ ప్రతిపాదన బిల్లుపై మస్క్ చేసిన విమర్శలతో ప్రారంభమైంది. ఈ విమర్శలు ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపించడంతో ట్రంప్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వచ్చింది. దీని తర్వాత మస్క్ వరుస పోస్టులు చేశారు. ముఖ్యంగా ట్రంప్‌ను జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్‌తో ముడిపెడుతూ చేసిన ఓ వివాదాస్పద పోస్ట్‌ను మస్క్ తొలగించారు. ప్రభుత్వ విధానాలు, వ్యయాలపై వీరిద్దరి మధ్య లోతైన విభేదాలు ఉన్నట్లు ఈ సంఘటన ప్రతిబింబించింది. కొత్త బిల్లు ఫెడరల్ లోటును మరింత తీవ్రతరం చేసి, దేశాన్ని రుణ సంక్షోభం వైపు నెట్టగలదని మస్క్ హెచ్చరించారు. అయితే, వాషింగ్టన్‌లో తన కుమారుడి పదవీకాలంలో ఒత్తిడి కారణంగానే ఇలా ప్రవర్తించారని ఆయన తండ్రి ఎరాల్ మస్క్ వ్యాఖ్యానించారు.

## సోషల్‌మీడియాలో ఆర్సీబి అతివల్లే ఈ అనర్థం

### చిన్నస్వామిస్టేడియం తొక్కిసలాటపై హైకోర్టులో సర్కారు వాదన

**బెంగళూరు,జూన్ 11 :** ఐపీఎల్ విజేతగా నిలిచిన ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంవద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం ఆర్సీబీ యాజమాన్యం పైనా, బీసీసీఐ పైనా తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించింది. విజయోత్సవ కార్యక్రమానికి నిర్వాహకులు ఎలాంటి ముందస్తు అనుమతులు పొందలేదని, కేవలం సమాచారం మాత్రమే ఇచ్చారని ప్రభుత్వం కోర్టుకు నివేదించింది. అంతేకాకుండా, ఆర్సీబీ జట్టు తమ సామాజిక మాధ్యమ ఖాతాలద్వారా ఈవెంట్‌కు విపరీతమైన ప్రచారం కల్పించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుందని ప్రభుత్వం వాదించింది. ఈతొక్కిసలాట ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదుచేసి, ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసలేతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసారని వివరించింది. తమ అరెస్టును సవాలు చేస్తూ వారు కర్ణాటకహైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం ముందు కర్ణాటక ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి తమవాదనలు వినిపించారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణ కోసం వారు ముందుగా ఎటువంటి అనుమతులు తీసుకోలేదు. కేవలం ప్రభుత్వానికి సమాచారం మాత్రమే అందించారు. జూన్ 3వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగడానికి కేవలం గంట ముందు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి ఒక లేఖ అందింది. అందులో పరేడ్‌కు అనుమతి ఇవ్వాలన్న అభ్యర్థన ఏమీ లేదు. కేవలం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాత్రమే తెలిపారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని అడ్వొకేట్ జనరల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ఈ విక్టరీ పరేడ్ గురించి ఆర్సీబీ జట్టు అర్ధరాత్రినుంచే సామాజికమాధ్యమాల్లో ప్రచారం చేసింది. టికెట్లు లేదా ప్రవేశానికి సంబంధించిన సరైన సమాచారం ఇవ్వకుండానే అభిమానులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చింది. దీని ఫలితంగానే సుమారు 3.5 లక్షల నుంచి 4 లక్షల మంది అభిమానులు స్టేడియం గేట్ల వద్దకు పోటెత్తారని ప్రభుత్వ తరఫు న్యాయవాది వివరించారు. మైదానం వద్ద భద్రత, గేట్ల నిర్వహణ, టికెట్ల జారీ వంటి అంశాలకు సంబంధించి ఆర్సీబీ మరియు బిసిసిఐమధ్య ఒప్పందం ఉంది. కాబట్టి, ఈ ఘటనకు బీసీసీఐ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈవెంట్ సమయంలో కనీస ఏర్పాట్లు కూడా సరిగా లేవు. సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని కర్ణాటక ప్రభుత్వం కోర్టులో ఆరోపించింది.

## ఏకాదశిరోజున బీర్లు దానంచేసిన ఏడుగురి అరెస్టు!

**జైపూర్,జూన్ 11:** రాజస్థాన్‌లో ఏడుగురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను అరెస్టు చేశారు. వాళ్లు నడి రోడ్డుపై బీర్లు పంపిణీచేశారు. ఇటీవల ఏకాదశి రోజున జైపూర్ నగరంలోబాటసారులకు, బైక్‌పై వెళ్తున్న వాళ్లకు, ఆటోడ్రైవర్లకు బీరు పోసి తాగమన్నారు. హిందువులు పవిత్రంగా భావించే రోజున ఈ ఘటన జరిగింది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను పట్టుకున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్ లప్పూ సచిన్ అలియాస్ సచిన్ సింగ్.. బీరును గ్లాసులో పోసి పంచాడు. అతనితో పాటు మరో ఆరు మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఇదంతా వీడియో తీశారు. దీంతో పోలీసులు ఏడుగురు ఇన్‌ఫ్లుయెన్సర్లను అరెస్టు చేశారు. వాళ్లు ఇచ్చిన ఆల్కాహాల్ పార్టీపై అనేక మంది విస్మయం వ్యక్తం చేశారు. బీరు దానానికి చెందిన విషయాన్ని ఓ వ్యక్తి జైపూర్ పోలీసులకు తెలియజేశాడు. మతపరమైన మనోభావాలను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో వీడియోను తీయలేదని వాళ్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా ఫాలోవర్లను పెంచుకునేందుకు ఆ వీడియోను తీసినట్లు చెప్పారు.

# బడ్జెట్‌లో రక్షణరంగ కేటాయింపులు పెంచేసిన పాకిస్థాన్

## ఆపరేషన్ సిందూర్ ఫలితంతో అనుభవం వచ్చిన పాక్

**ఇస్లామాబాద్,జూన్ 11 :** భారత్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్ర స్థాయిలో కొనసాగిస్తూ, అంతర్గతంగా భద్రతా వైఫల్యాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఏకంగా రక్షణ శాఖ బడ్జెట్‌ను ఒక్కసారిగా పెంచేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచుకున్నట్లు జాతీయ అసెంబ్లీలో ప్రకటించింది. ఈ మేరకు పాక్ ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్‌పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో సైనిక వ్యయానికి పెద్దపీట వేశారు. తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం, రక్షణ రంగానికి 2.55 లక్షల కోట్ల పాకిస్థానీ రూపాయలు అంటే సుమారు 9 బిలియన్ డాలర్లు కేటాయించారు. ఇటీవలి కాలంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే. భారత పాలిత కశ్మీర్‌లో 26 మంది హిందూ యాత్రికుల మృతికి కారణమైన ఉగ్రదాడిఅనంతరం, రెండు అణ్వస్త్ర దేశాల మధ్య క్షిపణులు, డ్రోన్ల దాడులు చోటుచేసుకున్నాయి. మే ఆరంభంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఇంకాచల్లారలేదు. ఈ నేపథ్యంలో దేశ రక్షణకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ స్పష్టం చేశారు. అయితే, మొత్తం ప్రజా వ్యయాన్ని 7 శాతం తగ్గించి 17.57 లక్షల కోట్ల రూపాయలకు సుమారు 62 బిలియన్ డాలర్లకు పరిమితం చేసినప్ప టికీ, రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచడం గమనార్హం. పర్యావరణ మార్పుల వల్ల తీవ్రంగా నష్టపోతున్న పాకిస్థాన్, విద్య, వ్యవసాయం, వాతా వరణ మార్పుల వల్ల కలిగే నష్ట నివారణ చర్యల కంటే రక్షణ రంగానికే అధికనిధులు కేటాయించడంపై విమర్శలు వ్యక్త మవుతున్నాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ వ్యయ పెంపునకుగల వ్యూహాత్మక కారణాలను వివరించారు.

## అధినేతకు దండవేసి... చెంప పగులగొట్టిన కార్యకర్త!

**జౌన్‌పూర్(యూపి), జూన్ 11 :** ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సుహెల్‌దేవ్ స్వాభిమాన్ పార్టీ (ఎస్ఎస్‌పీ) జాతీయ అధ్యక్షుడు మహేంద్ర రాజ్‌భర్‌పై అదే పార్టీకి చెందిన ఓ కార్యకర్త బహిరంగ వేదిక పైనే దాడికి పాల్పడ్డాడు. తొలుత దండ వేసి సత్కరించిన కార్యకర్త కొద్దిసేపు ఆ నాయకుడిని ప్రశంసిస్తూ ప్రసంగించి ఆ మరుక్షణమే మహేంద్ర రాజ్‌భర్ చెంపపై పలుమార్లు కొట్టడం అక్కడున్న వారందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహారాజా సుహెల్‌దేవ్ విజయ దినోత్సవం సందర్భంగా జలాల్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔశాపూర్ గ్రామంలో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజ్‌భర్ వర్గం అధికంగా ఉండే ముజఫరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుహెల్‌దేవ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేసేందుకు ఈ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొరుగు జిల్లాకు చెందిన మహేంద్ర రాజ్‌భర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రసంగించేందుకు ఆయన వేదికపైకి రాగానే, బ్రిజేష్ రాజ్‌భర్ అనే పార్టీ కార్యకర్త ముందుగా ఆయనకు దండ వేశాడు. ఆయన్ను పొగుడుతూనే మహేంద్ర రాజ్‌భర్ చెంపలపై కొట్టాడు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ దాడి అనంతరం మహేంద్ర రాజ్‌భర్ వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయి జలాల్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో బ్రిజేష్ రాజ్‌భర్‌పై ఫిర్యాదు చేశారు. దాడి వెనుక ఉత్తరప్రదేశ్ కేబినెట్ మంత్రి సుహెల్‌దేవ్, భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్‌పీ) అధ్యక్షుడు ఓం ప్రకాశ్ రాజ్‌భర్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. బ్రిజేష్ నాలుగు, ఐదు రోజుల క్రితం ఓం ప్రకాశ్ రాజ్‌భర్‌ను కలిశాడు. ఆయన ఆదేశాలతోనే ఈ దాడి జరిగిందని మహేంద్ర రాజ్‌భర్ విలేకరులతో చెప్పారు. బ్రిజేష్ గతంలో తన పార్టీలో కార్యకర్తగా ఉండేవాడని, ప్రస్తుతం అతనికి ఎలాంటి పదవి లేదని, అతడిని ఎవరు కార్యక్రమానికి ఆహ్వానించారో కూడా తనకు తెలియదని తెలిపారు. పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలుగానీ, ఆర్థికపరమైన వివాదాలుగానీ లేవని ఆయన స్పష్టం చేశారు. గతంలో మహేంద్ర రాజ్‌భర్, ఓం ప్రకాశ్ రాజ్‌భర్‌కు చెందిన ఎస్‌బీఎస్‌పీలో జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. పార్టీ సిద్ధాంతాల నుంచి ఓం ప్రకాశ్ రాజ్‌భర్ వైదొలిగి, వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ 2022 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన సొంతంగా సుహెల్‌దేవ్ స్వాభిమాన్ పార్టీని స్థాపించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ వీర వెంకట శ్రీనివాస పికెల్స్, ప్రొప్రయిటర్ : బాలం గోపి హనుమంతరావు, తండ్రి : బి. రామకృష్ణారావు, డి.నెం.1-22, హనుమాన్ సెంటర్, నార్కెడిమిల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533236. హామీదారులు: 1. శ్రీ బాలం రామకృష్ణ, తండ్రి : పేనయ్య, డి.నెం.1-22, హనుమాన్ సెంటర్, నార్కెడిమిల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533236. 2. శ్రీమతి బాలం దేవి, భర్త: బాలం గోపి హనుమంతరావు, డి.నెం.1-22, హనుమాన్ సెంటర్, నార్కెడిమిల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533236.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.03-02-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.03-02-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.38,60,810/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల అరవై వేల ఎనిమిది వందల పది రూపాయలు మాత్రమే) + తేది.04.02.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.06.04.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 12-04-2023న (ఈనాడు : రాజోలు క్లస్టర్ ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.03-02-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

గిఫ్ట్ డీడ్ నెం.420/1990, తేది.31.03.1990 ఆత్రేయపురం ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ బాలం రామకృష్ణ, తండ్రి : పేనయ్య గారి పేరున గల ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్, నార్కెడిమిల్లి గ్రామం, నార్కెడిమిల్లి గ్రామ పంచాయితీ ఆర్.ఎస్.నెం.176/5లోని ఎ.0.10 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపు గల ఎ.0.3 1/2 సెంట్లు (169.4 చ॥గ॥లు) విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: యడ్ల పానకాలు మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం: టి. వెంకటరత్నం గారికి చెందిన స్థలం మరియు ఇల్లు, పడమర: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: కొమ్మిరెడ్డి ఆదినారాయణ గారికి చెందిన ఇల్లు.

సేల్ డీడ్ నెం.419/2009, తేది.29.07.2009 ఆత్రేయపురం ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి బాలం దేవి, భర్త : బాలం గోపి హనుమంతరావు గారి పేరున గల ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్, నార్కెడిమిల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.167/4లోని ఎ.2.34 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపు 339.44 చ॥గ॥లు (ఎ.0.07 సెంట్లు) విస్తీర్ణంలో డోర్ నెం.2-1/2ఎతో గల ఎసిసి రూఫ్ షెడ్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: యడ్ల వెంకటరావు మరియు ఆదిలక్ష్మి గార్లకు చెందిన భూమి - 53'-10", దక్షిణం: బాలం లక్ష్మి గారి భూమి - 56'-09", పడమర: పోతిరెడ్డి లక్ష్మి గారికి చెందిన ధాబా ఇల్లు - 53'-10", ఉత్తరం: రాజా వీధి (రోడ్డు) - 56'-09".

తేది: 10-06-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# బిఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో అడ్మిషన్లకు ఎపిఎన్ సెట్2025 నిర్వహణ

**- ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ - జూలై 6న ఎపిఎన్ సెట్2025 ప్రవేశ పరీక్ష**



మీడియా సమావేశంలోవిశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సీహెచ్.శ్రీనివాసరావు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ కు మంచి ఉపాధి అవకాశాలు, ఆదరణ ఉన్నాయని నర్సింగ్ కోర్సు చేసేవారికి ఇదొక మంచి అవకాశమని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజా..న విశ్వ విద్యాలయం ఆవరణలో ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను 12 వ వైస్ చాన్స్ లర్ గా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజా..న విశ్వ విద్యాలయం కు వచ్చానన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు లో అడ్మిషన్లకు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష (తిశివిదినిగి 2025) నిర్వహించాలని ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తెలియజేసిందని అందుకు అనుగుణంగా మే 27, 2025 న నోటిపికేషన్ విడుదల చేసామన్నారు. జూలై 6, 2025 ఏపీఎన్ సెట్ - 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 202526 సంవత్సరం ప్రవేశాలకుగాను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ధరఖాస్తులను 28. 05. 2025 నుండి 20.06.2025 వరకు స్వీకరిస్తున్నామన్నారు. చివరి రోజు 20.06. 2025 న ఆన్ లైన్ ధరఖాస్తులను సాయంత్రం 6 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. గతంలో ఈఏపీఎమ్ సెట్ (నితిశదినిగి) ఫలితాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగేదన్నారు. రాష్ట్రంలో 13,710 నర్సింగ్ సీట్లు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, ముమ్ముందు ఇవి 15000 వరకు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. జూలై 1 న బీసీ రాయ్ దినోత్సవం సందర్భంగా పాటించే జాతీయ డాక్టర్ల దినోత్సవం నాడు పది మంది ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు అవార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ కు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో నర్సుల కొరత మనకు చాలా ఉందని,

ఇక్కడ నర్సింగ్ కోర్సు చేసి చాలామంది విదేశాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా అక్కడ పనిచేయడానికి ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాలకు, జర్మనీ దేశాలకు వెళ్లుతున్నారన్నారు. సంవత్సరానికి 3 లక్షల వరకు ఆదాయం వీరికి వస్తుందన్నారు. నర్సింగ్ లో ఇతర దేశాల్లో అధిక జీతాలకు మన విద్యార్థులు పని చేస్తున్నారన్నారు.. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఇతర దేశాల భాషలు కూడా నేర్పిస్తున్నారన్నారు. నర్సింగ్ సెట్ లో 100 మార్కులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంగ్లీషు, నర్సింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులుగా ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల వారు కూడా దరఖాస్తు చేస్తారు కనుక 15 వేల వరకు అప్లికేషన్స్ వస్తాయన్నారు.

# 71 వేల మందికి నేడు స్పౌజ్ పింఛన్ల పంపిణీ

**- రూ.29.80 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా 71,340 మందికి కూటమి ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసింది. కుటుంబంలో పింఛను అందే భర్త చనిపోయిన తర్వాత ఆయన మరణ ధృవీకరణ పత్రం సమర్పించిన వెంటనే భార్యకు కొత్తగా పింఛను మంజూరు అయ్యే విధానాన్ని సర్కారు తీసుకువచ్చింది. దీనికి స్పౌజ్ కేటగిరీగా నామకరణం చేసింది. 2023 డిసెంబరు నుంచి ఈ కేటగిరీ కింద 71,340 మంది అర్హులున్నట్లు గుర్తించింది. వారికి ఈ నెల 12న నెలకు రూ.4వేల చొప్పున పింఛను అందించాలని నిర్ణయించినట్లు జూన్ నెలకు సంబంధించి రూ.28.60 కోటుల విడుదల చేసింది. 12న ఆయా లబ్దిదారుల ఇంటికి గ్రామ,వార్డు, సచివాలయ సిబ్బంది వెళ్ళి నగదు అందించనున్నారు.

# యోగా పాటల పోటీలు, ఉత్తమ పాటకు రూ.లక్ష నగదు బహుమతి

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా యోగా పాటల పోటీలు నిర్వహించడానికి ప్రభుత్వ ఆయుష్ శాఖ ఏర్పాట్లు చేస్తోందని ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కృష్ణ బాబు గారు తెలియజేశారు. తెలుగు, ఇంగ్లీష్ మరియు హిందీ భాషలలో ఈ పాటలు పోటీలు నిర్వహిస్తారు. ఒకే ధాత్రి,ఒకే ఆరోగ్యం,యోగా జీవన మార్గం, యోగాంధ్ర ప్రచారం అంశాలుగా ఈ పాటు రచించాల్సి ఉంటుంది.ఈ మూడు అంశాల్లో దేనికిదానిని ప్రత్యేకంగా తీసుకోవాల్సి ఉంటుంది.ఉత్తమ పాటకు ప్రభుత్వం నుండి లక్ష రూపాయల నగదు బహుమతి అందిస్తారు. ఔత్సాహిక గాయకులు తమ పాటలను యోగాంధ్ర వెబ్సైట్లో 15 జూన్ తేదీ లోపు అప్లోడ్ చేయవలెనని వారు తెలిపారు.

# పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం

**- పక్కదారి పట్టకుండా సంచులపై క్యూ ఆర్ కోడ్**

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు,సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో మొదటిసారిగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం వడ్డించనున్నారు. ఈ నెల 12న బడుల్లో సన్న బియ్యం అందచేత కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. బియ్యాన్ని 25 కేజీల సంచిలో ప్యాకింగ్ చేసి పంపిణీ చేస్తారు. బస్తాపై రాజకీయ నేతల చిత్రాలు లేకుండా ఇద్దరు చిన్నారుల ఫొటో,పాఠశాల,దానిపై జాతీయ జెండా ఎగురుతున్నట్లు చిత్రం,ప్రభుత్వ లోగోను ముద్రించారు. ప్రభుత్వ పాఠశాలలు,కేజీబీవీలు, బడి బయట పిల్లల కోసం నిర్వహించే వసతి గృహాలకు సకాలంలో బియ్యం సరఫరా చేసే భాధ్యతలను మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. ఈ బియ్యంలో మైక్రోన్యూట్రియంటుల సమృద్ధిగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. బియ్యం నాణ్యతపై ప్రధానోపాధ్యాయుల నుంచి స్టార్ రేటింగ్ రూపంలో అభిప్రాయం స్వీకరిస్తారు. మండలస్థాయి గిడ్డంగుల నుంచి నేరుగా బడులకు చేరవేస్తారు. ప్రతి బస్తాపైన క్యూ ఆర్ కోడ్ ఉంటుంది. స్టాక్ తీసుకున్నప్పుడు ప్రధానోపాధ్యాయులు కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఏ బస్తాను ఎక్కడ వినియోగించాలన్న వివరాలు మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరేట్లో ఉంటాయి.

# రెరాలో రిజిస్టర్ కాని ప్లాట్లు, అపార్ట్మెంట్లు కొనుగోలు చేయొద్దు: చైర్పర్సన్ సురేష్కుమార్

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రెరాలో రిజిస్టర్ కాని ప్లాట్లు ,అపార్ట్మెంట్లు కొనుగోలు చేయొద్దని ఎపి రెరా ఛైర్పర్సన్ సురేష్కుమార్ హెచ్చరించారు.రియల్ ఎస్టేట్ సంస్థలు బిల్డర్లు, ప్రమోటర్స్ డెవలపర్లు, ఇలా రియల్ ఎస్టేట్ పేరుతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నారు. ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్లను తమ బుట్టలో వేసుకుని క్యాష్ చేసుకుంటున్నారు. అయితే మీరు ప్లాట్ కొంటున్నారా? అపార్ట్మెంట్ ప్లాట్ కొనుగోలు చేస్తున్నారా? అయితే ఇది మీకోసమే! ఎందుకంటే ఏపీ రెరాలో రిజిస్టర్ కాని ప్లాట్లు అపార్ట్మెంట్లు కొనుగోలు చేయవద్దని సూచించారు ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ఛైర్పర్సన సురేష్ కుమార్. ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ లో నమోదు చేసుకోకుండా కస్టమర్ల వద్ద డిపాజిట్లు తీసుకోవడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ప్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి కొంతమంది డెవలపర్లు ప్రమోటర్ల బిల్డర్లు డిపాజిట్లు సేకరణ మా దృష్టికి వచ్చింది .అయితే రేరా ఆమోదంపొందక ముందే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

బిల్డర్స్ ప్రమోటర్స్ డెవలపర్స్, ఎలాంటి ప్రకటనలు, మార్కెటింగ్ బుకింగ్ వంటివి చేయకూడదు. ప్రాజెక్టులలో జాప్యాలు, నిర్మాణ నాణ్యత సమ స్యలపై కొనుగోలు దారులు రేరాను సంప్ర దించవచ్చునని సురేష్కుమార్ తెలిపారు.

# సచివాలయం నుంచి పురపాలన కమిషనర్లుగా డిప్యుటేషన్పై నలుగురు అధికారులు

**- ఇతర ప్రభుత్వ శాఖల నుండి మరో ఆరుగురు**

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం లోని సాధారణ పరిపాలనా శాఖ నుంచి నలుగురు వ్యవసాయ,పశుసంవర్ధక, సహకార,ఇతర శాఖల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న మరో ఆరుగురు అధికారులను డిప్యుటేషన్పై పురపాలక సంఘాల కమీషనర్లుగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరో వైపు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగుల బదిలీల్లో భాగంగా పురపాలక శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 27 మంది కమీషనర్లకు బదిలీ, పోస్టింగ్లు ఇచ్చారు.డిప్యుటేషన్ నియామకాలు. సాధారణ/పరిపాలన శాఖ సెక్షన్ ఆఫీసర్ షేక్ నజీర్ను తాడిగడప పురపాలక కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ పి.భవానీ ప్రసాద్ను రాష్ట్ర పురపాలక శాఖ కమీషన్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని చెప్పారు. మరో సెక్షన్ ఆఫీసర్ కోన శ్రీనివాస్ను కాకినాడ నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న ఉపకమీషనర్ పోస్ట్లో నియమించారు.జీఏడీలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ టి.రవిని ఆముదాలవలస పురపాలక సంఘ కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది.జీఏడీ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ జి.వెంకటేశ్వర్లును దాచేపల్లి నగర పంచాయితీ కమీషనర్గా నియమించారు.వర్క్స్,ఎకౌంట్స్ డైరెక్టర్ కార్యాలయంలో స్పెషల్ గ్రేడ్-1 డీఏవో సి.రవిచంద్రారెడ్డిని ప్రొద్దుటూరు పురపాలక సంఘ కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ మల్లికార్జునను హిందూపురం పురపాలక సంఘానికి బదిలీ చేశారు.కేంద్ర వ్య,నియంత్రణ జనరల్ ఎకౌంట్స్ శాఖ ఎకౌంట్స్ ఆఫీసర్ వి.నిర్మల కుమార్ను ఖాళీగా ఉన్న అమలాపురం కమీషనర్గా నియమించారు.వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కె.చక్రవర్తిని మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో అనకాపల్లి జోనల్ కమీషనర్గా నియమించారు. జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ బి.సన్యాసి నాయుడ్ని జీవీఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్గా నియమించారు. యువజన, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పి.కృష్ణమోహనరెడ్డిని కదిరి పురపాలక కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ డేనియల్ జోసెఫ్ పురపాలక శాఖ కమీషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు.

పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎస్.జయరాంను సాలూరు పురపాలక కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ తులసీ వెంకటకృష్ణను జగ్గయ్యపేటకు బదిలీ చేశారు.

# తల్లికి వందనం పథకం అమలుపై మంత్రి సవిత హర్షం

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సూపర్సిక్స్లో మరో ఎన్నికల హామీని నెరవేర్చుతున్న సీఎం చంద్రబాబుకు మంత్రిసవిత ధన్యవాదాలు. ఇంట్లో ఎందరు పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం వర్తింపు. తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ. 8745 కోట్ల నగదు జమ. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు. జగన్ మాదిరిగా హామీలిచ్చి పారిపోయే నైజం సీఎం చంద్రబాబుది కాదు. మాట మీద నిలబడే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబుది. అన్నీ హామీలను నెరవేర్చి తీరుతాం. ప్రజల నమ్మకం నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు పాలన.

# మీడియా, ఆరోగ్య సంస్థలకు సిఆర్డీఏ అవకాశం


**- అమరావతిలో కార్యకలాపాల ప్రారంభానికి ఆసక్తి వ్యక్తీకరణకు పిలుపు**

**విజయవాడ, జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి వివిధ సంస్థలను రప్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వీటికి భూములు కేటాయించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుకావడంతో పాటు నగరంలో ఆర్థిక కార్యకలాపాలు కూడ పుంజుకుంటాయని భావిస్తోంది.ఇందులో భాగంగా అమరావతిలో మీడియా రంగంలో ప్రముఖ సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ)ను సీఆర్డీఏ ఆహ్వానించింది. ఫిల్మ్,టీవీ ప్రొడక్షన్ కంపెనీలు, మీడియా రంగంలో శిక్షణ ఇచ్చే,డిజిటల్ మీడియా సంస్థలు రాజధానిలో తమ కార్యకలాపాల నిర్వహణకు గాను బిడ్లను పిలిచింది.ఆరోగ్య సంబంధిత కార్యకలాపాలు నిర్వహించే ప్రముఖ సంస్థల నుంచి కూడ సీఆర్డీఏ ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానించింది.

సమీకృత ఆరోగ్య రక్షణ సేవలు అందించే సంస్థలు,వైద్య కళాశాలలు, బయోటెక్ కంపెనీలు, వెల్నెస్ సెంటరుల తమ వ్యాపార కార్య కలాపాలను అమరావతిలో నిర్వహించుకునేందుకు బిడ్లను పిలిచారు.

# ఎన్టీఆర్ జిల్లాలో ఘనంగా ఏరువాక వేడుక

**విజయవాడ.జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ ప్రధానమైన మన ఎన్ టి ఆర్ జిల్లా లో తొలకరిలో తొలిగా మరీ ముఖ్యంగా దుక్కికి శ్రీకారం చుట్టే ఎంతో ముఖ్యమైన ఏరు వాక పౌర్ణమి" పండుగను ఈ రోజు జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశ ఆధ్వర్యములో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా, సాంప్రదాయబద్ధంగా జరపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొంద టంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చినట్లైతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు.



ఏరువాక వేడుకలో భాగంగా ట్రాక్టరు నడుపుతున్న కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేల లో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు రైతుకు కొంత లాభసాటిగా ఉంటుందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80 రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి డి. యమ్. ఎఫ్ విజయకుమారి,మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు.

# జర్నలిస్టు కృష్ణంరాజు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా తనపై గుంటూరు జిల్లా, తుళ్లూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ జర్నలిస్టు వివిఆర్ కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నందున తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని దాఖలు చేసిన పిటిషన్లో హైకోర్టును కోరారు. పూచీకత్తులు సమర్పిస్తానని, తనకు విజయవాడ, అమరావతి చుట్టుపక్కల ఆస్తులు ఉన్నందున పారిపోనని చెప్పారు. పోలీసులు తన కోసం గాలిస్తున్నారని, తనను టార్గెట్ చేసుకుని ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఒక ఛానల్లైవ్ షోలో చెప్పిన విషయాలన్నీ వేరే పత్రికల్లో వచ్చిన కథనాల సమాచారమని, కేంద్ర ప్రభుత్వ గణాంకాలని చెప్పారు. బెయిల్ పిటిషన్పై గురువారం హైకోర్టు విచారణ చేయనుంది.

# మాజీ సిఎం జగన్ కు మహిళల నిరసన సెగ..



**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి :**అమరావతి రాజధాని మహిళలను కించపరిచేలా సాక్షి డిబేట్లో చేసిన వ్యాఖ్యల పట్ల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మహిళా లోకానికి సాక్షి యాజమాన్యం క్షమాపణ చెప్పాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న మహిళల ఆందోళన సెగ పొదిలి పర్యటనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిలింది.మహిళలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ జగన్మోహన్ రెడ్డి పొగాకు కేంద్రానికి వెళ్లే మార్గమధ్యంలో మహిళలు ఆందోళన చేపట్టారు. పొదిలి పాత బస్టాండ్ సెంటర్ లో మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తూ ప్లే కార్డు ప్రదర్శించారు.పెద్ద ఎత్తున నిరసన చేస్తున్న మహిళలు సాక్షి యాజమాన్యం, జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాజమాన్యంపై చర్యలు తీసుకునేంత వరకు కూడా ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.జగన్ కాన్వాయ్ కి నిరసన మహిళలు అడ్డం రాకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసనకారులపై రాళ్ల దాడి.. పలువురు మహిళలకు.. పోలీస్ సిబ్బందికి గాయాలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పొదిలి పర్యటనలో వైసిపి, టిడిపి వర్గాలపై రాళ్ల దాడులు జరిగాయి. రాజధాని మహిళలపై సాక్షి డిబేట్లో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పొదిలి పట్టణంలో బుధవారం మహిళలు నల్లబెలూన్లు, ప్లే కార్డ్తో నిసన వ్యక్తం చేశారు. అయితే అటుగా వెళుతున్న జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ కి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్న మహిళలపై ఒక్క సారిగా రాళ్లదాడులు జరిగాయి. దీంతో టిడిపి, వైసిపి వర్గాలు పరస్పర దాడులకు ఒకసారిగా ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారడంతో పోలీసు వర్గాలు కూడా నిద్రపోయాయి. అటు జగన్ పర్యటన ఇటు మహిళల ఆందోళన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించిన ఘటన చోటు చేసుకుంది.

# తిరుమల సమాచారం

## యేడాదంతా స్వర్ణకవచంలోనే మలయప్ప ఉత్సవర్లు - ముగిసిన జ్యేష్టాభిషేకాలు



**తిరుమల, జూన్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు అరిగిపోకుండా జరిపించే జ్యేష్టాభిషేకాలు బుధవారం మధ్యాహ్నం వేడుకగా ముగిశాయి. చివరగా ఉత్సవర్లకు అలంకరించిన ముత్యపుకవచాన్ని తొలగించి స్వర్ణ కవచాలను తొడిగారు. ఏడాదిపూర్తిగా ఉభయదేవేరులతో కలిసి మలయప్పస్వామి బంగారుకవచంలోనే సేవల్లో స్నపన తిరుమంజనాలు,నిత్యకైంకర్యాలు అందుకుంటారు. అభిదేయక అభిషేకం చివరిరోజు బుధవారం ఉదయం ఆలయంనుండి ఉత్సవమూర్తులను సంపంగిప్రాకారంలోని కల్యాణవేదిక ప్రాకారానికి వేంచేపు చేశారు. అక్కడ వేదపారాయణదారులు, అర్చకులు శాస్త్రోక్తంగా మహాశాంతిహోమం నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో అభిషేకించారు. అనంతరం స్వర్ణకవచాలకు ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవలోనూ, మాఢవీధుల్లో ఊరేగింపులో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి బంగారుకవచంలోనే భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం రద్దయ్యాయి. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డుసభ్యురాలు సుచిత్ర ఎల్ల, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## ఏడుకొండలవాడికి వార్షిక బ్రహ్మోత్సవాలే!

**- సెప్టెంబర్ 16నుండి మాడవీధుల్లో వాహనసేవలు**

**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే జరగనున్నాయి. ప్రతి మూడేళ్ళకోసారి అధికమాసం సందర్భంలో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 16నుండి 24వతేదీ వరకు జరిపించేలా టిటిడి నిర్ణయించింది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలంకరణలు, భక్తులకు సకల సౌకర్యాల కల్పన పనులు రెండు నెలలు ముందు మొదలవుతాయి. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దుచేస్తారు. సెప్టెంబర్ 15వతేదీ సాయంత్రం అంకురార్పణ, 16వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు నిర్వహిస్తారు. తొలివాహనసేవగా సెప్టెంబర్ 16వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవుతుంది. ఐదవరోజు సెప్టెంబర్ 20నరాత్రి గరుడవాహనసేవ అత్యంత విశేషమైనది. సెప్టెంబర్ 23న ఉదయం రథోత్సవం, 24వతేదీ చక్రస్నాన మహోత్సవం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సమయంలో ఆ తొమ్మిదిరోజులు అన్ని సేవలు కూడా రద్దవుతాయి.


## శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు మరింత డిమాండ్!

**- ఉదయం నుండే క్యూలైన్లలో బారులు**

**తిరుమల, జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ వేంకటేశా... ఆపదమొక్కులవాడా గోవింద నామంతో ఎక్కడా ఎలాంటి సిఫార్సులు లేకుండా ఆ వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించే భాగ్యం కలిగే శ్రీవాణిబ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తులనుండి డిమాండ్ విపరీతంగా ఉంది. ఆన్లైన్లో మూడునెలల ముందే జారీచేసిన టిక్కెట్లుగాక భక్తుల సౌలభ్యం కోసం ఆఫ్లైన్లో జారీచేస్తున్న వెయ్యి టిక్కెట్లులో 200 టిక్కెట్లు విమానాశ్రయం, 800టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం వద్ద ప్రతిరోజూ భక్తులు రద్దీ కనిపిస్తుంది. ఈ దర్శన టిక్కెట్లకోసం 10వేల రూపాయలు ట్రస్ట్కు, 500 రూపాయలు బ్రేక్ దర్శనానికి రోజువారీగా జారీచేస్తారు. భక్తులకోసం సౌకర్యాలు మెరుగుపడినా ఈ టిక్కెట్లకోసం కూడా క్యూలైన్ బారులుతీరుతున్నారు. వేసవిసెలవుల్లో శ్రీవాణిబ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కోసం తెలుగురాష్ట్రాల యాత్రికులేగాక కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాల భక్తులు కూడా ఆసక్తిచూపుతున్నారు. ఈ టిక్కెట్లు అందుకున్న భక్తులను మరుసటిరోజు ఉదయం 10గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మీదుగా ఆనందనిలయంలో కొలువైన స్వామివారి దగ్గరగా (కులశేఖరపడి)వరకు అనుమతించి ప్రశాంతంగా దర్శించుకునే వెసలుబాటు కల్పిస్తారు. ఉదయం 8గంటల నుండి భక్తులు క్యూలైన్లోనికి చేరుకుంటున్నారు. మధ్యతరగతి యాత్రికులేగాక డబ్బున్న ధనవంతులు కూడా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపైనే సుముఖత చూపుతున్నారు.

శ్రీవాణిట్రస్ట్ద్వారా సనాతన హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళడం, ఆలయాల నిర్మాణాలు, మరమ్మతులు, ధూపదీపనైవే ద్యా లకు నిధులు విడుదల జరుగుతుంది. శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కూడా పార దర్శకంగా ఉండేలా ప్రతి భక్తుడు తమ ఆదార్ కార్డుతో చేరుకుని టిక్కెట్లు అందుకోవాల్సి ఉంది.

# ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఎరువుల సరఫరా, పంపిణీపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో వరి నాట్లు మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్న నేపథ్యంలో డిఎపి ఎక్కువ మొత్తంలో అందుబాటులో ఉంచితే యూరియా వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. వరి పంట పిలకలు తొడిగే దశలో, కంకులు పాలు పోసుకునే దశలో నానో యూరియా, డిఎపిలను యూరియాకు బదులుగా వాడాలని సూచించారు. 268 ప్రాంతాల్లో నానో ఎరువుల వినియోగం, దిగుబడుల ప్రభావంపై ప్రదర్శన క్షేత్రాలను ఖరీఫ్ సీజన్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డైరెక్టర్ వి శ్రీధర్, డిడి వెంకటేశ్వరరావు, ఊర్మిళ, మార్క్ఫెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎరువుల వ్యాపారుల సంఘం నాయకులు నాగిరెడ్డి, శివాజీ, విజయకుమార్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 12 - జూన్ - 2025




# విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలి : కలెక్టర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
విద్యా సంవత్సరం ప్రారం భమవుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులు ఆదేశించా రు. బుధవారం స్థానిక మండల పరిధిలోని టానే లంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బా లికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ఇటీవల చేపట్టిన అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించిన సమయం లో పలు పనులు చేప ట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు చేపట్టిన పనుల తీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు పాఠశాల చుట్టూ తు ప్పలు జెసిబి సహాయంతో తొలగించే పనులు స్టీల్ లెటర్లతో నేమ్ బోర్డులు ఏర్పాటు కిచెన్లోని బియ్యం కూరగాయలు కడిగిన నీరు అక్కడి కక్కడే ఇంకి పోయేందుకు నిర్మించిన సంపులు పరిశీలించారు. కిచెను పాఠశాలలలో వా టి స్థానే కొత్త మోటార్లను ఏర్పాటు, అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్ట ర్లను 15 సీసీ కెమెరాలను పరిశీలించారు లైట్లు ఫ్యాన్లు రిపేరు పనులను ఎలక్ట్రికల్ పంపింగ్ సెప్టిక్ ట్యాంక్ క్యాంపస్ పెయిం టింగ్, పెయింటింగ్ పై కొటే షన్లు రెండు ఆరో ప్లాంట్లో రిపేరు పనులను తరగతి గదులు మరుగుదొడ్లకు కొత్త తలుపులు దోమల మెస్సులు ఏర్పా టు పనులను ఆయన పరిశీలించారు. గురుకు లాలలో ప్రవేశించి విద్యా భ్యాసం చేసే బాలికలకు అన్ని వసతులు ఉండేలా ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎప్పటి కప్పుడు పరివేక్షిస్తూ ఉం డాలని సూచించారు. ఈ యొక్క మరమ్మత్తు పరిశు భ్రత పనులు పటిష్టం చేస్తూ చుట్టుపక్కల పొలాల నుండి ఎలుకలు పాఠశాలలో ప్రవేశించకుండా ఎలుకల బెడద నివారణకై చర్యలు బలోపేతం చేయడం జరి గిందన్నారు ఈ సందర్భంగా ఆయన పాఠశాల సమస్యలపై ఆరా తీయగా ప్లే గ్రౌండ్ ఎత్తు చేయాలని ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ వారిని కోరారు ప్లే గ్రౌండ్ ఎత్తు పనులను ఇంజనీర్ ద్వారా చేపడ తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ రాజ్ ఏఈ రాంజీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా భవాని తాసిల్దార్ సుబ్బలక్ష్మి రెవెన్యూ సిబ్బంది గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో పంచభూతాలను కాపాడుకోవాలి : పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా



**పిఠాపురం, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
ప్రకృతి వ్యవసాయంతో పంచభూతాలను కాపాడుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుందని, శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని, పిఠాపురం – కాకినాడ వెళ్ళే రోడ్డు మార్గంలో గల నూతన ఆశ్రమ ప్రాంగణంలో బుధవారం సస్యవృద్ధి బీజారోపణోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ వ్యవసాయానికి భూమిని సిద్ధం చేసుకునే సమయంలో జరుపుకునే వేడుక ఏరువాక పౌర్ణమి అని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో ఆసక్తి తగ్గిపోతున్న ఈరైతు పండుగకు ప్రాముఖ్యతను పెంచి, రైతులలో వ్యవసాయం పట్ల ప్రేరణ కలిగించడం కోసం గత ఆరు సంవత్సరాలుగా తమ ఆశ్రమం వద్ద నిర్వహిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అందుకోసం ప్రతి సభ్యుడు మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటే ప్రతి మొక్క ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ తో సమానమన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విశిష్ట రైతులు దారపురెడ్డి వెంకన్న (ఎల్. అగ్రహారం), దార్లంక సూరిబాబు (మల్లేపల్లి), యాండ్ర చంద్రావతి (రఘుదేవపురం), దాసరి పెద్దనాగేశ్వరరావు (బావాజిపేట), గుళ్ళపల్లి వీరభద్రరావు (ఇసుక పల్లి ఉప్పరగూడెం), లను ఘనంగా సత్కరించారు. అలాగే పరబ్రహ్మ మొహియద్దీన్ బాద్షా ఆధ్యాత్మిక వ్యవసాయం 2025 పురస్కారాన్ని పశ్చిమగోదావరి జిల్లా చీమలవారి గూడెం, నకు చెందిన ఆధ్యాత్మిక ప్రకృతి వ్యవసాయదారుడు, శిక్షకుడు ప్రచారకర్త, చీమల వెంకటేష్ కు అందజేసి, పదివేల రూపాయల నగదు పురస్కారాన్ని, జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త నడింపల్లి రామగోపాల వర్మ, డ్రోన్లతో వ్యవసాయం, బహుముఖ ప్రయోజనాలు, డ్రోన్ పైలెట్ శిక్షణ గురించి రైతులకు వివరించారు. అంబాజీపేట హార్టికల్చర్ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి చలపతి వివిధ పంటలలో జీవ నియంత్రణ పద్ధతులను గురించి తెలిపారు. ప్రకృతి వ్యవసాయ నిపుణులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ జాయింట్ సెక్రెటరీ వాసంశెట్టి సత్య నారాయణమూర్తి, గోలి సుభాష్, పృథ్వీరాజ్ కఠారి, పొట్రు శశికాంత్, లు సమీకృత ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. గో – ఆధారిత ప్రకృతి వ్యవసాయ ప్రేమికుడు కెప్టెన్ అజ్జరపు మల్లికార్జునరావు, ఎస్సార్ కార్పొరేషన్ మాజీ సీఈవో జి.వి. కృష్ణంరాజులు, గో– ఆధారిత ప్రకృతి వ్యవసాయం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు సత్యనారాయణ,వర్మ, పీఠం కన్వీనర్ పేరూరి సూరి బాబు, అహ్మద్ ఆలీషా, హుస్సేన్ షా, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, కోరుపల్లి అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గోడి గ్రామంలో సిసి రోడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోనసీమ బ్యూరో, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
అల్లవరం మండలం, గోడి గ్రామంలో సిసి రోడ్డునుఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. అనంతరం నూతన సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు , వేగిరాజు వెంకటరాజు , పచ్చిమాల ఏడుకొండలు, తోట శ్రీదేవి నరసింహారావు, నడింపల్లి సుబ్బరాజు, వడ్డి ఎలిషారాజు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు



**కాకినాడ టౌన్, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయ బదిలీలు అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతోందని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. పాఠశాల విద్య ప్రాంతీయ ఉప సంచాలకులు జి నాగమణి పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఆధ్వర్యంలో స్కూలు అసిస్టెంట్ బదిలీలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించారు. బుధవారం 500మంది ఉపాధ్యాయులకు ఖాళీల లభ్యతను పరిగణనలోకి తీసుకుని వారు కోరుకున్న చోటకు బదిలీలు చేసి వెనువెంటనే ఉత్తర్వులు జారీచేశారు. ఈ ప్రక్రియ మరో మూడు రోజుల పాటు కొనసాగుతుంది. ఉపాధ్యాయ బదిలీలు వెబ్ ఆప్షన్ ద్వారా కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం నుంచి బదిలీలు ప్రక్రియ చేపట్టారు. బదిలీలకు ఉపాధ్యాయ సంఘాలు సహాయ సహకారాలు అందించాయి. బదిలీల పట్ల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు, సిబ్బంది ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం - మంత్రి కందులదుర్గేష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
నిడదవోలు నియోజకవర్గం లో బుధవారం మంత్రి కందుల దుర్గేష్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణంలోని 30 పడకల ఆస్పత్రిని రాబోయే రోజుల్లో 100 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేసి తీరుతామని, ఇప్పటికే ఆ దిశగా గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఉండ్రాజవరంలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో ఆధునికీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని( బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) మంత్రి దుర్గేష్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ప్రారంభించారు. అంతకుముందు పెరవలి మండలం కానూరులో, నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామాల్లో స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల్లో అదనంగా రూ. 9.83 లక్షల అంచనా

# టేకి కాలువలో పూడిక తీత



**కె.గంగవరం , జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
కె గంగవరం మండల పరిధిలోని టేకి కాలువలో ఉన్నటువంటి గుర్రపుడెక్క, గడ్డిని ఆధునిక పద్ధతిలో డ్రోన్ సహాయంతో కలుపు మందు పిచికారి చేసి పూడికతీత తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, ఈస్టర్న్ డెల్టా అధ్యక్షులు సునీల్ కుమార్ ,డిసి విజయ్ బాబు, గంగవరం నీటి సంఘం అధ్యక్షులు తాడాల లోవరాజు, దేగల సతీష్ ,సలాది రమేష్ ,శ్రీను, రమణ,బాబి, కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# రావులపాలెం లో ఉచిత కంటి వైద్య శిబిరం

## - 150 మందికి కంటి పరీక్షలు



**రావులపాలెం, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పారిశ్రామికవేత్త, సి.ఆర్.సి ఉపాధ్యక్షుడు చిన్నం తేజారెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో బుధవారం రావులపాలెంలో చిన్నం తేజారెడ్డి ఉచిత భోజన శాల వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం వైద్య సిబ్బంది 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 55 మందికి కళ్లజోళ్లు, మందులు పంపిణీ చేసారు. అలాగే 16 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసి వేమగిరి ఆసుపత్రికి తరలించారు. పరీక్షలకు వచ్చిన వారికి భోజన శాలలో భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్నం మణిహంస, పరమహంస యోగానంద నేత్రాలయం వైద్యుడు షేక్ ఖరీం, సిబ్బంది నక్కా చంటిబాబు, మణికంఠ, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**అంబాజీపేట, జూన్ 11 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని వక్కలంక, మాచవరం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కూటమి శ్రేణులతో కలిసి బుధవారం పరామర్శించారు. వక్కలంక గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు తల్లి ఇటీవల మృతి చెందారు. అలాగే మాచవరం గ్రామానికి చెందిన యాళ్ళ హరి కిషోర్ (19) ఎస్. యానాం బీచ్ లో స్నానం చేసేందుకు వెళ్లి దురదృష్టవశాత్తు మృతి చెందారు. దీంతో రెండు కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ,మండల యువత అధ్యక్షుడు అరిగెల సూరిబాబు, పితాని సూరిబాబు మాస్టారు, పితాని ఆదినారాయణ, గుత్తుల సూర్యనారాయణమూర్తి, తాటికాయలు శ్రీను, కుసుమ వీర వెంకట సత్యనారాయణ, కుసుమ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్తంభాలకు " వీధి దీపాలు "- వార్త ప్రభావం



**పిఠాపురం, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
" వార్త " దినపత్రికలో ఈనెల 10 వ తేదీన ప్రచురితమైన " వీధి దీపాల నిర్వహణ అంతంతమాత్రం " అనే వార్తకు, సంబంధిత అధికారులు స్పందించారు. ఇందులో భాగంగానే బుధవారం ఆయా విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చారు.

# రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నానాజీ శంకుస్థాపన

## : 98 లక్షల సిమెంట్ రోడ్డు, పశువుల తొట్టె , మంచినీటి ట్యాంకు ప్రారంభించిన , జిల్లా కలెక్టర్ , రూరల్ ఎమ్మెల్యే




**కాకినాడ రూరల్, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
కాకినాడ రూరల్ నియోజకవర్గం లో బుధవారం పలు అభివృద్ధి పనులకు గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సర్పవరం గ్రామంలో 98 లక్షల సిసి రోడ్డు, పశువుల తొట్టె, పెనుమర్తి గ్రామంలో మంచినీటి ట్యాంకులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ,ఎమ్మెల్యే నానాజీ ప్రారంభించారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది పూర్తయిన సందర్భంగా పలు అభివృద్ధి పనులు పూర్తయి ప్రారంభించడం జరిగిందని అన్నారు. సర్పవరం గ్రామంలో ఆరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే రెండు కిలోమీటర్ల పొడవైన సిసి రోడ్డు నిర్మాణం జాతీయ ఉపాధి హామీ పథకం న

# సైఫాన్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ల అలసత్వం



**ఆత్రేయపురం, జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
రైతులు వర్షాకాలంలో పంట భూములు ముంపుకు గురికావడం ప్రతియేట రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతుల శ్రేయస్సుకోసం సైఫాన్ నిర్మాణం చేపట్టారు. కాల్వలకు నీరు నిలుపుదలచేసిన వెంటనే ఎమ్మెల్యే బండారు మే5న శంకుస్థాపన చేశారు. ముంపుకు గురౌతున్న పల్లపు ప్రాంతాలలోని సాగు భూముల్లోని అదనపు నీరు ఎప్పటికప్పుడు దారి మళ్ళిం చడానికి ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల దిగువున ముక్తేశ్వరం ప్రధాన కాల్వలోలొల్ల, మెర్లపాలెం, ర్యాలి గ్రామ సమీపంలో మూడు సైఫాన్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మూడు సైఫాన్ నిర్మాణానికి రూ, 2.34 కోట్లతో ప్రభుత్వం అనుమతిచ్చింది. కాల్వలు

# సోమేశ్వర స్వామి ఆలయంలో జేష్ట పౌర్ణమి అభిషేకాలు



**కె.గంగవరం , జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
కె గంగవరం మండలం కోటిపల్లి క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో ఏరువాక పౌర్ణమి, జేష్ఠ పౌర్ణమి సందర్భంగా స్వామివారికి గోదావరి నది జలాలతో అభిషేకాలు నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి భీమశంకరం తెలిపారు. రైతులకు నీరు సమృద్ధిగా అందాలని, పంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఈ ఏరువాక పౌర్ణమి రోజు స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మానవుని జీవన విధానంలో వ్యవసాయం అంతర్భాగం

## – ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**గోపాలపురం , జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
మానవుని జీవన విధానంలో వ్యవసాయం అంతర్భాగం అయినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని, వ్యవసాయం ద్వారానే మనుషులు ప్రకృతికి దగ్గరగా ఉంటారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. 'ఏరువాక పౌర్ణమి' సందర్భంగా మండలంలోని జగన్నాథపురంలో జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండిని నడుపుకుంటూ సభా ప్రాంగణానికి తోలుకుంటూ వచ్చారు. అనంతరం పుడమి తల్లికి, నాగలికి పూజ చేసి హలం చేతబట్టి పొలం దున్ని ఎమ్మెల్యే ఏరువాక సాగారు. అదేవిదంగా 80 శాతం సబ్సిడీపై మంజూరైన కిసాన్ డ్రోనులను సంబధిత రైతులకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి ఆధునిక యాంత్రిక జీవనం వైపు యువత పరుగేడుతూ.. మరణాని

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**ప్రత్తిపాడు , జూన్ 11, ( ప్రభాతవార్త ) :**
అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రతిపాడు మండలంలో ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీ శ్రీనివాసులు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు. ప్రతిపాడులో 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకి కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మవరం గ్రామంలో 36 లక్షల రూపాయలతో నిర్మించిన మూడు అంగన్వాడీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజవర్గంలో ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. మరో 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. సిసి రోడ్లు బిటి రోడ్లు. అంగన్వాడి భవనాలు..గోశాలల నిర్మాణాలు భారీ సంఖ్యలో నిర్మాణం చేపట్టమన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు, మీసాల రాజు, మేడిశెట్టి సూర్యకిరణ్, సింగిల్ దేవి సత్తిరాజు, బొల్లు కొండబాబు, అమరాది వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# కనకదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం



**శంఖవరం , జూన్ 11, ( ప్రభాతవార్త ) :** కత్తిపూడిలోని విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పలువురు దంపతులు చండీ హోమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బ్రిడ్జి వద్ద గల కనకదుర్గ ఆలయంలో పవిత్ర ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని చండీ హోమం పలువురు దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఆలయ పురోహితులు దివేదుల నాని ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజలో భాగంగా విఘ్నేశ్వర పూజ, కలశ ప్రతిష్ట, మండపారాధన, నవగ్రహ, నవదుర్గ ఆవాహనం, అష్టోత్తర పూజ, హోమం పూర్ణాహుతి, మంత్ర పుష్ప నీరాజనం, ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం గావించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు అమ్మవారి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. భక్తుల సహకారంతో ప్రతి శుక్రవారం అమ

# గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే సత్య ప్రభ



**రౌతులపూడి, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్దే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. బుధవారం మండలంలో ఆమె పర్యటించారు. ముందుగా బంగారయ్య పేట లోని గోకులం షెడ్ ను ప్రారంభించారు. రౌతులపూడిలో మండల పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులురూ 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ఆమె ప్రారంభించారు. అనంతరం బీబీ పట్నం నుండి లచ్చిరెడ్డిపాలెం కు మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి పథకం నిధులు రూ 92 లక్షలతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లచ్చిరెడ్డిపాలెం నుండి ఎన్ ఎన్ పట్నంకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులురూ 296 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్లను వేయకపోవడంతో గోతులు పడి ఉన్నాయన్నారు. ఎన్నికల హామీ తో గ్రామీణ రోడ్లకు నిధులు హెచ్చించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క హామీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జి. శివరామకృష్ణయ్య, ఏపీవో సురేష్, పంచాయతీరాజ్ డిఇ రాము, పంచాయతీ కార్యదర్శి శ్రీ రామచంద్ర మూర్తి, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, బీబీ పట్నం సర్పంచ్ వడళ్ల సత్యనారాయణ, పైల రామకృష్ణ, శ్రీయెనుమల తిరుమల వెంకన్న దొర,గుర్రం రాంబాబు, లాలం అప్పలనాయుడు, అల్లం బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక కార్యక్రమంలో నాగలి పట్టిన ఎమ్మెల్యే సత్యప్రభ




**ప్రత్తిపాడు, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** మండలంలో రాచపల్లిలో గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే సత్య ప్రభ విత్తనాలు చల్లి, నాగలి చేత పట్టి పొలం దున్ని ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు పంటలు పండించి మంచి దిగుబడి సాధించాలని ఆమె కోరారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన విత్తనాలు ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేశారు. ధర్మవరంలో 36 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశానన్నారు. నియోజకవర్గంలో ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, యాళ్ల జగదీష్, మేడిశెట్టి సూర్య కిరణ్, సత్యం శెట్టి సీత బాబు, యాళ్ళవిశేశ్వరరావు అమరాది వెంకట్రావు, మంతెన శ్రీను, ఇళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జై జవాన్, జై కిసాన్

## ఇరుసుమండలో ఏరువాక పౌర్ణమి, రైతు పూజోత్సవం




**అంబాజీపేట, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** దేశ సరిహద్దు ప్రాంతాలలో నిరంతరం గస్తీ ఉంటూ ప్రజల ప్రాణ,మాణ రక్షణకు పాటుపడుతున్న జవానులు ఒకవైపు, క్షేత్రస్థాయిలో నిరంతరం పుడమితల్లితో సావాసం చేస్తూ ప్రజలు జీవించడానికి అవసరమైన ఆహార భద్రతను కల్పిస్తున్న రైతులు మరోవైపు దేశానికి వరం లాంటి వారని కోనసీమ ఆహార నిధి వ్యవస్థాపకులు వీరంశెట్టి సతీష్ అన్నారు. మండలంలోని ఇరుసుమండ గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు పూజోత్సవమును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రైతు పది వేళ్ళు భూమిలోకి వెళితేనే ప్రజల ఐదు వేళ్ళు నోటిలోకి వెళతాయన్నారు. మనకోసం కష్టపడుతున్న రైతును గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి కనీస ధర్మమని,ఏరువాక పౌర్ణమి, రైతు పూజోత్సవమును గత ఏడేళ్లుగా కోనసీమ ఆహార నిధి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సతీష్ తెలిపారు. తొలకరి సమయంలో విత్తు చల్లడానికి, నాట్లు వేసేందుకు, పంటలు సమృద్ధిగా పండాలని భూమి తల్లికి పూజ చేయడాన్ని ఏరువాక పౌర్ణమి రోజున పండుగలా నిర్వహిస్తారని తెలిపారు. అంతకుముందు భూమి పూజ చేసి, విత్తనాలను చల్లి, రైతులను దుశ్శాలువాలతో సత్కరించి, నూతన వస్త్రాలు,ఫలాలను అందజేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో అల్పాహార విందును రైతులతో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరంశెట్టి రామకృష్ణ పరమహంస, మహేష్, ఆకెళ్ళ బుజ్జి, ఆహార నిధి ప్రతినిధులు వీరు గట్టెం, బండారు సురేష్, పోలిశెట్టి పవన మహేష్, వెదుళ్ళపల్లి అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అలాగే మండల వ్యవసాయాధికారి సిహెచ్. డి. విజయకుమార్ ఆధ్వర్యంలో పోతాయిలంకలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో జేష్ఠ శుద్ధ ఏరువాక పౌర్ణమిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వి.బోసు బాబు పాల్గొన్నారు.



# చెరువునే డంపింగ్ యార్డ్ గా మార్చేశారు



**రాజమహేంద్రవరందారల్, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** రూరల్ మండలంలోని హుకుంపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో చెరువుని డంపింగ్ యార్డ్ గా మార్చేశారు. పంచాయతీ నిర్లక్ష్యంతో ల కుప్పలు గా కోళ్ళ వ్యర్థాలు, డిస్పోజల్ గ్లాసులు పడేశారు. డ్రైనేజీ నిర్మాణాలు సరి లేక రోడ్లపై పారుతున్న మురికి నీరు దోమలతో, దురదలు అంతు చిక్కని వ్యాధులు స్థానికులు విష జ్వరాలతో బాధపడుతున్నారు.ల చెరువులలో పెరుగుతున్న కలుషిత నీరుతో భయాందోళన చెందుతున్నారు. దీనిపై అధికారులు చోద్యం చూస్తున్నారు .గ్రామంలోని ప్రధాన రహదారి ప్రజలకు నిత్యం తలవంపులా మారింది. ఒకవైపు మద్యం సేవించే వారు రోడ్డు పక్కనే మందు తాగి, డిస్పోజల్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు రోడ్డు పక్కనే పారవేయడం, ఖాళీ సీసాలను పంట పొలాల్లోకి పారవేయడం, పగలగొట్టడం చేస్తుండగా, మరోవైపు కోడి మాంసం దుకాణ యజమాన

# విద్యార్థులు బడులకు వేళాయె



**రౌతులపూడి, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** వేసవి సెలవులు అనంతరం నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలు, యాజమాన్య పాఠశాలలు తెరవబడుతున్నాయి. విద్యార్థులు పాఠశాలకు వేళాయిందనే రీతిలో ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు జరగడంతో పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు విధుల్లో చేరారు. ఎస్జిటీల బదిలీ జరుగుతుంది. విద్యార్థులకు కొత్త ఉపాధ్యాయులు బోధన అందిస్తారు. పైగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొమ్మిది రకాల బడులతో పలు పాఠశాలల మార్పులు జరిగాయి. రౌతులపూడి మండలానికి సంబంధించి ఏడు రకాల స్కూలును విభజించారు. ములగపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను హై స్కూల్ ప్లస్ గా గుర్తించారు. మండలంలో ఫౌండేషన్ స్కూల్స్ 4, మండల పరిషత్ స్కూల్స్ 10, ఎంపీ ఎస్ హై స్కూల్ 1, బి పి ఎస్ హై స్కూల్ 1, హై స్కూల్స్ 4, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 4, బి పి ఎస్ స్కూల్స్ 13 గా గుర్తించారు. అప్పటికి అన్ని పాఠశాలలకు పుస్తకాలు, బెల్టులను అందజేశారు. ఇంకా బ్యాగులు, షూస్, బట్టలు రావాల్సి ఉన్నాయి. ఒక పక్క ప్రైవేట్ పాఠశాలలు పిల్లల అడ్మిషన్ కోసం వేసవి సెలవుల్లో విస్తృత ప్రచారం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ పాఠశాలలో చేరాలంటూ విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అన్ని రంగాలు అభివృద్ధి.... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి , జూన్ 11, ( ప్రభాతవార్త ) :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ సత్యదేవా కళ్యాణమండపం వద్ద ఏడాది పాలనలో మండలంలో చేపట్టిన 6 కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులకు, మండలంలో ఎనిమిది కోట్ల రూపాయలతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఎక్కడా రాష్టంలో తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి, ఎన్ సత్యనారాయణ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ,జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడపా భారత్,జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు,ఉప సర్పంచ్ గౌతు జగన్నాధ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, టిడిపి నాయకులు కుర్ల చినబాబు, తూము కుమార్, కాళ్ళ వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ, వీరం రెడ్డి కాశీ బాబు,నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, బొదిరెడ్ల సుబ్బారావు,గంధం ఈశ్వరరావు,జ్యోతుల రాంబాబు, కర్ణాకుల పెదకాపు,గౌతు చిన్న,జంపన రవివర్మ, గండే కాశీ, కంటా శ్రీను, మాదిరెడ్డి సూరిబాబు,సూరిశెట్టి వెంకటశివ,సూతి శ్రీను,నంది బాలకృష్ణ,మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, ఎంపీడీవో హరికృష్ణ,తహసీల్దార్ జె చిరంజీవి,పంచాయతీరాజ్ డిఇ, ఉమాశంకర్, పలు శాఖల అధికారులు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆరోగ్యం యోగాంధ్ర లక్ష్యం : ఎమ్మెల్యే సత్య ప్రభ



**శంకవరం , జూన్ 11, ( ప్రభాతవార్త ) :** ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అందించడమే యోగాంధ్ర లక్ష్యమని ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ భారత్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగారత్న యోగ గురువు డాక్టర్ జ్యోతులు నాగేశ్వరరావు చే యోగా కార్యక్రమం నిర్వహించారు ఈ యోగ కార్యక్రమానికి ముఖ్య అతిది గా ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ హాజరై యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈ యోగ సాధన కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు వరకు మాత్రమే పరిమితం కాకుండా నిత్య జీవితాల్లో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఆయన తెలిపారు. యోగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ కు సాయి ప్రియ సేవా సమితి అధ్యక్షురాలు జ్యోతుల గంగా భవాని ఘన స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగిల్ దేవి సత్తిరాజు సీనియర్ టిడిపి నేత పర్వత సురేష్ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ ఏళ్ల జగదీష్ జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ కరణం సుబ్రహ్మణ్యం గాబు కృష్ణ గాబు సుభాష్ మేకల కృష్ణ తలపంటి బుజ్జి కంచి బోయిన శ్రీను సాధనల లక్ష్మీ బాబు, తదితరులు పాల్గొన్నారు

# హౌసింగ్ లే అవుట్ లలో క్వాలిటీ కంట్రోల్ పనులపై కలెక్టర్ సమీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** హౌసింగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనలో చేపట్టే పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించే పరీక్షల విషయంలో ఖచ్చితత్వం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం హౌసింగ్ లే అవుట్ లలో నిర్వహించిన పనులపై హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి లతో కలిసి క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఇంజనీర్ లతో పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహ నిర్మాణాల లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా లే అవుట్ లలో చేపట్టే పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి అని పేర్కొన్నారు. ఆయా పనులు పూర్తి చేసిన తర్వాత క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, వాటి వివరాలు తెలియ చేయడం పై ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. జిల్లాలో 326 హౌసింగ్ లే అవుట్ లలో చేపట్టిన రహదారుల, ఇతర పనుల్లో 29 పనుల నాణ్యత ప్రమాణాలు పై నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.. ఇంకా




297 పనులకి సంబంధించి సమగ్ర నివేదిక అందచేయాల్సి ఉందన్నారు. లే అవుట్ లలో రహదారుల నిర్మాణం, గ్రౌండ్ లెవెలింగ్ , ఇతర పనులకు సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా పనులు స్థాయి పై ఆధారపడి నివేదిక అందచేయాలని ఆదేశించారు. పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించని వారి విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. మీరు అందచేసే నివేదికలు ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

# ఆత్రేయపురం పూతరేకుల దుకాణాల్లో వాడింది కల్తీ నెయ్యే...

## ల్యాబ్ పరిశీలనలో వెల్లడైన వాస్తవాలు..ఆహార భద్రత అధికారి బి. శ్రీనివాస్


**ఆత్రేయపురం, జూన్ 11, ( ప్రభాతవార్త ) :** ఆత్రేయపురంలోని కొన్ని పూతరేకుల దుకాణాల్లో నాణ్యతలేని నెయ్యి వాడుతున్నట్లు ఆహార భద్రత అధికారుల బృందం గత నెలలో తనికీలు నిర్వహించిన సంగతి విదితమే. అప్పట్లో ఈ వార్త కలకలం రేపింది. కొందరు.. నకిలీ నెయ్యి, కల్తీ నెయ్యి వాడకంలో లేదని, ఇవన్నీ కట్టు కదలంటూ కథలు అల్లారు. ఆత్రేయపురం పూతరేకుల ప్రతిష్ట దెబ్బతియ్యడానికే అలాంటి రాతలంటూ పెదవి విరిచారు. అయితే.. అధికారుల ఆకస్మిక తనికీల్లోనే లూజు నెయ్యి పేకెట్లు, బ్రాండ్ లేని నెయ్యి నమూనాలను అధికారులు గుర్తించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ పూతరేకుల లాభాలు ఆర్జించాలన్న అత్యాశతో కొందరు నాణ్యత లేని నెయ్యి వాడుతున్నట్లు అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. మే నెల 22న రెవెన్యూ పోలీసులు పట్టుకుని ఆహార తనిఖీ అధికారికి స్వాధీనం చేశారు తనికీల్లో.. ఆత్రేయపురం రేవులోని ఓ ముడిసరకు దుకాణంలో ఎటువంటి ముద్రితం లేని 101 కిలోలు, శ్రీలక్ష్మి డ్రై ఫుడ్స్ దుకాణంలో నకిలీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. అనుమానం రావడంతో నమూనాలు సేకరించారు. అయితే... అవికూడా నకిలీవో, కల్తీఓ నిగ్గుతేలాలంటే ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగానే చెప్పగలమని ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ చౌదరి వెల్లడించారు. వాటిని.. పరీక్షల కోసం హైదరాబాద్ లోని ప్రయోగశాలకు పంపారు. ఈ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఇందులో నమూనాల్లో కల్తీ జరిగినట్లు





ల్యాబ్ పరీక్షల్లో గుర్తించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి బి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఆత్రేయ డ్రైఫ్రూట్స్, నెయ్యి విక్రయదారుడు, ముడిసరకు అమ్మకందారుడి నుంచి సేకరించిన నమూనాల్లో కల్తీ జరిగినట్లు తేలిందని ఆయన తెలిపారు. దీనిపై యజమానికి నోటీసు జారీ చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన నెయ్యి వాడక పోయినా కఠినచర్యలు తప్పవన్నారు. తయారీ తేదీ లేకపోయినా, లైసెన్స్ లేకుండా దుకాణాలు నడిపినా.. కేసులు నమోదు చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. అయితే... కల్తీ, నకిలీ నెయ్యి మనుగడలో ఉన్నట్లు స్థానికంగా సక్రమంగా పూతరేకుల తయారీ, వ్యాపారం చేస్తున్నవాళ్లంతా గుర్తించారు. ఇకపై ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్ దెబ్బతినకుండా జాగ్రత్తలు ఇప్పటికే చేపట్టారు. ఇకపై అలాంటి కల్తీ వ్యాపారాలకు తావు లేకుండా చేసేందుకు అంతా ఒక్కతాటిపైకి వచ్చారు. ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి, నకిలీ, కల్తీగాళ్లపై వేటు వెయ్యడానికి రెడీ అయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆత్రేయపురం పూతరేకుల నాణ్యత ప్రమాణాలతో ఆహారప్రియులకు అందిస్తామని పూతరేకులు తయారీ దారులు తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# ఆర్థిక ఇబ్బందులు లేకుండా !

డబ్బు సంపాదించడమే కాదు.. డబ్బు నిర్వహణ గురించి కూడా మహిళలకు తెలిసుండాలంటున్నారు ఆర్థిక రంగ నిపుణులు. అప్పుడే ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండొచ్చు.

**ప్రతి రూపాయీ లెక్కే!**

నోట్‌ప్యాడ్ 3. పెళ్లయ్యాక అందరు మహిళలు ఉద్యోగం చేయలేదు. ఒక్కోసారి కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాల రీత్యా వివాహం తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి గృహిణిగా కొనసాగాల్సి ఉంటుంది. అలాంటప్పుడు కూడా ఇంట్లో ఉన్నా డబ్బు నిర్వహణపై దృష్టి పెట్టి ప్రతి రూపాయి వృథా కాకుండా బడ్జెట్ వేసుకోవడం ఎంతో ముఖ్యమంటున్నారు. ఈ నెలనెలా ఇంటి అవసరాలు, ఖర్చులకు సంబంధించి భార్యా భర్తలిద్దరూ చర్చించుకొని కొంత బడ్జెట్‌ను నిర్ణయించుకోవాలి. అందులో అత్యవసరమైన వాటికే ఖర్చు పెట్టి మిగిలిన నిపుణుల సలహాతో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో ఉపయోగించుకోవచ్చు.

**వాళ్ల అవసరాలే ముఖ్యం!**

అనుకోకుండా భర్తను కోల్పోవడం లేదంటే భర్త నుంచి విడిపోవడం.. ఈ రెండు సందర్భాల్లో సింగిల్ మదర్ గానే మహిళలు తమ పిల్లల బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇలాంటప్పు పిల్లల చదువు, పెళ్లి.. వంటి దీర్ఘకాలిక లక్ష్యాల పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని నిపుణుడైతే ప్రస్తుతం వీటికి సంబంధించిన పొదుపు, పెట్టుబడి పథకాల్లో డబ్బు జమ చేయాలంటే.. అలాగే టర్మ్ఇన్సూరెన్స్ పాలసీని తీసుకోవడం అవసరం... దీనివల్ల పిల్లల భవిష్యత్తు అవసరాలను తీర్చవచ్చు. దీనితో పా కనీసం ఆరు నెలలకు సరిపడా అత్యవసర నిధిని జమ చేసుకోవడమూ ముఖ్యమేనంటున్నారు అలాగే మీ పెట్టుబడులు, వాటిలోని లాభనష్టాల గురించి కూడా ఏ నెలకానెల చెక్ చేసుకోవద్దు.

**రిటైర్మెంట్ తర్వాతా..!** సాధారణంగా చాలామంది విషయంలో.. రిటైర్మెంట్ వయసు వచ్చే నాటికే పిల్లల చదువులు, పెంటి రుణం.. వంటి పెద్ద లక్ష్యాలన్నీ తీరిపోతాయి. ఈ మిగిలిన సొమ్ములో సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్, పోస్టాఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్, ఎఫ్ఈ, మ్యూచువల్ ఫండ్స్.. వంటి రిస్క్ తక్కువగా ఉండే వారి సలహాతో పెట్టుబడి పెట్టచ్చు. ఇలా పొదుపు చేసిన డబ్బును మీ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. □

# అడవుల పరిరక్షణ కోసం కృషి..

**ఈసారి యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో అమ్మాయిలే టానర్లు, దాన్ని కొనసాగిస్తూ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లోనూ అన్మాయే విజయఢంకా మోగించింది. పేరు కనికా అవాబ్ రెండు వైఫల్యాల తరవాత అందుకున్న విజయమిది.**

తాజా సివిల్స్ ఫలితాల తరవాత కనిక నిరాశకు గురైంది. సివిల్స్ విజేతల్లో ఆమె పేరు లేకపోవడమే మూడేళ్ల కష్టం మది! వృథా అయితే బాధ సహజమే. అలాగని అందులోనే ఉండి పోలేదామె. ఈసారి మరింత బలంగా కృషిచేయనుంది.



కట్ చేస్తే... యూపీఎస్సీ ఐఎఫ్ఎస్ ఫలితాలు విడుదలయ్యాయి. ఆ ఫలితాలను చూశాక ఆమె నమ్మలేకపోయింది దానిలో తన పేరు లేదు. ఏకంగా అఖిల భారత స్థాయిలో తొలి ర్యాంకు సాధించిందామె. ఇక తన ఆనందం పట్టడం ఎవరి తరమూ కాలేదు. కనికది రాంచీ చదువులో మొదటినుంచీ ముందే. నాన్న అభయ్ కుమార్ సిన్హా జడ్జిగా పదవీ విరమణ చేశారు. అమ్మ అనితా సిన్హా, ఒక్కతే అమ్మాయి. అందుకే కనిక ఏం చేస్తానన్నా పూర్తి స్వేచ్ఛనిచ్చారామె తల్లిదండ్రులు, బీఈసీ సీ జువాలజీ చేసిన తరవాత కనిక... ఢిల్లీలోని జేఎన్ యూలో ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో పీజీ చేసింది. అక్కడే ఆమె సివిల్స్ లక్ష్యం పెట్టు కుంది. అయితే అందరిలా కోచింగ్ సంస్థలో చేరాలనుకోలేదు. సొంతంగా ప్రయత్నించాల నుకున్నా. 2021లో సన్నద్ధత ప్రారంభించా. లైబ్రరీలు, రీడింగ్ రూమ్‌లో చదువుకునేదాన్ని. తరవాత ఇంటికొచ్చి ఇక్కడే సిద్ధమవడం ప్రారంభించా, యూట్యూబ్, ఆన్‌లైన్‌లో సమాచారాన్ని సేకరించుకునేదాన్ని. ఇంటర్వ్యూకు మాత్రం సాయం తీసుకున్నా. కొన్ని పాఠ్యాంశాల కోసం ఆన్‌లైన్ తరగతులకు హాజరయ్యా'ననే కనిక తొలిసారి విఫలమైనా పట్టించుకోలేదు. రెండోసారి దేశం అభివృద్ధి చెందడ మంటే టెక్నాలజీ దిశగా ముందుకు వెళ్తే సరిపోదు. అడవులనూ సంరక్షించుకోవాలని గ్రహించింది. అందుకే ఐఎఫ్ఎస్‌పైనా దృష్టి పెట్టింది. రెండూ ఒకేసారి రాసి సివిల్స్ విఫలమైనా ఐఎఫ్ఎస్‌లో ర్యాంకు సాధించింది. వైఫల్యాలు వచ్చినప్పుడు కుంగిపోవడం మామూలే. అలాంటప్పుడు ఇంట్లోవాళ్ల అండా అవసరం. అది నాకు దొరికింది. రోజుకు ఏడు గంటలు చదివేదాన్ని. సోషల్ మీడి దూరంగా ఉన్నా. యూపీఎస్సీ పరీక్షలేమీ రాకెట్ సైన్స్ కాదు. బోలెడంత డబ్బులు తీసుకుంటేనే సాధిస్తామనీ లేదు. సొంతంగానూ ప్రయత్నించొచ్చు. కాకపోతే ఆత్మవిశ్వాసం కోల్పో కూడదు అన్న సలహానిస్తోన్న కనిక ఒడిశా కదర్ని ఎంచుకుంది. అక్కడి బయె పర్యావరణం, అడవులు ఆమెను ఆకర్షించాయి. వాటి పరిరక్షణకు కృషి చేస్తానంటోంది కనిక పీహెచ్ఎ చేస్తోంది.

**లక్ష్యం కోసం. ఒట్టుతీసి గట్టుమీద పెట్టా!**

**ఓపక్క రవాణాశాఖ అధికారిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే తన లక్ష్యమైన 'ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్'కు కీలక సిద్ధమయ్యారు. ఐశ్వర్యారెడ్డి.** తాజాగా యూపీఎస్సీ విడుదల చేసిన ఐఎఫ్ఎస్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 13వ ర్యాంకు సాధించారు ఐశ్వర్య. లక్ష్యం కోసం కష్టపడి పనిచేయడం అమ్మ నుంచే నేర్చుకున్నా. అమ్మ పద్మావతి, స్పెషల్ క్లాస్ గుత్తేదారు. నేటికీ పురుషాధిక్యమే రాజ్యమేలుతున్న నిర్మాణరంగంలోకి 40 ఏళ్ల కిందటే అడుగు పెట్టిందామె. ఇంటి బాధ్యతలను సమర్థంగా, ప్రణాళికా బద్ధంగా నెరవేరుస్తూనే గుత్తేదారుగానూ రూ.కోట్ల విలువైన పనులు చేయించింది. ఆచార్యుడిగా నాన్న మంచి వృత్తిలో తనకంటూ గుర్తింపు ఉండాలన్న ఉద్దేశంతో ఎంతో శ్రమించేది. కొన్నిసార్లు తెల్ల వారుజామునే వెళ్లి రాత్రి ఎప్పుడో తిరిగి వచ్చేది. తాను చేయించుకున్న నిర్మాణ పనుల పరిశీలన దగ్గరుండి. అమ్మలోని ఆ కష్టపడేతత్వమే నాకు స్ఫూర్తినీ, ప్రేరణనూ కలిగించాయి. నాన్న వై.రామచంద్రారెడ్డి. ఎస్.వి. విశ్వవిద్యాలయంలో చరిత్ర ఆచార్యుడిగా చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత కళాశాలలో చేరి లా కోర్సు పూర్తిచేయడంతోపాటు న్యాయ వాదిగా కొత్త కెరియర్‌కు సిద్ధమవుతున్నారు. ఈ వయసులోనూ వాళ్ళు పడుతున్న తపన చూసి నా లక్ష్యం విషయంలో రాజీపడకూడదను కున్నా. మా సొంత కడప, నాలుగో తరగతి నుంచే ఓ పాఠశాలలో చేర్చారు. అమ్మ వచ్చి ఎంత ఉన్నా పరీక్షల సమయంలో రోజూ మాకు ధైర్యం చెప్పేది. ఆమె మాపై చూపే ప్రేమ, మా చదువులపైన శ్రద్ధ, పెట్టుకున్న ఆశలు నాలో పట్టుదలను రగిల్చేవి. దీనితో ఒక్కక్షణం కూడా వృథా చేయకుండా చదివేదాన్ని. ఐఐటీమద్రాస్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ చేశా,

**కార్పొరేట్ ఉద్యోగం వదిలి....**

ఇంజినీరింగ్ కాగానే అత్యుత్తమ వేతనంతో పేటీఎం సంస్థలో ఉద్యోగం వచ్చింది. ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటేనే ప్రజాసేవ చేయగలను అనిపించింది. దాంతో ఉద్యోగానికి రాజీనామా చేసి. యూపీఎస్సీకి సిద్ధమయ్యాను. నాకు పర్యావరణం అంటే మక్కువ. అందుకే ఐ.ఎఫ్.ఎస్. సర్వర్ పై ఎక్కువగా దృష్టిసారించా. 2018లో రాసిన ఏపీపీఎస్సీ గ్రూప్1 ఫలితాలు 2022లో విడుదలయ్యాయి. 18వ ర్యాంకు వచ్చింది.



రవాణాశాఖలో ఆర్.టి.ఒ.గా ఎంపికయ్యా. జిల్లా రవాణాశాఖ అధికారిణిగా పదోన్నతి రావడంతో నంద్యాల వచ్చాను. ఉద్యోగం చేస్తూనే చదువుకున్నా... ఓ పక్క విధులు నిర్వర్తిస్తూనే నా అంతిమ లక్ష్యమైన ఐఎఫ్ఎస్ కోసం నిరంతరాయంగా శ్రమించాను. చిన్నప్పట్నుంచీ గంటలకొద్దీ కూర్చొని చదువు కోవడం, పనిచేయడం అలవాటు, దాంతో నాకు ఉద్యోగ బాధ్యతలు ఏమాత్రం భారంగా అనిపించలేదు. ఉద్యోగం, చదువు కోసం రోజుకు 15 గంటలు శ్రమించేదాన్ని, అధికార బాధ్యతలవల్ల కొన్నిసార్లు చదవడానికి సమయం దొరికేది కాదు. దాంతో నాకు వెంటనే ర్యాంకు రాలేదు. ఒకింత నిరాశ ఆవరించినా ఆ ఓటమి పట్టుదలను మరింత పెంచి, కష్టపడి చదివేలా చేసింది. □

# ఆడంబరానికి పోల్కీ నగలు









పోల్కీ నగలు.. రాచరికపు హుందాతనానికీ, ఆడంబరానికీ అద్దం పట్టేలా ఉంటాయి. పోల్కీలంటే పాలిష్ చేయకుండా, కత్తిరించకుండా సహజంగా ఉపయోగించే వజ్రాలే. వీటిని నేలపొరల నుంచి సేకరించి, శుభ్రపరిచి నేరుగా నగల్లో పొదుగుతారు. అందుకే ఇవి రకరకాల ఆకృతుల్లో ఉంటాయి. సహజ మెరుపుతో ధగధగలాడే మొగలుల కాలంనాటి ఈ జ్యూయెలరీకి ఉత్తరాదిన బోలెడంత పావులారిటీ. ముఖ్యంగా రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల్లో వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. ఈ పోల్కీలు.. కుందన్, మీనాకారీ, జాడౌ పనితనంతో నగల్లో ఒదిగిపోయి చూపరులను కట్టిపడేస్తుంటాయి. ముఖ్యంగా ధనికవర్గాలు, బాలీవుడ్ తారలు ఎక్కువగా ఇష్టపడే ఇవి ఇప్పుడు సామాన్యులకోసం కొత్తదనాన్ని చుట్టుకుని వచ్చేశాయి. ముఖ్యంగా సెమీప్రెషియస్ రకాల్లో అన్నివర్గాలనూ ఆకట్టుకునేలా తయారుచేస్తున్నారు. అయితే, మొన్నమొన్నటివరకూ చిన్న చిన్న పోల్కీలు కుందన్ స్టైల్‌లో కనువిందు చేసి హారాలు.. ఇప్పుడు పెద్ద పెద్ద పోల్కీలతో జిగేల్‌మనిపిస్తున్నాయి. మరి వాటినోసారి మనమూ చూద్దామా!















# జీన్స్ ఎక్కువకాలం మన్నాలంటే !

ఈ రోజుల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళల క్యాజువల్ వేర్‌గా జీన్స్ మారి పోయింది. అయితే, వీటినీ సరిగా ఉంచుకోకపోతే అవి ఎక్కువకాలం నాణ్యంగా, మన్నికగా ఉండవు. ఈ పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలిలా తీసుకోవాలి. ★ మొదటి సారి జీన్స్ నానబెట్టే సర్ఫ్ నీళ్లలో కాస్త రాళ్ల ఉప్పు కూడా వేయండి. ఇలా చేస్తే రంగు పోకుండా ఉంటుంది. మురికీ, మరకలూ త్వరగా వదులుతాయి. కొత్తదనమూ పోదు. ★. ముదురు రంగు జీన్స్‌లు మెరుపు తగ్గుతున్నాయా? అయితే వాటిని ఉతికిన తరవాత చివరిలో అరబకెట్ నీటిలో కప్పు బేకింగ్ సోడా కలిపి ముంచితీసి ఆరేయండి చాలు. మరకలు పడితే రెండు చెంచాల వంటసోడాలో కాస్త వినెగర్ కలిపి పేస్టులా చేసి మరక మీద రాయాలి. పావుగంటయ్యాక బ్రష్‌తో రుద్దితే త్వరగా వదిలిపోతుంది. ★. జీన్స్ కాస్త మందంగా ఉంటుంది కదా అని.. వేణ్నీళ్లలో నానబెట్టడం, బండకేసి బాదడం చేయొద్దు. దీనివల్ల దాని ఫైనింగ్‌తో పాటు మన్నికా తగ్గుతుంది. వీలైనంతవరకూ వీటిని చన్నీళ్లతోనే ఉతకాలి. అలానే జీన్స్‌ని వేసుకున్న ప్రతిసారీ ఉతికేయొద్దు. గాలికి ఆరనిచ్చి రెండు మూడుసార్లు వేసుకుంటే మంచిది. □

**చెలి చిట్కా**

మధుమేహానికి నాగముషిణి చెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు. □

# వ్యథ: నిద్ర ఆహారంపై శ్రద్ధ చూపండి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : నా వయస్సు 27 ఏళ్ళు. నిరోద్యోగిని ఇంకా పెళ్ళి కాలేదు. బాల్యం నుంచి నేను చదువులో చాలా చురుగ్గా ఉన్నాను. డిఎస్సీలో మూడు కేటగిరీలకు దరఖాస్తు చేశాను. తొలి కేటగిరీ పరీక్షలో తెలిసి కూడ ఆరు ప్రశ్నలకు తప్పు జవాబులు పెట్టాను. ఇక రెండు పరీక్షలు రాయాల్సి ఉంది. ఇప్పుడు రెండవ పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్నాను అయితే మొదటి పరీక్షల్లో చేసిన తప్పులు పదే పదే గుర్తుకు వస్తున్నాయి. దీనితో ఆత్మవిశ్వాసం దెబ్బతిని మనసు కల్లోలం అవుతోంది. పుస్తకం తీసి చదువు దామంటే ఏకాగ్రత కుదరడం లేదు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నాకు ఈ ఉద్యోగం చాలా అవసరం. నా జీవితం పెళ్ళి ఇతర అంశాలు ఉద్యోగంతో ముడిపడి ఉన్నాయి. తెలివి తేటలు ఉండి పరీక్షల సమయంలో తప్పు ఎందుకు చేశానో అర్థం కావడం లేదు. ఇప్పుడు గడిచి పోయిన విషయాన్ని మరచి పోలేకపోవడం విచిత్రంగా ఉంది. చదివిన విషయాలు మరచిపోతున్న నేను అనవసర విషయాలను మరచిపోలేక పోవడం వల్ల ఇబ్బంది పడుతున్నాను. నేను ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న పట్టుదలలో చదువుతున్నాను. ప్రణాళికాబద్ధంగా రోజుకు 16 గంటలు చదువుతున్నాను. ఇతర పనులకు రెండు గంటలు పోగా 6 గంటలు నిద్రపోతున్నాను. కడుపు నిండా తింటే కంటికి కునుకు వస్తుందని సగం తింటున్నాను. రోజు15 నిమిషాలు ధ్యానం కూడ చేస్తున్నాను. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి నాలో జ్ఞాపకశక్తి ఏకాగ్రత ఎందుకు దెబ్బతింటున్నదో అర్థం కావడంలేదు. నేను 160 సెంటీమీటర్ల ఎత్తు 40 కిలోల బరువు ఉన్నాను. రుతుక్రమం రెండు మూడు నెలలకు ఒకసారి అవుతుంది. ఒక్కోసారి నాపై నాకే జాలివేసి దుఃఖం వస్తోంది. మా అమ్మ ఏదైనా సలహా చెపితే కసురుకుంటున్నాను. ఇలాంటి సమయాలలో గుండె వేగంగా కొట్టుకుంటోంది. అరి చేతుల్లో చెమట పడుతోంది. పెదాలు తడారి పోతున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల నుంచి బయట పడి డిఎస్సీ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకునే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, తిరుపతి**



**జవాబు :** అమ్మా మీరు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే హార్మోన్ల అసమతుల్యత కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆహార లేమి, నిద్రలేమి బరువు తక్కువగా ఉండటం అని చెప్పవచ్చు. దీనితో మీలో ఆత్మ విశ్వాసం దెబ్బతిని, ప్రతికూల ఆలోచనలు ఎక్కువుతున్నాయి. దీనివల్ల పరీక్షల్లో తప్పు చేశారు. కాబట్టి మొదట మీరు లోపాలను సరిద్దుకుని ఒత్తిళ్లను నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేయండి. మీరు వయస్సు, ఎత్తుకు తగిన బరువు లేరు. దీనికి ప్రధాన కారణం సరిగా తినకపోవడం దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. అంటే ఈటింగ్ డిజార్డర్, ఒసిడి, సన్నగా ఉండాలన్న తపన, జీర్ణవ్యవస్థ లోపం లాంటివి. కాబట్టి ఒక సారి డాక్టరును సంప్రదించండి. ఈ సమస్య వారం పదిరోజుల్లో తీరేది కాదు. ఇంకో వారం లో జరిగే పరీక్షల కోసం ఒత్తిళ్ళ నిర్వహణ, ఉపశమన మార్గాలు ఆచరించండి. తేలికగా జీర్ణం అయ్యే ఆహారం తగినంత తీసుకోండి అలాగే ఇంకో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోవడానికి ప్రయత్నం చేయండి. మెదడు చురుగ్గా పని చేయడానికి ఆహారం, నిద్ర చాల అవసరం అని గుర్తించండి. అనవసర ఆలోచనలు మాని ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నం చేయండి. డాక్టరును సంప్రదించి శక్తి సమకూర్చుకోవడానికి విటమిన్ టాబ్లెట్లు, సిరప్ లాంటివి తీసుకోండి. అనవసరం అయితే సైకాలజిస్టును సంప్రదించండి. □

# కాకరతో రక్తహీనత దూరం !

**చేదుగా** ఉన్నట్లు కొందరు కాకరను దూరం పెట్టేస్తారు. నిజానికి అది చేసే మేలును వెలకట్టలేం. కాకరలో ఎ, బి1, బి2, బి3, బి5, బి6, బి9, సి విటమిన్లు, పీచు, పొటాషియం, సోడియం, భాస్వరం, మాంగనీస్, మెగ్నీషియం, క్యాల్షియం, రైబోఫ్లావిన్, రాగి, జింక్, ఐరన్లు ఉన్నాయి.



కాకర తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో చేరిన సూక్ష్మక్రిములు నశిస్తాయి. గాయాలు త్వగా తగ్గుతాయి. కురులు దృఢంగా ఉంటాయి. కంటిచూపు మెరుగవుతుంది. చర్మానికి మెరుపు వస్తుంది. ఎముకలు, దంతాలు పటిష్టంగా ఉంటాయి. కాకర కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. గుండె జబ్బులను నిరోధిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రక్తాన్ని, కాలేయాన్ని శుద్ధి చేస్తుంది. ఉబ్బసం లాంటి శ్వాస ఇబ్బందులను అరికడుతుంది. రక్తహీనత రాకుండా కాపాడుతుంది. కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నివారిస్తుంది. రోజూ అర చెంచా చొప్పున కాకర రసం తాగుతుంటే మధుమేహం నియంత్రణలో ఉంటుంది. అల్లం, వెల్లుల్లి, నువ్వులు, పల్లీలు, కొబ్బరి లాంటివి జోడిస్తే కాకరకాయలతో అద్భుతాలే చేయొచ్చు. కూర, పచ్చడి, పులుసు, ఇగురే కాదు.. వీటితో కారం, చిప్స్ సైతం చేయొచ్చు. ఇవెంతో బాగుంటాయి కూడా. ఇన్ని సుగుణాలు ఉన్నప్పటికీ కాకరను అతిగా లేదా బలవంతంగా తినడం మాత్రం మంచిది కాదు. అలా చేస్తే వాంతులు, విరేచనాలు లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. □

# దాహం తీర్చిన సాయి

**ఒకసారి నానా సాహెబ్** చండోర్కర్ ఆఫీసు పనిమీద ఒక గ్రామానికి వెళుతూ దారిలో ఉన్న హరిశ్చంద్ర గుట్టను దాటవలసి వచ్చింది. కార్యాలయ సిబ్బందితో గుట్ట ఎక్కుతున్నాడు నాన. సగం దూరం ఎక్కేసరికి మధ్యాహ్నమైంది. అది మండు వేసవి (కనుక ఈ సంఘటన మే నెలలో జరిగి ఉంటుంది) నడి నెత్తిన సూర్యుడున్నాడు. నానకు గొంతుక పిడచకట్టుకుపోయింది. ఆయన అనుచరులంతా దగ్గరలో నీరు ఏమైనా లభ్యమవుతుందేమోనని చూచారు. కానీ, ఫలితం లేదు. నానా తీవ్ర దాహంతో ఉన్నాడు ఏమి చేయటానికి దిక్కుతోచలేదు. నానకు తన ఆరాధ్య దైవమైన సాయి గుర్తుకు వచ్చాడు. వెంటనే సాయిని మనసారా ప్రార్థించాడు. భక్తులందరకు తమ ఇష్ట దైవాలు సమయానికి సహాయం చేస్తాయి. ఈ సంగతి నానాకు తెలుసు. నర్సీ మెహతా హుండీని భగవానుడు గౌరవించాడు. ఏకనాథుని కోసం వంటలవాని రూపాన్ని దాల్చాడు రంగనాథుడు. దామాజీని కాపాడటం కోసం, విఠూ మహర్‌గా అవతరించాడు పాండురంగడు. నానా సాయిబాబా ఇక్కడ ఉంటే బాగుండును అన్నాడు. ఆయన అనుచరులలో కొందరికి రుచించలేదు, ఆ మాట. అదే సమయానికి షిరిడీలో తన ప్రక్కన కూర్చున్న శ్యామాతో సాయి నానా ఆపదలో ఉన్నాడు అన్నాడు. సరిగ్గా అదే సమయానికి కట్టెల మోపు నెత్తిన పెట్టుకున్న భిల్లుని. 'నీవు కూర్చున్న బండ క్రింద' అని జవాబిచ్చాడు ఆ భిల్లుడు. ఆ బండను తొలగించగానే స్వచ్ఛమైన నీరు ఎగజిమ్మింది. నీటిని తృప్తిగా త్రాగి నడకసాగించాడు నానా తన పరివారంతో. కొంత కాలానికి షిరిడీకి వెళ్లాడు నానా. ఫలాన రోజున, ఫలానా సమయంలో ఏదైనా ఆపదలో ఉన్నారా? అని ప్రశ్నించాడు నానాను శ్యామా. వివరాలు చెప్పాడు నానా. నీటి జాడ చెప్పిన భిల్లుడు సాయే అని అప్పుడు తెలిసింది నానకు. సాయి నానాకు భౌతిక దాహాన్ని తీర్చాడు నీటి జాడను చూపి, ఆధ్యాత్మిక దాహాన్ని కూడా తీర్చాడు గీతార్థాన్ని తెలిపాడు.

**- యం.పి.సాయినాథ్**






**ఆధ్యాత్మికం**

తెర

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్‌లో పవన్ కల్యాణ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. బుధవారం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో అఫీషియల్‌గా షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో పాటు, సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్. స్క్రీన్ ప్లే కె. దశరథ్ రాశారు, అడిషినల్ రైటింగ్ సి చంద్ర మోహన్. తారాగణం: పవన్‌కళ్యాణ్, శ్రీలీల, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్ శంకర్. ఎస్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, స్క్రీన్ ప్లే: కె దశరథ్, రచన సహకారం: సి చంద్ర మోహన్, సినిమాటోగ్రఫీ: ఆయనంక బోస్, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైనర్: ఆనంద్ సాయి, సిఇఒ: చెర్రీ, ఫైట్స్: రామ్ లక్ష్మణ్, మార్కెటింగ్: ఫస్ట్ షో, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'కుబేర' నుంచి సాంగ్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మికమందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని పీ పీ డుమ్ డుమ్ పాటని ముంబయిలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ధనుష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కుబేర చాలా స్పెషల్ ఫిలిం. చాలా డిఫరెంట్ ఫిలిం. నా మనసుకు చాలా దగ్గరైన సినిమా. ఈ సినిమా షూటింగ్ ఫెంటాస్టిక్ ఎక్స్పీరియన్స్. నాగార్జునతో కలసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా పాజిటివ్ టీంతో కలిసి పని చేసాం. ఈ సినిమాలో బెగ్గర్ క్యారెక్టర్‌ని ప్లే చేశాను. ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ చేశ్తా అని చెప్పను (నవ్వుతూ). మా డైరెక్టర్ గారిని ఫాలో అయ్యాను. శేఖర్ బ్రిలియంట్ డైరెక్టర్. ఇలాంటి క్యారెక్టర్‌ని నేను ఇప్పటివరకు చేయలేదు. డైరెక్టర్ శేఖర్ వెరీ ప్యూర్ పర్సన్. ఆయన కారణంగానే ఈ సినిమా చేశాను. ఆయన 20 నిమిషాలు ఈ కథ చెప్పారు. ఆయన ఎనర్జీ నాకు చాలా నచ్చింది. వెంటనే ఓకే చేశాను. చాలా హానెస్ట్‌గా తీసిన సినిమా ఇది. ఈ సినిమా నా బాల్యాన్ని గుర్తుకు తెచ్చింది. ఓ డంప్ యార్డ్‌లో దాదాపు 7 గంటలపాటు నేను, రష్మిక షూటింగ్‌లో పాల్గొన్నాం. అక్కడ అంతసేపు ఉన్నా ఆమె బాగానే ఉంది. నాకేం వాసన రావట్లేదు అని చెప్పింది. మరి ఆమెకు ఏమైందో నాకు తెలియదు (నవ్వుతూ). ఇలా ఎన్నో మంచి జ్ఞాపకాలు పంచింది కుబేర. జూన్ 20న ఈ సినిమాని చూడండి. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరో కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీరందరూ చూపించే ప్రేమకి కృతజ్ఞతలు. శివ, క్రిమినల్..ఇలా నా కెరీర్ బిగినింగ్ నుంచి నా చిత్రాలకి ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. నా చిత్రాలు కూడా ఇక్కడ చాలా అద్భుతంగా యాక్సెప్ట్ చేశారు. కుబేర నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఏదైనా డిఫరెంట్‌గా చేయాలి అనుకున్నప్పుడు శేఖర్ వచ్చారు. ఆయనతో గత 15 ఏళ్లుగా పని చేయాలని అనుకుంటున్నాను. ఆయన ఈ సినిమా గురించి చెప్పినప్పుడు మరో ఆలోచన లేకుండా ఓకే చేశాను. శేఖర్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. తన సెన్సిబిలిటీస్ అద్భుతంగా ఉంటాయి. తన మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. జిమ్ సర్భ్‌తో కలిసి పనిచేయడం మంచి ఎక్స్పీరియన్స్. తెలుగు చాలా చక్కగా మాట్లాడారు. రష్మిక పవర్ హౌస్ ఆఫ్ టాలెంట్. తన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. తను ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. డబ్బింగ్ చూసిన తర్వాత తనకు ఫోన్ చేసి అభినందించాను.



## దర్శకుడు రవికుమార్ చౌదరి కన్నుమూత

మన టాలీవుడ్‌లో చాలా వరకు సూపర్ హిట్ సినిమాలు ఆడియెన్స్‌కి బాగా తెలిసినవి కూడా ఉంటాయి కానీ అలాంటి బ్యాంగర్ హిట్స్‌ని అందించిన దర్శకులు ఒకింత అండర్ రేటెడ్‌గానే ఉంటారు. మరి అలా మన తెలుగు ఆడియెన్స్ మర్చిపోలేని కొన్ని మాస్ హిట్ చిత్రాల్లో గోపీచంద్ యజ్ఞం కూడా ఒకటి. ఒక్క యజ్ఞం మాత్రమేకాకుండా బాలయ్యతో వీరభద్ర, నితిన్‌తో ఆటాడిస్తా అలాగే మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్‌కి భారీ హిట్ పిల్లా నువ్వు లేని జీవితం లాంటి సినిమాలు దర్శకత్వం వహించిన ప్రముఖ



దర్శకుడు రవికుమార్ చౌదరి ఇక లేరు అనే విషాద వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో బయటకి వచ్చింది. అయితే తాను ఆకస్మిక గుండెపోటు వచ్చిన కారణంగా తుది శ్వాస విడిచారట. కాగా తన నుంచి చివరి సినిమాగా జోవియల్ స్టార్ రాజ్ తరుణ్‌తో తిరగబడరా సామీ వచ్చింది. ఇక ఈ దర్శకుని మరణ వార్తతో సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మరి వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆశిస్తున్నాం. ఓం శాంతి.



## 'పా పా' ట్రైలర్ లాంచ్

కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ మూవీ డాడా తెలుగు ప్రేక్షకుల ముందుకు పా పా పేరుతో వస్తోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. పా పా చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మంగళవారం నటసింహం బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పా పా చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి.గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి మాట్లాడుతూ, ఇప్పుడే పా పా మూవీ ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్‌తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి. కొత్త ప్రొడ్యూసర్ నీరజ కోట గారికి పా పా చిత్రంతో ఘన విజయం దక్కాలి. సురేష్ కొండేటి ఏ సినిమా సక్సెస్‌అవుతుందో బాగా గెస్ చేయగలడు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ, మా సురేష్ కొండేటి ఎన్నో తమిళ మూవీస్‌ను తెలుగులోకి తీసుకొచ్చారు. బడ్జెట్‌లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. డా డా సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో పా పా పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోటకి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ నీరజ కోట మాట్లాడుతూ, మా జేకేఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద చేస్తున్న ఫస్ట్ మూవీ పా పా. ఈ చిత్రం తమిళంలో డా డా పేరుతో రిలీజై ఘన విజయాన్ని సాధించింది.

## 'నభా నటేష్' గ్లామర్‌కు ఫ్యాన్స్ ఫిదా

అందమైన ఇస్మార్ట్ బ్యూటీకి అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు. అందుకే ఈమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు షేర్ చేసిన వెంటనే లక్షల మంది లైక్ చేయడం మాత్రమే కాకుండా ఫోటోను షేర్ చేస్తూ, వావ్, సూపర్ అంటూ కామెంట్స్ చేస్తూ ఉంటారు. బ్లాక్ ఔట్ ఫిట్‌లోనూ మెరిసిపోతున్న ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్‌ను ఎంత పొగిడినా తక్కువే అంటూ అభిమానులు సైతం నెట్టింట కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి



ముద్దుగుమ్మ ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆ జ్ఞాపకాల్లోనే ఇంకా కీర్తి సురేష్ కర్ణాటకలోని శృంగేరిలోని పాఠశాలకు వెళ్లిన ఈమె ఉడిపిలోని ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదివింది. జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. చిన్నప్పటి నుంచే భరతనాట్యం నేర్చుకున్న ఈమె అనేక పోటీల్లో పాల్గొని విజయాలను సొంతం చేసుకుంది. కెరీర్ ఆరంభం నుంచే నటనపై శ్రద్ధ పెడుతూ వచ్చిన ఈమె పలు సినిమాల్లో మెప్పించింది. కానీ లక్ కలిసి రాలేదు. ఈమెకు ముందు ముందు అయినా సినిమాల్లో మంచి విజయాలు దక్కాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీలో ఈమె ముందు ముందు హీరోయిన్‌గా బిజీ అవ్వాలని కోరుకుంటున్నారు. ఇంతటి అందగత్తకు ఇంతకు మించి అన్నట్లుగా రావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## నయన తార నయా లుక్



# 'సూర్య46' షూటింగ్ షురూ

వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నారు. సూర్య 46వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక ద్విభాషా చిత్ర షూటింగ్‌ను ప్రారంభించారు. ప్రతిభావంతులు సూర్య, వెంకీ అట్లూరి మొదటిసారి చేతులు కలపడంతో.. కేవలం ప్రకటనతోనే తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అందరి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న అద్భుతమైన పోస్టర్ ను చిత్ర బృందం పంచుకుంది. తమిళ కథానాయకుడు అయినప్పటికీ పలు సంవత్సరాల నుంచి తెలుగు ప్రేక్షకుల ప్రేమను కూడా పొందుతున్న సూర్య.. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.33 తో తమిళ మరియు తెలుగు అభిమానులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి నుంచి పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ఎప్పటికప్పుడు సృజనాత్మక సరిహద్దులను చెరిపేస్తున్న సూర్య.. ఇప్పుడు సూర్య 46తో మరో వైవిధ్యభరితమైన చిత్రాన్ని అందించబోతున్నారు. లోతైన భావోద్వేగాలను, వాణిజ్య అంశాలను మిళితం చేస్తూ ప్రస్తుత తరంలో గొప్ప కథకులతో ఒకరిగా పేరు పొందారు దర్శకుడు వెంకీ అట్లూరి. గత రెండు చిత్రాలు సార్(వాతి), లక్కీ భాస్కర్ ఘన విజయాలను సాధించి.. దర్శకుడిగా వెంకీ అట్లూరి స్థాయిని మరింత పెంచాయి. సార్, లక్కీ భాస్కర్ తరహాలోనే మరో గొప్ప కథను అందించబోతున్నారు వెంకీ అట్లూరి. సూర్య 46పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. ప్రేమలుతో ఆకట్టుకున్న యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో రవీనా టాండన్ తెలుగు సినీ పరిశ్రమకు తిరిగి వస్తున్నారు. రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సార్(వాతి), లక్కీ భాస్కర్ చిత్రాలతో తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన జి.వి.ప్రకాష్ కుమార్.. మరోసారి వెంకీ అట్లూరితో చేతులు కలిపి, తన సంగీతంతో మాయ చేయబోతున్నారు. ఈ చిత్ర కోసం ప్రతిభగల సాంకేతిక బృందం పని చేస్తోంది. ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి, కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలను ఖాతాలో వేసుకుంటున్న నిబద్ధత గల నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాని 2026 వేసవిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్కింగ్ టైటిల్: సూర్య46 – ప్రొడక్షన్ నెం. 33, తారాగణం: సూర్య, మమిత బైజు, రవీనా టాండన్, రాదిక శరత్ కుమార్, సాంకేతికబృందం: రచన, దర్శకత్వం: వెంకీఅట్లూరి, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: జి.వి. ప్రకాష్ కుమార్, ఛాయాగ్రహణం: నిమిష్ రవి, కూర్పు: నవీన్ నూలి, కళ: బంగ్లాన్, ఫైట్ మాస్టర్: వి.వెంకట్, కొరియోగ్రాఫర్: విజయ్‌బిన్నీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: యలమంచిలి గోపాలకృష్ణ, లైన్ ప్రొడ్యూసర్: ఉమామహేశ్వరరావు, బ్యానర్స్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సమర్పణ: శ్రీకర స్టూడియోస్, పీఆర్ఓ: లక్ష్మీ వేణు గోపాల్.



# బాలీవుడ్‌లో హైప్ పెంచిన అనన్య పాండే 'కంట్రోల్'

బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే లైగర్ సినిమాతో టాలీవుడ్ సినీ పరిశ్రమ కు ఎంట్రీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ సరసన నటించి.. ఈ బ్యూటీ మంచి మార్కులే కొట్టేసింది. కానీ ఈ మూవీ ప్రేక్షకల్ని అంతగా ఆకట్టుకోలేక పోయింది. తర్వాత ఈ బ్యూటీ రాకీ ఔర్ రాణి స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ పతి పత్నీ ఔర్ వో, ఖాలీ పీలీ, గెహ్రాయాన్, డ్రీమ్ గర్ల్ 2, ఖో గయే హమ్ కహాన్బాద్ న్యూజ్ ఖేల్ ఖేల్ మే సీటీఆర్ఎల్ వంటి తెలుగు, హిందీ చిత్రాల్లో నటించి జనాల మెప్పు పొందింది. అనన్య పాండే బాలీవుడ్లో నటించిన కంట్రోల్ అనే సైబర్ థ్రిల్లర్ సినిమా తెలుగులో కూడా స్ట్రీమింగ్ అయిన విషయం తెలిసిందే. సైబర్ త్రిల్లర్గా డిఫరెంట్ పాయింట్తో తెరకెక్కించిన ఈ మూవీ ఏకంగా సినిమా నాలుగు భాషల్లో విడుదల చేశారు. నేరుగా ఓటీటీలోనే రిలీజ్ చేశారు మేకర్స్. మొదటి ట్రైలరే ఈ మూవీపై జనాల్లో భారీ హైప్ పెంచిందని చెప్పుకోవచ్చు. ఫ్యూచర్లో ఏఐ టెక్నాలజీ.. సోషల్ మీడియా.. మనుషుల్ని ఏ లెవల్లో ప్రభావితం చేస్తుందో.. దీన్ని ఎలా కంట్రోల్ పెట్టాలనే స్టోరీనే దర్శకుడు విక్రమాదిత్య ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో అనన్య పాండేతో పాటుగా విమాన్ స్రామాట్ కీలక పాత్రలో నటించాడు. ఇదంతా పక్కనపెడితే.. అనన్య పాండే ఓ వైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోమాత్రం తరచూ యాక్టివ్ గానే కనిపిస్తుంటుంది. తరచూ నెట్టింట ఏదో ఒక పోస్ట్ పెడుతూ అభిమానుల్ని అలరిస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ పోస్ట్ పంచుకుంది. ఇందులో పలు ఫొటోలు ఫ్యాన్స్‌తో షేర్ చేసుకుంది. ఈ పిక్స్ వీక్షించిన నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తు న్నారు. ముఖ్యంగా ఆరో పిక్ మాత్రం ఊహించనిది అంటూ క్రేజీ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.





గిరి ప్రదక్షణను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న ఇఓ

## అంగరంగవైభవంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. జేష్ఠమాసం పౌర్ణమి పర్వదినం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్లను వర్ణమయ పుష్పాలంకరణతో రూపొందించిన ప్రత్యేక వాహనంపై వేంచేపు చేసి ఘాట్ రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఇఓ వికె శీనానాయక్ కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించగా భక్తులు కోలాహలంగా శ్రీ స్వామి అమ్మవార్లకు జేజేలు పలుకుతూ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. కోలాట భజనలు, టక్కు, టమార, గజకర్ణ, గోకర్ణ, భూత, ప్రేత, పిశాచ వేషధారణలు, పలు రకాల భజన బృందాలు, మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహిస్తూ ముందుకు సాగుతుండగా భక్తులు మంగళహారతులతో శ్రీ స్వామి అమ్మవార్లను ఎదురేగి కొలుచుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ సభ్యుల నియామకం

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఎపి)కు సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు క్రీడా శాఖ కార్యదర్శి వి వినరు చంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాప్ సభ్యులుగా ఇ రజిని, ఎ రమణారావు, ఎమ్‌డి రమేష్ కుమార్, పి రవీంద్రనాథ్, ఎస్ సంతోష్ కుమార్, కె జగదీశ్వరి, బి శివ, పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు)ను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నట్లు తెలిపారు. శాప్ విసి అండ్ ఎమ్‌డి ఎక్స్ అఫిసియో మెంబర్ కన్వీనర్‌గా కొనసాగుతారని పేర్కొన్నారు.

## రైల్వే డిపిఒ కో-ఆర్డినేషన్‌గా హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్

**గుంతకల్లు రైల్వే,జూన్ 11,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య గుంతకల్లు డివిజన్ డిపిఓ కో-ఆర్డినేషన్‌గా హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్‌ను నియమిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు సీనియర్ డిపిఓగా పనిచేస్తున్న క్యాప్రిల్ అరోరా ఏప్రిల్ 22నుండి ప్రసూతి సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో ఆమె స్థానంలో డిపిఓగా పనిచేస్తున్న హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్‌ను డిపిఓ కో-ఆర్డినేషన్‌గా నియమించారు. రైల్వే డివిజన్ పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన కార్మికుల సమస్యలను ఆయన పరిష్కరించాల్సి ఉంటుంది.

## విజయవాడ కార్పొరేషన్‌కు వసీం బేగ్ ట్రాన్స్‌ఫర్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 11,ప్రభాతవార్త** ప్రస్తుతం నందిగామలో టిపిఓగా పనిచేస్తున్న వసీం బేగ్‌ను విజయవాడ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు ఆయన విజయవాడ కార్పొరేషన్‌లో టిపిఓగా పదవీ భాధ్యతలను స్వీకరించనున్నారు.సాధారణ బదిలీలలో భాగంగా ప్రభుత్వం ఈ బదిలీను చేసినట్లు తెలియవచ్చింది. వసీం బేగ్ తిరిగి విజయవాడ కార్పొరేషన్‌కు బదిలీ అవ్వడం పట్ల పలువురు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## చెరుకూరు సమీపంలో బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

**తోటపల్లిగూడూరు, జూన్ 11, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు ( నెల్లూరు)మండలంలోని చిన్న చెరుకూరు సమీపంలో బైక్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి అదుపు తప్పి కిందపడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం ఉదయం ముత్తుకూరులో ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి తమ గ్రామమైన ఇందుకూరుపేటకు బైక్‌పై సతీష్ అనే వ్యక్తి వెళ్తున్నారు. అయితే మార్గ మధ్యలో చిన్న చెరుకూరు సమీపంలోకి వచ్చే సరికి బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో బైక్‌పై వస్తున్న సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## 11బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

**జలదంకి,(నెల్లూరు)జూన్11,ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదలనుంచి అక్రమంగ తరలుతున్న రేషన్ బియ్యాన్ని ఎస్ఐ లతీవున్నీష పట్టుకున్నారు.గ్రామంలనుంచి బియ్యం ఆటోలొ తరలుతున్నాయన్న స్థానికలు సమాచారంతో ఎస్ఐ తనసిబ్బందితో బుధవారం దాడులు చేశారు.ఈసందర్భంలో ఆటోలో 11బస్తాల బియ్యం వుండడాన్ని గమనించి డ్రైవర్‌ను ప్రశ్నించగ అక్రమ తరలింపు వివరాలు వెలుగులోకి వచ్చాయి.దీంతో ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసునమోదుచేసినట్లు ఎస్ఐ వివరించారు.బియ్యాన్ని మద్దూర ఎపాడులోని ఎంఎల్ఎస్ పయింటుకు తరలించారు. గ్రామానికి సంబంధించిన 18,19 రేషన్ షాపులనుంచి బియ్యం తరలింపు అన్న ఆరోపణపై స్పందించిన డిప్యూటి తహసీల్దార్ జులియాబాయి,ఆర్ఐ,విఆర్ఒలు షాపులలో తనిఖీలు నిర్వహించారు.

## డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను వాడుకోవడం సిగ్గుచేటు

### - వైఎస్సార్సీ మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైయస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలలను ఎత్తి చూపుతున్న మీడియా సంస్థలపై ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలను సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కేయాలనే దుర్మార్గమైన పాలనలో భాగంగానే మహిళలను ముందు పెట్టి కుటిల రాజకీయానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఎమన్నారంటే ప్రతి పక్ష నేత వైయస్ జగన్ ఎక్కడికెళ్లినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆయనకు బ్రహ్మారథం పడవుతున్నారు. ఇది చూసి చంద్రబాబు లోకేష్ ఓర్వలేక మహిళలను అడ్డం పెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెగబడ్డారు. వారి దిగజారుడు రాయకీయాలకు నిరసన పేరిట టీడీపీ గుట్టువిప్పుతున్న మీడియా సంస్థలను టార్గెట్ చేసుకుని గడిచిన మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అరాచకాలకు టీడీపీ కుట్ర చేసింది.

## పోలీసు శాఖ భద్రతా చర్యల దృష్ట్యా మరో సరికొత్త యాప్ !

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు శాఖ భద్రతా చర్యల దృష్ట్యా మరో సరికొత్త యాప్ అమలులోకి తీసుకుని వస్తోంది. వీవీఐపీల సమావేశాలు, దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ, మహా శివరాత్రి వేడుకలు ఇలా ఒక్కటేమిటి రాజధాని అమరావతి ప్రాంతంలో జరిగే ప్రముఖ కార్యక్రమాలకు ప్రత్యేక పోలీసు బందోబస్తు కావాల్సిందే. వీటి కోసం ఏపీ నలుమూలల నుంచి సిబ్బందిని తీసుకొస్తారు. వారికి ఏయే ప్రాంతంలో ఏ సమయంలో డ్యూటీలుంటాయి? వసతి ఎక్కడ కేటాయించారు? ఏయే ప్రాంతాల నుంచి ఎంత మంది వస్తారు? తదితర విషయాలు నమోదు చేసుకోవాలి. సాంకేతిక వినియోగం, నేర నియంత్రణలో ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ముందుంటున్నారు. అన్ని యూనిట్లలో కెల్లా పలు కొత్త విషయాలకు ఇక్కడే శ్రీకారం చుడుతున్నారు. ఆ తర్వాత ఏపీ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈపహారా, డ్రోన్ పోలీసింగ్, సైబర్ నేరాల కట్టడి విధానాలు వంటివి ఈ కోవలోకే వస్తాయి. తాజాగా వీఐపీలు, ముఖ్యమైన ఉత్సవాల బందోబస్తుకు కొత్త యాప్‌ను సీపీ రాజశేఖర్‌బాబు రూపొందించారు.

ప్రస్తుతం ఇది టెస్టింగ్ స్టేజీలో ఉంది. సీఎం సభలు, దసరా ఉత్సవాలు, భవానీదీక్షల విరమణ తదితర వాటికి భారీగా బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని కోసం రోజుల పాటు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తారు. తాజాగా రూపొందిస్తున్న ఈ డిప్లాయిమెంట్ (ఈబందోబస్తు) యాప్‌తో సిబ్బందికి విధుల కేటాయింపు సులువు కానుంది. ఏయే పాయింట్ల వద్ద ఎంత మంది సిబ్బంది అవసరం? తమ వద్ద ఉన్న మానవ వనరులు? వంటి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసి డీజీపీ ఆఫీస్ కి పంపిస్తారు.

## 202 మందికి కోర్టులు కఠిన శిక్షలు విధించాయి: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ, జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి: :** రాష్ట్రవ్యాప్తంగా గడిచిన ఏడాది కాలంలో మహిళలు, చిన్నారులపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఇప్పటివరకు 202 మందికి కోర్టులు కఠిన శిక్షలు విధించాయి. ఈ మేరకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఇటీవలి కాలంలో మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాల నేపథ్యంలో పోలీసులు తీవ్రంగా స్పందిస్తున్నారు. తక్షణమే కేసులు నమోదు చేసి, ఆధారాలను సమకూర్చి, వేగంగా న్యాయ విచారణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పోలీసు శాఖ తాజా సమాచారం ప్రకారం... గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు మహిళలు, బాలికలపై జరిగిన అత్యాచారాలు, లైంగిక దాడులు, హత్యలు వంటి అఘాయిత్యాలలో నిందితులపై న్యాయస్థానాల్లో ఘోరమైన శిక్షలు ఖరారయ్యాయి. వీరిలో కొందరికి జీవిత ఖైదు, మరికొందరికి పదేళ్లకు పైగా జైలు శిక్షలు విధించినట్లు ఉన్నత పోలీసు అధికారులు వెల్లడించారు. కడప పరిధిలో చెన్నూరు అత్యాచారం కేసు ముద్దాయికి జీవిత ఖైదు పడింది.

కడప పరిధిలో నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన అత్యాచార కేసులో ముద్దాయి బరకం వెంకటేష్‌కు జీవిత ఖైదుతోపాటు రూ.1.50 లక్షల జరిమానా విధిస్తూ 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. 2021 జూన్ 20న చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో ముద్దాయి బరకం వెంకటేష్ (28), ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి. బాధితురాలు చెన్నూరు మండలం శేషయ్యగారిపల్లికి చెందిన యువతి. గ్రామ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న సమయంలో సామాజిక మాధ్యమాల ద్వారా ముద్దాయితో పరిచయం ఏర్పడింది.

## స్విమ్స్‌ను ప్రపంచంలోనే అత్యున్నత సంస్థగా తీర్చిదిద్దుతాం : టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు



**తిరుపతి హెల్త్, జూన్ 11 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అత్యున్నత సంస్థగా స్విమ్స్‌ను తీర్చిదిద్దుతామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఉద్ఘాటించారు. స్విమ్స్ 13వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ మహతి ఆడిటోరియంలో బుధవారం ఘనంగా స్నాతకోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో ఎయిమ్స్ మధురైకు చెందిన డాక్టర్ హనుమంతరావు, టీటీడీ కార్య నిర్వహక అధికారి జె. శ్యామలరావు, టీటీడీ పాలక మండలి సభ్యులు సుచిత్ర ఎల్లా, ఎన్. సదాశివరావు,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, స్విమ్స్ అధికారులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు దివ్య సంకల్పంతో మొదలైన స్విమ్స్ ఎదలకు మెరుగైన వైద్యం స్విమ్స్‌లో అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 501 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. ఇందులో 40 మందికి బంగారు పతకాలు, ఇద్దరికి మెరిట్ సర్టిఫికెట్లు మరో ఇద్దరికి నగదు పురస్కరాలను అందజేశారు. పట్టాలు అందుకున్న విద్యార్థులకు స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్ ఆధ్వర్యంలో వేద పండితులచే వేద ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వివిధ విభాగాధిపతులు, వైద్యులు, విద్యార్థిని, విద్యార్థులు, స్విమ్స్ సిబ్బందిపాల్గొన్నారు.

## నాలా చట్టం రద్దుకు చర్యలు - ముసాయిదా ప్రతిపాదనల రూపకల్పనకు ఆదేశాలు

### మంత్రివర్గ ఉపసంఘం భేటీలో నిర్ణయం



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఏపీ అగ్రికల్చర్ ల్యాండ్(కన్వర్షన్ ఆఫ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్) యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, దీన్ని గమనించే ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో నాలాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నాలా ను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమేటిక్ గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎవరైనా ఏదైనా మున్సిపాల్టీలో వెంచర్ వేస్తే వారికి భూ మార్పిడి ఎలా చేయాలి, ఎవరైనా పరిశ్రమ పెడితే వారికి భూ మార్పిడి అత్యంత సులభంగా కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఎలా చేయాలో ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుఉన్నారు.



సహకారభూమి ఆవిష్కరణ దృశ్యం

## యువతను ప్రభావితం చేసేలా సహకారం పై ప్రచారం

### - మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సహకార భావన నేటి యువతరంలోకి చొచ్చుకెళ్లి, వారిని ప్రభావితం చేసేలా విస్తృత ప్రచారం జరగాలని సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. సహజమైన మానవ సంబంధాల్లోనే సహకారం ఇమిడి వుందని చెప్పారు. సహకారభూమి జర్నల్ సహకార సంఘం ఆధ్వర్యాన వెలువడుతున్న సహకారభూమి పక్ష పత్రిక రెండేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా 48వ సంచికను సురేశ్‌కుమార్ ఆవిష్కరించారు. విజయవాడ శ్యామ్ నగర్‌లోని సహకారభూమి సహకార సంఘ కార్యాలయంలో బుధవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ సంఘం డైరెక్టర్ చావా రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభలో సురేశ్‌కుమార్ ప్రసంగిస్తూ సహకార వ్యవస్థ పట్ల నేటి తరం యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పత్రికను అందరికీ చేరువచేయడానికి డిజిటల్ రంగంలోకి ప్రవేశించాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి సహకార శాఖను ఏర్పరిచి కార్య కలాపాలను వేగవంతం చేసినప్పటికీ సహకార రంగమనేది రాష్ట్రాల పరిధిలోని విభాగమనేది తన నిశ్చితాభిప్రాయమన్నారు.

## వానలు కురవాలి.. పాడిపంటలతో రైతుల ఇంట ఆనందం విరియాలి : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ఏరువాక వేడుకలో రైతులతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, జూన్ 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్-తెలంగాణా రాష్ట్రాల సరిహద్దు గ్రామమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రైతులతో కలిసి భూమి పూజ, పశుపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం ప్రధానమైన వృత్తిగా గల భారతదేశంలో ప్రతిఒక్కరి ఆకలి తీర్చేశక్తి రైతులకు మాత్రమే ఉన్నదన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో కృషిచేస్తుందన్నారు. నీటి ఎద్దడితో పశువులు ఇబ్బందులు పడకుండా నీటి తొట్టిల నిర్మాణాలను ఉపాధిహామీ పథకం కింద చేపట్టటం జరిగిందన్నారు. ఇంకా ఎక్కడైనా అవసరం ఉన్నదని చెపితే అక్కడ కూడా నీటి తొట్టిలను ఏర్పాటుచేస్తామన్నారు. అనంతరం చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించి ఆవరణలో మొక్కలు నాటి వాటి ప్రాధాన్యత గురించి రైతులకు, గ్రామ ప్రజలకు తెలియజెప్పారు.

## ఆత్రేయపురం పూతరేకులకు వాడింది కల్తీ నెయ్యి

### ల్యాబ్ పరిశీలనలో వెల్లడైన వాస్తవాలు: ఆహార భద్రత అధికారి బి. శ్రీనివాస్



**ఆత్రేయపురం, జూన్ 11,(ప్రభాత వార్త)** ఆత్రేయపురంలోని కొన్ని పూతరేకుల దుకాణాల్లో నాణ్యతలేని నెయ్యి వాడుతున్నట్లు ఆహార భద్రత అధికారుల బృందం గత నెలలో తనికీలు నిర్వహించిన సంగతి విదితమే. అప్పట్లో ఈ వార్త కలకలం రేపింది. కొందరు.. నకిలీ నెయ్యి, కల్తీ నెయ్యి వాడకంలో లేదని, ఇవన్నీ కట్టు కదలంటూ కథలు అల్లారు. ఆత్రేయపురం పూతరేకుల ప్రతిష్ట దెబ్బతియ్యడానికే అలాంటి రాతలంటూ పెదవి విరిచారు. అయితే.. అధికారుల ఆకస్మిక తనికీల్లోనే లూజు నెయ్యి పేకెట్లు, బ్రాండ్ లేని నెయ్యి నమూనాలను అధికారులు గుర్తించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ పూతరేకుల లాభాలు ఆర్జించాలన్న అత్యాశతో కొందరు నాణ్యత లేని నెయ్యి వాడుతున్నట్లు అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. మే నెల 22న రెవెన్యూ పోలీసులు పట్టుకుని ఆహార తనిఖీ అధికారికి స్వాధీనం చేశారు తనికీల్లో.. ఆత్రేయపురం రేవులోని ఓ ముడిసరకు దుకాణంలో ఎటువంటి ముద్రితం లేని 101 కిలోలు, శ్రీలక్ష్మి ౖ డ్రై ఫుడ్స్ దుకాణంలో నకిలీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. అనుమానం రావడంతో నమూనాలు సేకరించారు. అయితే... అవికూడా నకిలీవో, కల్తీఓ నిగ్గుతేలాలంటే ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగానే చెప్పగలమని ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ చౌదరి వెల్లడించారు. వాటిని.. పరీక్షల కోసం హైదరాబాద్ లోని ప్రయోగశాలకు పంపారు. ఈ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఇందులో నమూనాల్లో కల్తీ జరిగినట్లు ల్యాబ్ పరీక్షల్లో గుర్తించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి బి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఆత్రేయ డ్రైఫ్రూట్స్, నెయ్యి విక్రయదారుడు, ముడిసరకు అమ్మకందారుడి నుంచి సేకరించిన నమూనాల్లో కల్తీ జరిగినట్లు తేలిందని ఆయన తెలిపారు.

## తోతాపురి రైతుల తిప్పలు - కేజీ ధర రూ.12 దక్కని వైనం

**చిత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త:** తోతాపురి మామిడి రైతులు పల్ప్ ఫ్యాక్టరీల వద్ద కాయలు తీసుకువచ్చి తిప్పలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తోతాపురి మామిడి కేజీకి రూ.12 గిట్టుబాటు ధర ప్రకటించి పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు రైతుకు కేజీ తోతాపురిపై రూ.8 చెల్లిస్తే ప్రభుత్వం అదనంగా కేజీకి రూ.4 చెల్లిస్తోందని ప్రకటించింది. అయితే పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు రైతుల నుండి తోతాపురి కేజీ రూ.8 చెల్లించి కొనుగోలు చేయడానికి ససేమిరా కుదరదని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని పల్ప్ ఫ్యాక్టరీలో తోతాపురి కేజీపై రైతుకు రూ.5 నుండి రూ.6 చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లాలో తోతాపురి మామిడి సీజన్ ప్రారంభం కావడంతో తోతాపురి రైతులు పక్వానికి వచ్చిన కాయలను ట్రాక్టర్లు, లారీల్లో పల్ప్ ఫ్యాక్టరీలకు తరలించి విక్రయిస్తారు. గత ఏడాది తోతాపురి మామిడి కేజీ రూ.25 నుండి రూ.30 వరకు పలకడంతో ఇదే ధర ఈ సీజన్‌లో సైతం లబిస్తుందని జిల్లాలోని తోతాపురి రైతులు భావించారు. అయితే జిల్లాలో ఈ సీజన్‌లో తోతాపురి మామిడి దిగుబడి ఎక్కువగా వుండటం, గత సీజన్‌లో పల్ప్ ఫ్యాక్టరీలు తయారు చేసిన పల్ప్ నిల్వలు అలాగే వుండిపోవడంతో ఈ సీజన్‌లో అత్యధిక పల్ప్ ఫ్యాక్టరీలు పల్స్ తయారు చేయడానికి సిద్ధం కాలేదు. అదే సమయంలో చిత్తూరు జిల్లాకు సరిహద్దు రాష్ట్రమైన తమిళనాడులోని ధర్మపురి, కృష్ణగిరి ప్రాంతాల్లో తోతాపురి మామిడి దిగుబడి అత్యధికంగా వుండటం, అక్కడి ఫ్యాక్టరీలు రైతులకు కేజీపై రూ.4 నుండి రూ.5 చెల్లిస్తుండటంతో అక్కడి రైతులకు చిత్తూరు జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలు మార్కెట్ అయ్యాయి.

ఒక కేజీ తోతాపురి రూ.6 వచ్చినా ఫర్వాలేదని భావించి తమిళనాడు రాష్ట్ర రైతులు జిల్లాలోని మామిడి పల్ప్ ఫ్యాక్టరీలకు తోతాపురి మామిడిని తరలిస్తున్నారు. పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు సైతం తక్కువ ధరకు తోతాపురి మామిడి లభ్యం అవుతుండటంతో తమిళనాడు రాష్ట్రం నుండి వస్తున్న తోతాపురి మామిడి కొనుగోలుపై మక్కువ చూపుతున్నారు.

## సచివాలయ ఉద్యోగులకు యోగా శిక్షణ కార్యక్రమాలు

**సచివాలయం,జూన్ 11,ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయం సెంట్రల్ గార్డెన్లో ఆయూష్ శాఖ ఆద్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి బ్యాచ్ లో 12 శాఖలకు చెందిన ఉద్యోగులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటి నుండి 13 వ తేదీ వరకు జరుగనున్న మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమాల్లో వ్యవసాయం మరియు మార్కెటింగ్ , సాధారణ పరిపాలన, ఆరోగ్యం, వైద్యం కుటుంబ సంక్షేమం, హోమ్ , పరిశ్రమలు వాణిజ్యం ,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ , ప్లానింగ్ , పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, , జలవనరులు, ఆర్థిక మరియు న్యాయ శాఖల ఉద్యోగులు పాల్గొంటున్నారు. అదే విధంగా రెండో బ్యాచ్ లో దాదాపు 25 శాఖలకు చెందిన ఉద్యోగులకు ఈ నెల 17 నుండి 19 వ తేదీ వరకూ యోగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నది. ఈ శిక్షణా కార్యక్రమాల ప్రారంభంలో ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రధాన వేదికగా విశాఖపట్నం, లక్ష కేంద్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు.

## ఆర్టీజీఎస్ పనితీరు ప్రశంసనీయం

### - హిమాచల్ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా కొనియాడారు. బుధవారం ఆయన సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ ఆయనకు సాదర స్వాగతం పలికి ఆర్టీజీఎస్ పనిచేస్తున్న తీరు గురించి వివరించారు. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ అనే వ్యవస్థ ఏర్పాటు అయిందన్నారు.

## ఎస్వీయూలో దొంగల బీభత్సం

### - హెచ్ బ్లాక్ లో లక్షలు విలువ చేసే సామాగ్రి చోరి

**తిరుపతి విద్య జూన్ 11 ప్రభాత వార్త** ఎస్వీయూలో భద్రత డొల్లతనం మరో సారి తేటతెల్లమైంది.ఇప్పటికే వర్సిటీలో వరస చోరీలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ విద్యార్థులు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్సిటీలోని వేంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట శ్రీగంధం చెట్టును రాత్రికి రాత్రే మాయం చేశారు. అటవీ అధికారులు సైతం వర్సిటీలో పలు వృక్షాలు మాయమైనట్లు ప్రాథమికంగా గుర్తించారు.గతంలోనూ స్క్రాప్ను వర్సిటీ ఉద్యోగి చోరీ చేసిన దొరికిపోయిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి వర్సిటీలోని హెచ్ బ్లాక్ వసతిగృహంలో దుండగులు చొరబడి లక్షల విలువగల సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు విద్యార్థులు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు.వసతి భవనం వెనుకవైపునున్న కిటికీలను తొలగించి స్టీలు టాప్లు, ఖరీదైన సింక్లు, ట్యూబ్ లైట్లు, కుర్చీలు వంటి పలు వస్తువులను దోచుకెళ్లారు. ఇంటి దొంగల పనేనంటూ విద్యార్థులు, ఉద్యోగులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## రెడ్‌క్రాస్ సేవలు విస్తరిస్తాం: నూతన ఛైర్మన్ డా జి. సమరం

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ సేవలను మరింత విస్తృతం చేస్తామని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికయిన ఛైర్మన్ డా జి సమరం, వైస్ ఛైర్మన్ డా వెలగా జోషిలు తెలిపారు. విజయవాడ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్లో జరిగిన రెడ్‌క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో బుధవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లాను సేవలందించడంలో మోడల్ జిల్లాగా రూపొందించే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పరిశీలకులుగా పిసిఆర్ రాజు వ్యవహరించారు.

## వారాహి అమ్మవారి ఆలయంపై దాడి

### - రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన హిందూ నాయకులు

**తిరుచానూరు, జూన్ 11, ప్రభాతవార్త :** తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరులో గత రెండు రోజుల క్రితం వారాహి అమ్మవారి ఆలయంపై దాడి వివాదాస్పదంగా మారుతున్నది. అమ్మవారి ఆలయం ధ్వంసంపై పలు హిందూ సంఘాలు బుధవారం సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా ఖండిస్తూ భూమి వివాదాల్లో చట్టపరంగా,సామరస్యంగా పరిష్కరించుకోవాలి గాని ఆలయాలు విగ్రహాలు జోలికి వస్తే సహించబోమని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ దైవాల విగ్రహాలను ధ్వంసానికి పాల్పడటం హేయమైన చర్య అని, తద్వారా హిందువుల మనోభావాలు తీవ్రంగా బాధిస్తున్నదని ఆక్రోశించారు.

## బిఎలఒ లకు గౌరవవేతనం విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** బిఎల్ఓలకు గౌరవ వేతనం విడుదల చేసిన ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌లకు ఏపి విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సౌర విద్యుత్: మంత్రి అచ్చెన్నాయుడు

**ఏలూరు, జూన్, 11 : ప్రభాతవార్త** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ను బుధవారం మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. సోలార్ విద్యుత్ ను ఏర్పాటుచేసుకుని వారిలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి ఉచితంగాను, వెనుకబడిన తరగతుల వారికి అదనపు సబ్సిడీ అందిస్తున్నదన్నారు.

ప్రతీ శాసనసభ్యులు తన పరిధిలో 10 వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించేలా లక్ష్యాన్ని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యాలయాలు, మార్కెట్ కమిటీలు, రైతుబజార్లకు దశలవారీగా సోలార్ పానెల్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఏలూరు మార్కెట్ యార్డ్ గుంటూరులోని మిర్చి యార్డ్ లాగా పెద్ద మార్కెట్ యార్డ్ అని, నిమ్మకాయల పంట ఎక్కువగా వస్తుందన్నారు. ఏలూరు మార్కెట్ యార్డ్ లో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కారణంగా ప్రతీ నెలా 60 రూపాయల వరకు విద్యుత్ ఆదా కలుగుతుందన్నారు.

# మహిళల ఐసిసి ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన రెండోప్లేస్!



**దుబాయి, జూన్ 11:** ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్‌స్మృతి మంధాన రెండోస్థానంలో ఉన్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీజోన్స్ తాజాగా ఐసిసి మహిళల ర్యాంకింగ్స్‌లో సత్తాచూపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి వన్డేలో ఆమె సంచలన సెంచరీచేసారు. ఈ ప్రదర్శన తర్వాత జోన్స్ మూడు ప్లేస్‌లు ఎగబాకి ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరారు. అంతటితో ఆగిపోలేదు. రెండో వన్డేలో కూడా 98 బంతుల్లో 129 పరుగులుచేసారు. ఈ మంచి ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. 738 పాయింట్లతో లారా వోల్వార్డ్ ఫస్ట్‌ప్లేస్‌లోను, 727 పాయింట్లతోస స్మృతి మంధాన రెండో ర్యాంక్‌లోను, 719 పాయింట్లతో నటాలీ స్కీవర్‌బ్రంట్ మూడోప్లేస్‌లో ఉన్నారు. ఇపుడు మంచి దూకుడు మీద ఉన్న జోన్స్ ర్యాంకింగ్‌లో మరింత దూసుకుపోతుందన్న అంచనాలున్నాయి. భారత్‌లోజరిగే పర్యటనతో ఆమె ర్యాంకింగ్స్‌లో తన స్థానం మరింత మెరుగుపరుచుకుంటుందని అంచనా.

# నేనేమీ పిచ్చోడిని కాదు.. నాకెందుకు ఆర్సీబీ?

## ఫ్రాంచైజీ కొనుగోలుపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్



**బెంగళూరు,జూన్ 11:** ఆర్సీబీని కొనుగోలు చేస్తున్నారనే వార్తలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పూర్తిగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ నేను పిచ్చోడిని కాదు. నేను చాలా కాలంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్‌తో మాత్రమే అనుబంధం కలిగి ఉన్నాను. అంతే, అంతకు మించి ఏమీ లేదు. నాకు సమయం లేదు. అయితే మేనేజ్మెంట్‌లో భాగం కావాలని నాకు ఆఫర్ వచ్చింది. నాకు ఆర్సీబీతో ఏం పని? నేను కనీసం రాయల్ ఛాలెంజ్ కూడా తాగను అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఆర్సీబీని విక్రయిస్తున్నారనే పుకార్లను జట్టు యజమానులు కూడా పూర్తిగా ఖండించారు. అయితే ఈ వార్తలను ఆర్సీబీ మేనేజ్‌మెంట్ డియాజియో కంపెనీ ఖండించింది. ఆర్సీబీ ఫ్రాంచైజీని విక్రయిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేసింది. ఆ వార్తలన్నీ ఊహాజనితాలేనని వెల్లడించింది. ఆర్సీబీ అమ్మకానికి చర్చలు కూడా జరగలేదని పేర్కొంది. ఇండియాలో ఆల్కహాల్, పొగాకు బ్రాండ్ల ప్రమోషన్‌పై నిషేధం ఉన్నా మా ఉత్పత్తులను ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేసుకుంటామని.. దానికి, ఆర్సీబీ అమ్మకానికి ఎలాంటి సంబంధం లేదని కంపెనీ అధికారికంగా ప్రకటనను విడుదల చేసి ప్రచారానికి తెరదించింది. వారు బీఎస్ఈ పర్యవేక్షణ విభాగానికి రాసిన లేఖలో ఈ వార్తలన్నీ కేవలం పుకార్లేనని స్పష్టం చేశారు.

# ఎంఐ న్యూయార్క్ కెప్టెన్‌గా నికోలస్ పూరన్



**న్యూఢిల్లీ,జూన్ 11:** వెస్టిండీస్ పాకెట్ డైనమైట్ నికోలస్ పూరన్‌ను లక్ వెంటాడింది. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత రోజే ఎంఐ ఫ్రాంచైజీగా కెప్టెన్‌గా అవకాశం దక్కింది. యూఎస్‌ఏ వేదికగా జరగనున్న మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లోని ఎంఐ న్యూయార్క్ జట్టు కెప్టెన్‌గా పూరన్‌ని ఫ్రాంఛైజీ ప్రక టించింది. మా పాకెట్ డైనమైట్ హీరో అంటూ ఎంఐ ఫ్రాంఛైజీ పూరన్‌ని ఆకాశానికి ఎత్తింది. మేజర్ లీగ్ క్రికెట్ 2025 ఇంకో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఎంఎల్‌సీలోనే అత్యధిక పరుగులు చేసిన నికోలస్ పూరన్‌ను ఎంఐ న్యూయార్క్ తమ జట్టు కెప్టెన్‌గా బుధవారం ప్రకటించింది. గతేడాది లీగ్‌లో పూరన్ 388 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.ప్రస్తుత టీ20 క్రికెట్‌లో నికోలస్ పూరన్ ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఏ టీ20 లీగ్‌లో అయినా తన మార్క్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు భయం పుట్టిస్తున్నాడు. ఐపీఎల్ 2025లోనూ తనదైన బ్యాటింగ్‌తో సిక్సర్ల మోత మోగించాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2023లో ఎంఐ న్యూయార్క్‌ని ఛాంపియన్‌గా నిలపడంలో పూరన్ పాత్ర కీలకం. 2023 సీజన్ ఫైనల్‌లో 55 బంతుల్లో 10 ఫోర్లు, 13 సిక్సర్లతో 137 పరుగులతో నాటౌట్‌గా నిలిచి ఎంఐని ఛాంపియన్‌గా నిలబెట్టాడు. మా హీరో, మా కెప్టెన్ నికోలస్ పూరన్. 29 ఏళ్ల పాకెట్ డైనమైట్, మినీ సూపర్ స్టార్‌ను మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ ముందు ఎంఐ న్యూయార్క్ కెప్టెన్‌గా ప్రకటిస్తున్నాంప్రపంచంలోనే భ యం పుట్టించే బ్యాటర్లలో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ ఒకడు. ఇప్పుడు ఇతను అత్యున్నత స్థానంలో ఉన్నాడు. నాయ కత్వం స్వీకరించడానికి ఇదే సరైన సమయమనిఎంఐ ఫ్రాంఛైజీ అధికారికంగా వెల్లడించింది. 2016లో విండీస్ జట్టులో అడుగుపెట్టిన పూరన్ 2024లో తన చివరి మ్యాచ్ ఆడాడు. వెస్టిండీస్ తరఫున వన్డే, టీ20 మ్యాచ్‌లలో కలిపి నాలుగు వేలకు పైగా పరుగులు సాధించాడు విండీస్ తరఫున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా పూరన్ నిలిచాడు.

# తిలక్‌వర్మకు లిఫ్ట్ సూర్యకుమార్‌కు నిరాశే!



## ఐసిసి ర్యాంకింగ్స్ విడుదల

**ముంబయి, జూన్ 11:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) బుధవారం విడుదల చేసిన తాజా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు లభించాయి. ఐపీఎల్ 2025 సీజన్ కారణంగా అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు తక్కువగా జరగడంతో, ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు కనిపించలేదు. అయితే, కొందరు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో స్వల్ప మార్పులు సంభవించాయి. బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ ఆధిపత్యంతో నిలిచాడు. తిలక్ వర్మకుకొంత లాభమే..పురుషుల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ట్రావిస్ హెడ్ 856 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత యువ సంచలనం అభిషేక్ శర్మ 829 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తన స్థానాన్ని నిలుపుకున్నాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్ తిలక్ వర్మకు ఒక స్థానం మెరుగుపడింది. 804 పాయింట్లతో తిలక్ వర్మ నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ నుంచి ఇంగ్లాండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ తన పేరును ఉపసంహరించుకోవడంతో అతని ర్యాంకు పడిపోయి తిలక్ వర్మకు లాభం చేకూరింది. సాల్ట్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు టీ20 ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. 739 పాయింట్లతో సూర్య కుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానం నుంచి ఆరో స్థానానికి చేరుకున్నాడు. 772 పాయింట్లతో సూర్య స్థానాన్ని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ఆక్రమించాడు. జోస్ బట్లర్ ఒక స్థానాన్ని మెరుగుపరచుకుని ఐదో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా. కాగా వచ్చే వారం కొత్త ఐసీసీ ర్యాంకింగ్ లో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే జూన్ 11 నుండి లండన్‌లోని లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లో తలపడుతున్నాయి. ఈ కారణంగా కొత్త టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరగనున్నాయి.

# మూడోప్లేస్‌లో ఉన్న టీమిండియాకు ప్రైజ్‌మనీ ఎక్కువే!

**ముంబై, జూన్ 11:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ షురూ అయింది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరుగుతున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో కూడా వెల్లడించారు. టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇస్తారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది. 2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

# అయ్యర్‌ను తీసుకోకపోవడం సెలెక్టర్ల తప్పే: గంగూలీ



**ముంబయి,జూన్ 11:** శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్,విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా. అని అన్నారు. ఐపీఎల్ తర్వాత మరో జట్టును ఫైనల్ చేర్చిన శ్రేయస్ అయ్యర్ లేకపోవడంపై సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సెలక్టర్లదే తప్పన్నారు.అయ్యర్ ఒకసంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడుకాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నా అని గంగూలీ పేర్కొన్నారు.

# యువతకు సత్య నాదెళ్ల గైడెన్స్

**వాషింగ్టన్, జూన్ 11:** కృత్రిమ మేధకు ఆదరణ పెరు గుతున్న ప్రస్తుత రోజుల్లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు, ఔత్సాహిక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బేసిక్స్‌పై పట్టు సాధించాలని మైక్రో సాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సూచించారు. టెక్ యూట్యూబర్ సజ్జాద్ ఖాదేతో జరిగిన ఇంటర్వ్యూ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ, ఎఐ కోడింగ్, ఇతర సంక్లిష్టమైన పనులను ఆటోమేట్ చేస్తున్నప్పటికీ టెక్ డెవలప్‌మెంట్‌కు మానవ నైపుణ్యాలు అవసరం అవుతాయని చెప్పారు. బలమైన కంప్యూటేష నల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ప్రాథమికాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా సతనయ నాదెళ్ల స్పష్టం చేశారు. సమస్యలను తార్కికంగా పరిష్కరించాలని, నిర్మాణాత్మక సొల్యూషన్స్ సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌గా ఎదిగేందుకు ఎఐ మానవుల



ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందని సత్య పేర్కొన్నారు. లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో గతంలో జరిగిన పాడ్‌కాస్ట్‌లో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, కంప్యూటర్ కోడింగ్ రాసేందుకు 30శాతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుందని చెప్పారు. మరింత సృజనాత్మక పనుల కోసం మానవ ప్రతిభ తప్పకుండా అవసరం అవుతుందన్నారు. ఎఐ తమ ఇంజినీరింగ్ వేగాన్ని 10శాతం పెంచిందని చెప్పారు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.